
ఆంధ్ర సచిత్ర వారపత్రిక

2-2-79
75 పైసలు




"నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం."

ఒక్క

కాంప్లాన్

మాత్రమే శరీరానికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.



ఒక్క కాంప్లాన్ లోనే, బలం, శక్తికోసం ప్రతి రోజూ శరీరానికి కావలసిన ప్రొటీనులు, కార్బోహైడ్రేట్‌లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి

గుర్తుంచు కోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు

కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకలెట్, ఏలకికాయ-కుంకుమపువ్వు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!

కాంప్లాన్ సంపూర్ణ ఆరోగ్య పానీయం

CASGC 38 234 TEL

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు
[1938–1972]

శుక్రవారం : 2–2–'79
కాళయుక్తినామ సం|| మాఘ శు|| షష్ఠి
సంపుటము 72 : సంచిక 21

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక



ముఖచిత్రం

ఈ వారం 19179 సంక్రాంతి సంచిక ఏమంత మాకు నచ్చలేదు ఎందుకంటే ముఖచిత్రంలో కళావిహీనం, లోపలి పేజీల్లో సాహిత్య పరంగా, రచనలు చేరవేయడం, కార్టూన్స్ ఎక్కువగా లేకపోవటం. కావున పండుగ సంచికను ఇకముందైనా అందంగా అందిస్తారని ఆశిస్తాము.

ఎల్. పి చంద్ర, [ధర్మవరం]

* * *

ఈ వారం పత్రికలో ముఖచిత్రం 'సంక్రాంతి శోభ' అనే పేరుకు తగినట్టు వేయలేదు. కానీ! కార్టూన్స్ చాలా బాగున్నాయి. డాక్టర్ దాశరథి గారి సంక్రాంతి గోరింటలు మాకెంతో నచ్చినది. ఇంకముందు మంచి ముఖచిత్రాలు వేయగలరని నా ప్రార్థన.

ఎస్. తిరుపతిస్వామి, [వేములవాడ]

సీరియల్

'ఆకర్షణ వ్యామోహము' సీరియల్ చాల బాగుంది రచయిత తన సందేశాన్ని కథలో బాగుగ వివరించారు. మన దేశీయులకు విదేశాలపై గల ఆకర్షణని, విదేశీయులకు మనదేశం మీదగల వ్యామోహాన్ని చక్కగా కథలో రూపొందించారు. కవనశర్మ గారి రచన కొత్త రకముగ చివరివరకు సాగినది చివరకు భార్యాభర్తలు శంకరరావు, పార్వతి వివేకంతో ఆకర్షణ తగ్గించుకొని స్వదేశానికి రావటముతో కథ ముగింపు బాగుంది.

కె మాధవి అన్నపూర్ణ, [మద్రాసు]

★ ★ ★

శ్రీ కవన శర్మగారు భారతీయ, ఆస్ట్రేలియా సంస్కృతుల మధ్య మధ్యతరగతి అలవాట్ల వేషధారణ తారతమ్యాలను. . . 'పొరుగింటి పుల్లకూర రుచి' మనస్తత్వాన్ని ఉత్కంఠ కలిగించేదిగా తెలిపారు.

అంబరీష్, [విశాఖ]

జోహార్లు

నూతన సంవత్సరములో అడుగుపెట్టిన ఆంధ్ర పత్రిక వారపత్రికకు హృదయపూర్వక జోహార్లు. క్రొత్త సీరియల్ లు, మంచి కథలు, సరికొత్త వ్యాసాలు, కడుపుబ్బ నవ్వించే కార్టూనులు, తాజా సినిమా న్యూస్, మరియు ఎంతో ఆకర్షణీయమైన ముఖ చిత్రాలతో పత్రిక ఉన్నన్నాళ్ళు మాకు అందించినారు. ఇక ముందు కూడా ఇంతకంటే మంచి హంగులతో మా ముందుకు ఆంధ్ర పత్రిక వారపత్రిక రావాలి అని కోరుకుంటున్నాము

నరేంద్ర, దేవబాబు, నర్సన్, కామేష్, నవీన్ చంద్ర, [ఖరగ్‌పూర్]

(50 వ పేజీ చూడండి)



సీరియల్

గవర్నెస్ కరుణ

గంటి వెంకటరమణ

(గత సంచిక తరువాయి)

'ఆ తరువాత డాలీ నాకు చెప్పింది జాన్ ఆమెను ఢిల్లీ, కలకత్తా తీసుకు వెళ్ళి పో నని చెప్పాడట యౌవ్వనం మొదటి దశలో ఆలోచనలకి ఆస్కారం లేదు కదా అతను ముద్దు పెట్టుకున్నాడని మాత్రం చెప్పింది.'

'ఆ క్షణానికి మొదటి మెట్టులోవున్న డాలీ అంతకంటె తీపి కలలు కంటూ వుండడం సహజం. ప్రేమ అనుకుని పొరపాటుపడి ఆ సమయంలో అతనితో వెళ్ళి పోవాలనుకుంది దేవుడి దయవల్ల అలా జరగలేదు.'

'ఇప్పుడేం చేయను నేను?'

'కొన్నాళ్ళు ఈ వాతావరణానికి దూరంగ పంపేయండి సర్.'

'ఎక్కడికి?'

'మీ తల్లిదండ్రుల దగ్గరికి.'

డూప్లే వ్యర్థంగా నవ్వాడు: 'డాలీ తల్లిని ప్రేమించి పెళ్ళి చేసుకున్నానని వాళ్ళకి గొంతు వరకూ వుంది నామీద కోపం నా డబ్బూ, నేనూ వాళ్ళకి అవసరమే కానీ డాలీని వాళ్ళు రానివ్వరు.'

'ఎందుకని?'

'పాతకథే డాలీ తల్లి మా కులం కాదు.'

కరుణ దీర్ఘంగా నిట్టూర్చింది ఇలాంటి కథలు లెక్కలేనన్ని చదివింది చదువుకున్నవాళ్ళూ, చదువుకోని వాళ్ళూ అందరూ ఆలోచించే తీరు యింకా మారలేదు డాలీని యిక్కడే వుంచితే రక్తం పొంగుతున్న ఈ సమయంలో ఆపిల్ల ఏదో ఒకరోజు జాన్‌తో వెళ్ళిపోవడం ఖాయం. ఏం చేయాలి?

'పోనీ నేను ఢిల్లీ తీసుకు వెళ్ళనా సర్'

'దర్శన్ కొడుకు దగ్గరకా?' డూప్లే అడిగాడు.

కరుణ తల వూపింది

'వద్దు. ఆ వాతావరణంలో మీరు యిద్దరూ కూడా వుండలేరు మరెక్కడికైనా తీసుకువెళ్ళలేవా కరుణా'

కరుణ కళ్ళు పైకెత్తింది ఆ కళ్ళల్లో నీళ్ళు వచ్చేందుకు సిద్ధంగా వున్నాయి! నాకెవరున్నారు సర్. అప్పట్లో అ[illegible]గా చూసేది యిప్పుడు యిన్నేళ్ళ తరువాత వెడితే ఆమె ఏమనుకుంటుంది?'

డూప్లే ఆమెవైపు దీర్ఘంగా చూశాడు చెంపల పక్కన అక్కడక్కడ తెల్ల

జరిగినకథ : శేఖర్ భార్గవ, మేనకల ఏకైక పుత్రిక కరుణ. తన తల్లి, మూర్తితో చనువుగా ఉండటాన్ని చూసి సహించలేక పోతుంది. ఊరి నుండి తిరిగి వచ్చిన భార్గవను, మేనక మూర్తితో లేచిపోయిందని దర్శన్ చెప్తుంది [illegible] భార్గవ ఆత్మహత్య చేసుకోగా, అప్పటి [illegible] దర్శన్‌తో మేనత్త 'కాశీ' యింటికి వెళ్తుంది కరుణ బొంబాయిలో తల్లిలేని పిల్ల 'డాలీ'ని సంరక్షించే ఉద్యోగంలో కరుణ చేరుతుంది [illegible] ద్వారా డాలీ పుట్టుక గురించి తెలుసుకుంటుంది కరుణ తన కుటుంబ విషయాలను సుధాకర్ ఎక్కడ బయట పెడతాడోనని కరుణ భయపడుతుంటుంది. సుధాకర్ తనని వెంటాడుతున్నందువల్ల కరుణ, దర్శన్ ప్రోత్సాహంతో ఢిల్లీ వెళ్ళటానికి నిశ్చయించుకొంటుంది ఇంతలో జాన్‌తో అర్ధరాత్రి లేచిపోతున్న డాలీని డూప్లేకి చూపిస్తుంది కరుణ. "నా బిడ్డను లేచిపోయే దానిలా చేశావన్నమాట" అని డూప్లే ఆమెను నిందిస్తాడు.

[illegible]లు లేకపోయినట్లయితే కరుణకి పాతికేళ్ళనే అనుకుంటారు నీలం రాయి మెరిసినట్లు ఆమె కళ్ళు ప్రతినిముషం మెరుస్తూనే వుంటాయి. ఈ మెరుపులన్నీ స్నేహితులు చెప్పగా విన్నాడు కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తూంటే బంగారు బొమ్మలా కనిపిస్తోంది కరుణ ఇన్నాళ్ళూ [illegible] హృదయ వీణ తంత్రులు తెగిపోయి వున్నాయి, అవి మూగబోయాయి యిప్పుడు ఎవరో అదృశ్యంగా ఆ వీణ సవరిస్తున్నట్లు అనిపిస్తోంది ఎక్కడో నిశ్శబ్దంగా తరంగాల మాదిరి సంగీతం వినిపిస్తోంది ఆ సంగీతం రక్తం రూపంలో శరీరమంతా పాకి ప్రవహిస్తోంది అతను అప్పటిదాకా కరుణ నిలుచునే వున్నదన్న సంగతి మరిచి పోయాడు.

'హలో కరుణా' అన్నాడు ఆమె అతనికి ఎదురుగా వచ్చి [illegible] కూర్చుంది

'నువ్వు డాలీని తీసుకొని మీ మేనత్త దగ్గరకి వెడితే ఆమె రానిస్తుందా కరుణా?' అతను ఆశ చావనట్లు అడిగాడు.

కరుణ దిక్కుమొగం వేసింది అన్నీ ఎప్పుడో జరిగిపోయిన గతం కనిపిస్తోంది.

'కరుణా నీ అనుమానం నాకు తెలుసు పెళ్ళి కాకుండా ఆ పిల్లని ఎక్కడి నుంచి తెచ్చిందో అని మీ మేనత్త నిన్ను రానివ్వదు కదూ?'

[illegible]ంది నెమ్మదిగా 'అవును', అన్నట్టు తల ఆడించింది

డూప్లే రెండు అడుగులు ముందుకు వేశాడు. అతను కదిలినప్పుడు [illegible] వేగంగా, భయంగా వుంది.

అతను మరో రెండు అడుగులు వేసి ఆమె కాళ్ళకి దగ్గరగా నిలబడ్డాడు. అతని [illegible] చేతులు ఆమె భుజాల్ని [illegible]న్నాయి. అతను [illegible] వంగి ఆమె మొహాన్ని కుడిచేతో పైకెత్తి ఆ మొహంలోకి చూస్తూ 'కరుణా! నేను మూర్ఖుణ్ణి నిన్ను యింట్లో పెట్టుకుని చీకట్లో పోయిన నా బ్రతుకులో వెలుగు ఎక్కడ కనిపిస్తుందా అని తిరుగుతూండి పోయాను యిన్నాళ్ళూ' అన్నాడు.

కరుణ తెల్లబోయినట్లు చూడసాగింది. ఆమెకు అంత క్రితం వరకూ ఆశాలేదు నిరాశాలేదు యిలాగే బ్రతకాలనుకునేవాళ్ళు కొందరైతే ఎలాగైనా బతికేయాలను

అనుకునే వాళ్ళు మరి కొందరూ వుంటారు ఈ ప్రపంచంలో. కరుణ రెండవ తెగకు చెందిన మనిషి. ఆమెకు కోరికలు లేవని కాదు, జడ పదార్థం అని కాదు. ఆమె ముట్టుకున్న బంగారం మట్టిగా మారి పోతూవుంటే ఆమె అటువైపు చూడడమే మానేసింది.

'మన సొసైటీలో పదేళ్ళు వ్యత్యాసం పెద్ద లెఖ్ఖలోది కాదు. నిజానికి నీకూ నాకూ ఏడెనిమిదేళ్ళ వ్యత్యాసం వుంటుంది. నీ బ్రతుకుని నేను శాసించను కరుణా. కానీ నీకూ ఓ యిల్లూ ఆ యింట్లో నీ భర్తా పిల్లలూ వుండాలనే స్వార్థం యిప్పటికైనా చేర్చుకో. ఆ యింట్లోకి నన్నూ, డాలీని నిలవలేనా' అతను చేతులు వదిలేసి బుద్ధిమంతుడైన కుర్రాడు చేతులుకట్టుకుని మాస్టార్ దగ్గర నిలుచున్నట్టు నిలుచున్నాడు.

కరుణ నోరు మెదపి లేక పోతోంది. యాదృచ్ఛికంగా తనని వరిస్తున్న అదృష్టాన్ని ఆమె నమ్మలేనట్టు చూస్తోంది.

'ప్లీజ్ కరుణా నీకు తగినంత సమయం యిస్తాను. నువ్వు నా మాట నమ్ము. నా స్వార్థం కోసం, డాలీ కోసం నిన్ను నాదాన్ని చేసుకోవాలను కోవడం లేదు.'

'అఫ్‌కోర్స్. డాలీ నా బిడ్డ కాబట్టి, అడుగుతున్నావని అనుకోవచ్చు. కానీ...నువ్వు యింకా ఎన్నాళ్ళిలా ఒంటరిగా వుండి పోతావు.'

కరుణ చటుక్కున లేచి నిలుచుంది. అతనికి సమాధానం యివ్వకుండా అతని పక్కనుంచే తన గదిలోకి వెళ్ళిపోయింది.

దర్శన్ భోజనానికి పిలిచినప్పుడు డైనింగ్ హాల్లోకి వెళ్ళలేదు. దాన్ని రెండుసార్లు పిలిచాడు. ఆ తరువాత తండ్రీ కూతురే భోజనం పూర్తిచేసి బయటపడ్డారు.


దర్శన్ భోజనం చేసి తలుపులన్నీ వేసి వచ్చి పడుకుంది. కరుణ కిటికీ గూట్లో కూర్చుని ఆలోచిస్తోంది. ఈ రాత్రి వెన్నెల పరచినట్టుగా వుంది లోకం అంతా. బయట చంద్రుడు పైపైకి వస్తూ చీకటిని మింగేసి పగలు చేసేస్తున్నాడు.

చుక్కలు ఆకాశంలో తెగిపడిన ముత్యాల మాదిరి మెరుస్తున్నాయి. ఎక్కడా చీకటే కనిపించడం లేదు. వెన్నెల బయట ప్రపంచానికే కాకుండా లోపలవున్న గదిలోకి కూడా వ్యాపిస్తోంది. తెల్లని పక్క తెల్లగా మంచి మనసుకీ, నవనీతానికీ మారు పేరులా కనిపిస్తోంది.

కరుణకి అంతకంతకు ఆశ్చర్యం వేస్తోంది. 'ఏమిటో ఈ రోజు ప్రకృతిలో యిన్ని మార్పులు కనిపిస్తున్నాయి ఏమిటి చెప్మా?' అని.

ప్రత్యేకించి కాళరాత్రుల గురించీ ఒంటరితనం గురించీ కరుణ ఆలోచించక పోయినా ఆమె పరిధి అప్పటివరకూ అజ్ఞా





గవర్నెస్ కరుణ

తంగా ఆ పరిసరాల్లో ఆలోచించేది. డూప్లే గురించి ఒక్కనాడు కూడా ఆమె కనురెప్పలు మూతలు పడిన సమయంలో నిమిషం పాటు ఆలోచించి రుదు అటువంటిది ఈ రోజు ఈ వయస్సులో కళ్లెంలేని గుర్రంలా మనసు గాలి కెరటాల మీద అనుమేఘాల్లో వూహల పందిరి చేరుకుంటోంది.

డూప్లే... ఆమె మనసు క్షణం ఆనందంతో పరవశించింది.

ఇన్నేళ్ళు ఏ కోరికా ఏ ఆశాలేకుండా బతికిన కరుణకి కూడా మనసులో డూప్లే గురించిన వూహ గర్వానికి కారణం అవుతోంది. అతను తనవాడు... బాప్‌రే... ఈ భావం ఆమెకు ఓ పక్క భయాన్నీ మరో పక్క వింత ఆనందాన్నీ కలిగిస్తోంది

రోజులు గడుస్తున్నాయి వారం పది రోజులు గడిచే సరికి పున్నమి రాత్రి రానే వచ్చింది ఆరుబయట నైట్ డ్రెస్‌లో డూప్లే అటూ యిటూ పచార్లు చేస్తున్నాడు వున్నట్టుండి అతని చూపులు కిటికీవైపు మళ్ళాయి అక్కడ కరుణ కూర్చుని యిటు వైపే చూస్తోంది. అతను తల దించుకున్నాడు మరోసారి తల ఎత్తి చూసేసరికి కరుణ లేదు అతని ఆలోచనలూ, బెంగ అతన్ని ఆశ నిరాశల మధ్య వూగిసలాడిస్తున్నాయి.

*   *   *

డాలీ గదిలో కూర్చుంది. ఆమెకు మాటి మాటికీ జాన్ జ్ఞాపకం వస్తున్నాడు. జాన్ బలమైన చేతులు పెనవేసుకుని దగ్గరకు లాక్కుంటున్నాయి. ఆమె పెదవుల వైపు ఆశగా ఆత్రుతగా చూస్తున్నాడు అతని గుండెల్లో వెచ్చదనం ఆమెను వూపిరి ఆడనివ్వడం లేదు వుచ్ఛ్వాస నిశ్వాసాలు బరువుగా వస్తున్నాయి. డాలీకి తండ్రిమీద కరుణమీద పీకల వరకూ కోపంగా వుంది. ఆ కౌగిలీ ఆ సుఖం యిద్దరూ తనకి దూరంచేశారు.

అతనితో వెళ్ళిపోవాలి. అందమైన యింట్లో హాయిగా కాపురం వుండాలి. అతన్ని కౌగిలించుకుని మరి ఆ కౌగిలి లోంచి బయటికి రాకూడదు. ఎలా? పగలంతా వేయి కళ్ళతో కాపలా కాయడమే కాకుండా కరుణ రాత్రుళ్ళు కిటికీ లో కూర్చుంటుంది.

అది చాలదన్నట్టు తండ్రి పహారా కాస్తున్నాడు. ఎవరితోనూ మాట్లాడాలని పించదు. అన్నం తినాలని అనిపించదు. కంటికి నిద్రరాదు. కళ్ళు మూసినా తెరిచినా జాన్ రూపమే. నిద్రలో హఠాత్తుగా మెలకువ వస్తుంది. డాలీ అతన్ని దూరం చేసుకుని బతకలేనేమో అన్న స్థితికి వచ్చేసింది. చటుక్కున మెలకువ రాగానే అదిరి పడుతుంది. ఒక్కోసారి బలవంతంగా బాల్కనీ మీద నుంచి క్రిందికి దూకేయాలనుకుంటుంది.

అర్ధరాత్రి డాలీకి మెలకువ వచ్చింది. ఆమె పక్కమీంచి లేచింది. అప్పటికే కరుణ ఆ పిల్లని గాఢంగా హృదయానికి హత్తుకుని 'డాలీ' అంది.

డాలీ తల ఎత్తింది. అంతలోనే దుఃఖం వుప్పెనలా ముంచుకు వస్తూంటే 'మిస్' అంటూ బావురు మంది. కరుణ ఆమెను ఓదార్చే ప్రయత్నంచేయలేదు. పదినిమిషాలు ఏడ్చి ఏడ్చి అలసిపోయిన డాలీ వెక్కిళ్ళ మధ్య ఆమె మెడ చుట్టూ చేయి వేసి 'మిస్. ఐ వాంట్ జాన్ ప్లీజ్' అంది.

కరుణకి జాలితో కళ్ళల్లో నీళ్ళు చేరుకున్నాయి. 'అలాగే' అంది.

'నిజం' డాలీ ఆమె వైపు నమ్మలేనట్టు చూసింది.

కరుణ తల వూపింది.

డాలీ ఆమెను సంతోషంతో కౌగలించుకుని 'థాంక్యూ మిస్ థాంక్యూ' అంది.

మరో పదినిమిషాలు గడిచి పోయాయి. కరుణ డాలీ మొహం రెండు చేతులతో పైకెత్తింది. డాలీ ఏడ్చి ఏడ్చి వుండడం వల్ల కళ్ళు ఎర్రగా మారిపోయాయి. జీరో వాల్ట్ బల్బ్ అయినా డాలీ కళ్లలో ఎర్రని చారలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బుగ్గ మీద ఎర్రని చారలు ఏర్పడ్డాయి.

'మనం ఈస్ట్ గోదావరి. వెడదాం వస్తావా?'

డాలీ అనుమానంగా చూసింది.

'మళ్ళీ వచ్చాక కొంచెం పెద్దదానవు అవుతావు కదా! అప్పుడు మీ డాడీకి యిష్టాజీగా చెప్పవచ్చు. ఆ తరువాత ఆయన్ని వొప్పించడం మనకి చాలా సులభం.'

డాలీ తల దించుకుంది.

ఈ విషయం విని డూప్లే చాలా సంతోషించాడు. అతనికి కరుణకి కృతజ్ఞతలు ఎలా చెప్పుకోవాలో తెలియడంలేదు. దర్శన్‌కీ సంతోషంగానే వుంది. అభిమానం లేకుండా మేనత్త యింటికి వెళ్లదు కరుణ. ఆమె మనసు శుభాన్నే సూచిస్తోంది.

మాటి మాటికీ యింట్లోంచి బయటికీ బయటి నుంచి యింటోకీ కాలు కాలిన పిల్లిలా తిరుగుతోంది. పెళ్ళి కావన్నపుడు మేనత్త ఏన్నో అంది. యిప్పుడు యిలా వెడితే యింకేం అంటుందో? కరుణకి ఆ మాత్రం తెలియదా? ఆమే చూసుకుంటుంది. ప్రయాణం దగ్గర పడుతోంది. కరుణ డూప్లే గదిలోకి వెళ్ళింది.

అతను భార్య ఫొటోవైపు. నిశితంగా చూస్తున్నాడు. అలికిడి విని యిటు వైపు తిరిగాడు. కరుణ అతన్ని చూస్తూ 'ఈ ప్రయాణానికి చాలా డబ్బు అవుతుంది' అంది.

'ఎంత కావాలి?'

'వేయి రూపాయలు కావాలి. చాలకపోతే వుత్తరం రాస్తాను.'

అతను తాళాలు కరుణ వైపు గిరవాటు వేసి 'చెక్ బుక్ సైన్ చేసే వుంది. అమౌంట్ వేసుకో. నీ యిష్టం. నీకు తోచినంత తీసుకువెళ్ళు' అన్నాడు. కరుణ బీరువా దగ్గరకి వచ్చింది.

డూప్లే క్షణం ఆలోచించి ఆమె వెనకే బీరువా దగ్గర నిలుచున్నాడు. లాకర్ తీసి పాస్‌బుక్ తీస్తూ యిటు తిరిగింది కరుణ. అతని చేతులు లాకర్‌లో వున్న నగల మీద నుంచి బయటికి వచ్చాయి. భార్య మెడలో మంగళ సూత్రాల దగ్గర్నుంచి మూట కట్టి వుంచాడు అతను. అతను ఒకటొకటే తీసి కరుణ మెడలో వేస్తున్నాడు. కరుణ గుండెలమీద పడుతున్న సూత్రాల్ని నగలని చూస్తోంది. ఇన్నాళ్ళూ పనిచేసినందుకు అతని దగ్గర వున్న డబ్బుతో యివన్నీ కొనగలడు తను.

కానీ యీ సూత్రాలు... యీ నల్ల పూసలూ ఎన్ని వేలు పెట్టినా కొనగలడా?

దర్శన్ గది ముందర ఆగిపోయింది. ఆమె కళ్ళు ఆనందంతో తడిశాయి. యింక ఆ ఆనందం పట్టలేనట్లు అని జలజలా కన్నీరు కారుతున్నాయి.

డూప్లే ఆమె భుజాల చుట్టూ చేతులు వేసి దగ్గరకు తీసుకున్నాడు. 'మాది భరద్వాజ గోత్రం. యింటిపేరు ఫలానా అని చెప్పావంటే మీ వాళ్ళకి త్వరగా నేను ఎవరము అయినదీ తెలిసి పోతుంది. నువ్వు యీ సంగతి మీ అత్తయ్యకి చెప్పు.'

'అలాగే.'

'డాలీ భవిష్యత్ నీ చేతిలో వుంది'

'అవును'

'దాన్ని తీర్చిదిద్ది తీసుకువస్తావనే యీ ప్రయాణం అనిపిస్తోంది. అవునా?'

'అవును'

'అవున్లూ, అలాగే యింతకు మించి మాటలు రావా నీకు'

'అవును', కరుణ నాలుక కరుచుకుంది. 'సారీ వచ్చును నాకు మాటలు. మీ డాలీ... ఐయాం సారీ మన డాలీ లేచిపోయే విధంగా పెంచలేదు నేను అని ఋజువు చేసుకుంటాను.'

'సారీ కరుణా'

'ఫరవాలేదు నన్ను చెప్పనివ్వండి. ఎవరూ కావాలని చెడ్డ పేరు తెచ్చుకోరు. నరకాన్ని కోరు కోరు. మృత్యువు వాత బడాలనుకోరు అప్పుల పాలై పరువు ప్రతిష్ఠలు పోగొట్టుకుని బ్రతకాలనుకోరు. యివన్నీ తల రాతలు సర్'

'సర్ కాదు హాబీ'

'ఆఁ... నుదుటి వ్రాతలు తుడుచుకోవడం రాసుకోవడం మన చేతిలో లేదు. ఒకరికి కీర్తి ఒకరికి అపకీర్తి వాళ్ళు చేసుకున్న సుకృతాన్ని బట్టి వస్తూంటాయి. వాడుక్కాయినాన'

డూప్లేకి ఈ మాటలు తీయగా విని పిస్తున్నాయి. కరుణ యిన్ని మాటలు మాట్లాడుతుందా? అతనికి ఆశ్చర్యంగా వుంది.

'అసలు తప్పు మీది. తండ్రిగా మీ బాధ్యత మీరు గుర్తించలేదు. ఆ పిల్లని గాలివాటుకి పెంచినట్లు పెంచారు. ప్రేమ, మమత యివన్నీ ఆ పిల్లకు మచ్చుకు తెలియవు. వాటికోసం వెర్రి భ్రమపడి ఆ జాన్‌తో వెళ్ళిపోవాలనుకుంది. యిందుకు మూలకారణం మీరు!

కరుణ ధైర్యంగా అంటోంది. డూప్లే యీ మధ్య చాలా రోజుల్నుంచి అదే ఆలోచిస్తున్నాడు. చిన్నతనంలో ఎంతోమంది తండ్రులు తమ పిల్లల్ని ఎత్తుకోవడం చూశాడు. ఒక్కనాడు కూడా తను ప్రేమగా దగ్గరకి తీసుకోలేదు. యీ తప్పు ఎక్కడుందో అతనికి స్పష్టంగా తెలుసు. అతను జవాబు చెప్పలేదు.

డాలీ అక్కడికి వచ్చింది. ఆమెకి ఎవరూ చెప్పవలసిన అవసరం లేకుండానే కరుణ తనకి ఏమవుతుందో తెలిసిపోయింది. ఆశ్చర్యంతో సంభ్రమంతో కరుణ వైపూ తండ్రివైపూ మార్చి మార్చి చూస్తోంది. కరుణ అడుగు బయట పెట్టి 'పద. సామాను సర్దుకుందాం' అంది.

డూప్లే కూతురివైపు ఓ క్షణం చూశాడు. ఒకే యింట్లో వుంటున్నా ఒకరితో ఒకరికి సంబంధం లేనట్లు వుండిపోవడం వల్ల కొత్తగా అపరిచితుల్లా అనిపిస్తున్నారు. డూప్లే ఆ పిల్లను ఆదరంగా దగ్గరకి తీసుకోవాలనుకున్నాడు. కానీ అతనికి ఎలా పలకరించాలో తోచలేదు.

డూప్లే చివరికి అన్నాడు! డాలీ నీకు డబ్బు కావాలంటే కరుణని అడిగి తీసుకో.







2-2-1979 శుక్రవారం మొదలు
8-2-1979 గురువారం వరకు

వారఫలం

మేషం : ప్రయాణాలు ఫలిస్తాయి. సాటి వారిలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలువ వస్తువులు కొంటారు.

వృషభం : వ్యతిరేకమైన వార్తలను వింటారు. మీ తాలూకు వస్తువులు పోవచ్చును. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మిథునం : సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం మధ్యలో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు – కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం : వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. పుణ్యకార్యాలు చేస్తారు. రావలసిన డబ్బు అందుతుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో చేపట్టిన పనులు కూడా వాయిదాపడొచ్చును. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది.

సింహం : నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు — పుణ్యకార్యాలు చేస్తారు. పుత్ర కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కన్య : మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఆందోళన కలుగుతుంది. వారం మధ్యలో రావలసిన డబ్బు అందుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

తుల : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారం మధ్యలో ప్రయాణ కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

వృశ్చికం : మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాటి వారిలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో ఫలితం లేని శ్రమకలుగుతుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. శుభకార్యాలు నెరవేరతాయి.

ధనుస్సు : వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. సాటివారితో పోటీ ప్రతివాదాలు తగవు. ప్రయాణాలు అనుమానంగా ఉంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

మకరం : ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఇతరుల సంగత్యం మూలం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు — బంధుమిత్రులను కలుసుకొంటారు. సంతానానికి విద్యా సంతోషాలు లభిస్తాయి.

కుంభం : అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు. సాటి వారిలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు — వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. బంధువులకు సహాయం చేస్తారు.

మీనం : మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. రావలసిన డబ్బు అందుతుంది. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. మీ సంపాదన మీకు తృప్తినివ్వదని తోస్తుంది. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

— మహేష్

వెళ్ళినచోట జాగ్రత్తగా వుండు. తెలుగు మాట్లాడడం నేర్చుకో!

'ఏ దేశం వాళ్ళల్లో ఎంత ప్రేమగా వుంటారో చూసి నాకు వచ్చి చెప్పు. వింటున్నావా?'

డాలీ వేళ్ళు మడతలు పెడుతోంది. 'తల్లండి' ఐదు మాటలు మాట్లాడాడు. వింత ప్రీతం. అన్నిటికీ తల వూపింది.

ప్రయాణం దగ్గర పడింది. కరుణ తను కూతురితో వస్తున్నట్లు 'టెలిగ్రాం' యిచ్చింది. డూప్లే స్టేషన్‌కి వచ్చాడు. భార్యతో ఏదైనా ముఖ్యమైన మాట చెప్పాలని వుంది అతనికి. రైలు వేగం పుంజుకుంటోంది. అతని మనసులోమాటలు గొంతులోనే ఆగిపోతున్నాయి. పెదవులు తడబడుతున్నాయి. కరుణ తన చేతిని బయటికి పెట్టి అతని చేతిని అందుకుని

గవర్నెస్ కరుణ

'నవ్వండి. నా యీ ప్రయాణం సక్సెస్ కావాలని కోరుకోండి. త్వరలో వచ్చేస్తాను' అంది.

'భార్యని అయ్యాక ఒక క్షణం కూడా నేరువగా లేవునువ్వు', అతని గొంతు తడబడింది.


'పిచీ...' నవ్వింది కరుణ. 'ఎక్కడికి వెళ్ళినా యీ తాడుతో బంధించేశారు కదు. వచ్చేస్తాను. చాలా త్వరగా డాలీలో మార్పు రావాలి. అందుకు మీరు నిమిషాలు లెక్క పెట్టుకోవాలి.'

డూప్లే ప్లాట్ ఫామ్ మీద మిగిలి పోయాడు. 'దర్శన్! సాబ్‌కి వేళకి భోజనం ఏర్పాటుచేయి. ఆయన తిండి తినక పోతే టెలిగ్రాం యివ్వు'

దర్శన్ కళ్ళకి నీటి పొరలు అడ్డం వచ్చి కరుణ మొహం అస్పష్టంగా కనిపిస్తోంది. దర్శన్ అమెను వదలి వుండడం యిదే మొదటి సారి. రైలు కనుమరుగు అయే వరకూ చూస్తూండి పోయారు దర్శన్, డూప్లే.

రైల్లో డాలీ వెనక్కిపోతున్న బొంబాయి నగరంలో శాంటాక్రజ్ మీద మనసు లగ్నం చేసింది. ఎప్పుడు తిరిగివచ్చి జాన్ బాహు బంధంలో యిమిడిపోవాలా ? అని వుంది ఆ పిల్లకి.

రాత్రి పన్నెండు గంటలైంది. అందరూ నిద్రపోయారు. డాలీకి నిద్రపట్టలేదు. తన పెట్టె తెరిచింది. చుట్టూ చూసింది. ఎవరూ ఆమెను గమనించడంలేదు. చేతిలో వున్నది ప్రాకులో దాచుకుని బాత్‌రూమ్ వైపు నడిచింది. (ఇంకావుంది)



గోదారి-భద్రాద్రి

వేమకోటి సీతారామశాస్త్రి *

"ఏమమ్మా సుశీలా ఆలస్యమై పోయిందా! నేను రావడం?" అడిగింది గోదావరమ్మగారు. హడావుడిగా వంటింట్లో నిష్క్రమించింది దించి.

"లేదండీ! పనుల్లో ఉన్నారని వచ్చాను. ఇంకో రెండు నిమిషాలలో ప్రారంభం కాబోతోంది" అంది పీట తెచ్చివేస్తూ సుశీల.

"చూడమ్మా ప్రారంభ మయిపోయిందో ఏమో. అబ్బాయి లేడా! ఇవాళ శలవే కదా..." అంది టేబిలు మీద గడియారం కేసి చూస్తూ ఆత్రుతగా. సుశీల ఆమె తొందరకు నవ్వుకుంది.

"బజారు వెళ్ళారాయన; అయినా మీరు రానిదే కల్యాణం ప్రారంభించరు కదండీ ప్రతి సంవత్సరం లాగే." అంది నవ్వి రేడియో ట్యూన్ చేస్తూ.

ఆ రోజు చైత్ర శుద్ధ నవమి. శ్రీరామ నవమి... ఉదయం రేడియోలో భద్రాద్రి సీతారాముల కల్యాణం ప్రసారం చేస్తున్నారు.

గోదావరమ్మ భక్తి పారవశ్యంతో తన్మయత్వం రాళ్లై చేతులు జోడించి, కల్యాణరాముని మనసులోనే కీర్తిస్తూ వొక్కొక్క ఘట్టం వింటోంది. ఏభై అయిదేళ్ళు దాటి కష్టాల అనుభవాలతో ముడుతలు పడిన నుదురు, వడిలిన శరీరం నోటి మంచితనం, యెంతటి కష్టాల నయినా తనలో యిముడ్చుకొని చిరునవ్వు నవ్వగలిగే వ్యక్తిత్వం, యివన్నీ కలిపితే గోదావరమ్మగారు అవుతుంది.

"కల్యాణరామా! కోదండరామా! ... సీతారామా..." ప్రయోక్త గంభీరస్వరంతో, రేడియోలో రామచంద్రుని కీర్తిస్తూ వుంటే గోదావరమ్మ కళ్ళలో గోదావరిలా కన్నీళ్ళు; అందులోనే సీతాలక్ష్మణ భరత శత్రుఘ్న సమేతుడయిన కల్యాణ రాముడు కన్పిస్తున్నాడు.

సుశీల ప్రతీ సంవత్సరం లాగే ఆశ్చర్య పోయింది. సుమారు రెండు సంవత్సరాలుగా ఆమె ఆ దృశ్యం చూడడానికి అలవాటు పడిపోయింది. తలంబ్రాల తతంగం పూర్తయిపోయింది, సీతారాముల కల్యాణం మరికొంత సేపటికి ...

"మంగళం కోసలేంద్రాయ
మహనీయ గుణాబ్ధయే
చక్రవర్తి తనూజాయ
సార్వభౌమాయ మంగళమ్."

మంగళహారతితో రేడియోలో కార్యక్రమం ముగిసింది. చెంగుతో కళ్ళు తుడుచుకుంది గోదావరమ్మ.

పిల్ల ద్వారానికి వేలాడి రేడియో వింటూ గోదావరమ్మ గారి మాటన్నీ చైతన్య కళ్ళు చెమ్మగిల్లాయి. లోపలికి వచ్చాడు. గోదావరమ్మ చిరునవ్వు ముఖంతో...

"అబ్బాయ్ నువ్వు విన్నావా బాబూ. యెంత భక్తిగా జరిగిందో నా సీతారాముని కల్యాణం" అంది.

"ఆఁ విన్నానండి..." అన్నాడు చైతన్య. బయట ఎండ — ఆకాశంలో చైత్ర ధూళి రేగుతోంది. సుశీల గాజు గ్లాసుతో మజ్జిగ తీసుకు వచ్చింది.

గోదారి-భద్రాద్రి

"ఎందుకమ్మా యిప్పుడు..." అంది గ్లాసు తాకకుండానే.

"పోనీ, మజ్జిగ కూడా జాతితో సంబంధం లేదు కదండీ" అంది.

"అయ్యో! ఎంత మాటన్నావు తల్లీ... నాకా పట్టింపు లేదని నీకు తెలియదా అమ్మా..." అంది అమాయకంగానే గ్లాసు చేతిలోకి తీసుకుంటూ.

"అలాగంటే గాని మీరు త్రాగరండి. మొగమాట పడిపోతారు... అందుకని..." నవ్వింది, సుశీల.

"బాబూ! నువ్వెన్ని సార్లు భద్రాద్రి రాముణ్ని చూసి వుంటావ్. చాలాసార్లా" అంది మజ్జిగ త్రాగి గ్లాసు ప్రక్కన పెడుతూ.

"చాలాసార్లు చూశానండి. ఉద్యోగం అక్కడే కదా...". పెర్మనెంటు వుద్యోగం రాక ముందు, కొంతకాలము, భద్రాచలంలో తాత్కాలిక వుద్యోగం చేశాడు చైతన్య.

"నువ్వు చాలా అదృష్టవంతుడివి నాయనా" అంది మెరుస్తున్న కళ్లతో.

"దైవ దర్శనం గూడా ఒక అదృష్టమే నంటారా..." అడిగాడు చైతన్య. చైతన్య నాస్తికుడు కాదు. గాలిలో దీపం పెట్టి ఖర్మ సిద్ధాంతానికి వదిలేరకం కాదు.

"నిజమే బాబూ! క్షేత్ర దర్శనం కొంత మందికి పూర్వజన్మ పుణ్యఫలం వల్ల లభిస్తుంది. అది అందరికీ లభించదు బాబూ..." అంది గోదావరమ్మగారు బాధగా. ఆమె నుదుటి మీద ముడతలు జీవితంలో అనుభవాల రథచక్రాలు నడిచిన జాడల్ని గుర్తుకు తెచ్చాయి.

ఆ దంపతులకు ఆమె కోరిక తెలుసు. కాని వారు యేం చేయలేరు. దిగువ మధ్య తరగతి కుటుంబ వ్యవస్థ వాళ్లది.

చైతన్య, సుశీల కులాంతర వివాహం చేసుకున్నారు. అయిన వాళ్లచేత బహిష్కరింపబడ్డారు. చైతన్య కొన్నివందలమైళ్ల దూరం దూరంగా వచ్చేసి, పాలకొండ తాలూకాఫీసులో, గుమస్తా వుద్యోగం చేస్తున్నాడు. ఇద్దరు పిల్లలు ఆ దంపతులకు.

అనాథయిన సుశీల గోదావరమ్మగారిని మాతృమూర్తిగా భావిస్తుంది. కొత్తగా

ఆ యింట్లో దిగిన రెండు రోజులకే, ఆమె బిందెతో వెంకటాజీ కోనేటి లో మంచినీళ్ళు తీసుకుని వచ్చి యిచ్చింది. ఆ వూళ్ళో నూతులు వున్నా త్రాగడానికి మాత్రం కోనేటి నీరునే ప్రతివాళ్ళూ వాడతారు అలా పరిచయమైన గోదావరమ్మగారు, సుశీలకు చిన్న చిన్న పనులు సాయంచేస్తూ కష్టసుఖాలు చెప్పుకునేటంత ఆత్మీయురాలిగా మారింది ఆ చుట్టు పక్కల రెండుమూడు వీధులలో, అడిగిన వారికి నీటి బిందెల్ని మోస్తూ, వాళ్ల కష్టసుఖాలకు అవటం, వాళ్ళిచ్చే ఋణమో, పణమో తీసుకోవటం, ఆమె దైనందిన చర్య యాచన అనేది ఆమె జీవితంలో యెరగదు

వీధి మొదట్లో కన్న కూతురూ, అల్లుడు, నొక్క మనుమరాలు దగ్గర వుంటోంది అల్లుడు టీచరు వుద్యోగం చేస్తున్నాడు త్రాగుడు, వ్యభిచారం, పేకాట, తప్పించి పిల్లలకు పాఠాలు యెప్పుడు చెబుతాడో ఆ దేవ దేవుడికే తెలుసు అనారోగ్యంతో బాధ పడుతున్న కూతుర్ని, అల్లుడు త్రాగుడు మైకంలో తన్నకుండా, కోడి పెట్టలా కాపాడుకుంటూ, యింటి యింటెడు చాకిరీ రెక్కలు ముక్కలు చేసుకుని చేసేది మానసికమైన విశ్రాంతి మాత్రం, చైతన్య యింట్లోనే ఆమెకు లభ్యమయ్యేది

"ఏమిటి బాబూ! అంత ఆలోచిస్తున్నావ్ నేనేమయినా తప్పుగా అన్నానా..." అది ఆమె నొచ్చుకుంటూ.

"అబ్బే అదేం లేదండి. మీ జీవితంలో చాలా కాలం గడిచిపోయింది. సుమారు యేభై అయిదేళ్లలోనూ మీరు భద్రాచలం చూడలేక పోయారా! అడిగానని యేమను కోకండి" అన్నాడు ఆమె ప్రశాంత వదనంలోకి చూస్తూ.

"యించుమించుగా నా జీవితంలో అవకాశం కొన్నిసార్లు వచ్చి మళ్లా అదృశ్యమైపోయింది బాబూ..." అంది గోదావరమ్మ గారు బాధగా.

"అంటే..." ప్రశ్నించింది, సుశీల.


"భాగ్య భోగాలు, సిరిసంపదలు యివి కొన్ని కోర్కెల్ని తీర్చలేవమ్మా! ఇందాక చెప్పానే ప్రాప్తం, అదీ వుండాలమ్మా మరి యెంతో భాగ్య భోగాలతో తులతూగే యింటికి వొక్కగా వొక్కర్తిగా పుట్టాను తల్లిని పోగొట్టుకున్నాను. పువ్వుల్లో పెరిగాను మా నాన్న రామ భక్తుడు రామ భజనలు చేయించేవాడు దాశరథి శతకంలో పద్యాలు శ్రావ్యంగా పాడేవాడు. రామ మందిరాలు కట్టించాడు రామాయణం హరికథను సంవత్సరంలో రెండుసార్లు మా గ్రామంలో జరిపించేవాడు స్వంత ఖర్చులతో సంతర్పణలు చేయించేవాడు సంవత్సరాని కోసారి భద్రాచలం వెళ్ళేవాడు

"రామ కథలో జీవనసారం యిమిడి వుందమ్మా ఏకపత్నీ వ్రతుడు స్థిత ప్రజ్ఞుడు పితృవాక్య పరిపాలనాశాలి, ధీశాలి, ధార్మిక చింతన, శిష్ట రక్షణ, దుష్ట శిక్షణ... యివన్నీ సామాన్యుల్ని సహితం, మాన్యులిగా తయారు చేయగలిగే దివ్య సంజీవనులమ్మా. అనేవాడు రాముని ప్రసాదం పంచుతూ. అప్పుడే నా కన్నె హృదయంలో రాముని లాంటి సుగుణాలు గల భర్తను ప్రసాదించమని, ఆ భద్రాద్రి రాముడ్ని ప్రార్థిద్దామని కోరిక వుండేది మా నాన్నను అడిగాను తీసికెళ్లమని .."

"యేమన్నారు మీ నాన్నగారు..." సుశీల ఆతృతగా ప్రశ్నించింది. చైతన్య ఆమె వంక చూసాడు.

"ఈ సంవత్సరం చైత్ర మాసానికి నా రామకోటి పూర్తవుతుందమ్మా నిన్ను తప్పకుండా తీసికెడతాను..." అన్నాడు, చైత్రం రానే వచ్చింది నా హృదయం అనిర్వచనీయమైన ఆనందంతో పురకలు వేస్తోంది. యెప్పుడు చూస్తానా శ్రీరామ చంద్రుడ్ని. ఆ రాత్రే మా నాన్నకు విపరీతమైన జ్వరం వచ్చి మంచాన పడ్డాడు, చనిపోతానేమోనన్న భయంతో నా పెళ్ళి చేసారు వారు సుస్మర్మదూపి వినయవంతులు ఒక రోజు మా నాన్న చనిపోతూ, తను పూర్తి చేసిన రామకోటిని భద్రాద్రి రాముని దివ్య చరణాల దగ్గరకు చేర్చమని వారితో చెప్పి ఆఖరి శ్వాస విడిచారు..." గోదావరమ్మ కళ్లు తుడుచుకుంది ఆ దంపతుల కళ్లలో నీళ్లు తిరిగాయి చాలా కాలంగా పరిచయం వున్నా యిదే మొదటిసారి, ఆమె జీవితాన్ని వినడం. మళ్ళా ఆమె ప్రారంభించింది.

వైవాహిక జీవితంలో నేను కట్టుకున్న కలలన్నీ భగ్నమైపోయాయి. ఆయనకు లేని వ్యసనమంటూ లేదు. ఆస్తి కరిగిపోయింది పట్టు పీతాంబరాలతో, నిక్షిప్తమైన రామకోటలో మాత్రం, మా నాన్న ఆయన చెప్పిన రామచరిత్ర, భద్రాద్రి రాముడు, యివన్నీ నాకు అలవోకగా కన్పించుతూ వుండేవి పెళ్ళయిన కొత్తలో భద్రాద్రి రాముని సన్నిధి గుర్తు చేసాను ఆయనకు కానీ వాయిదా వేసారు యింకో సారి అడిగితే "మనకింకా పుణ్యక్షేత్రాలు చూడాల్సిన వయస్సు రాలేదులే" అని కసిరారు రామకోటి విషయం యెత్తితే చాలు కస్సుమనే వారు కొంత కాలానికి రామకోటిని చెదపురుగులు తినేసాయి. ఆ రోజున మా నాన్న పోయినపుడు గూడా అంత దుఃఖించలేదు నేను బళ్ళో నుంచి వచ్చిన మా పెద్దబ్బాయి అడిగితే యేం



చెప్పాలో చెప్పలేక పోయాను. ఆ తర్వాత వాడు అప్పుచేసి పుంచుకొన్న దానితో అన్ని క్షేత్రాలు తిరిగాడు. ఆయాసంతో ఆగింది. గోదావరమ్మ గారికి ఆ దృశ్యాలు కన్పిస్తున్నాయి.

"మరి మీరు గూడా వెళ్ళాల్సింది ...." అంది సుశీల ఆమె అసహాయత మీద కోపం ప్రకటిస్తూ.

"కుదరలేదు. ఆ మాట అడిగానవే వాళ్ళు హూనం చేసారు. యిలా జీవితమంతా చేయని నేరానికి శిక్షను అనుభవిస్తూ గడిపాను. అయితే అంత చీకటిలోనూ ఆశా దీపాలు— మా అబ్బాయి, అమ్మాయి. యిది చాలదని పెద్ద శిక్ష విధించాడు దేవుడు. హఠాత్తుగా ఆయన పోయారు. దినవారాలు అయిపోయాయి. ఆ తర్వాత "అబ్బాయీ! నాన్నగారి అస్థికలు భద్రాద్రి వద్ద గోదావరిలో కలుపుదాం. ఆయన ఆత్మకు శాంతి లభిస్తుంది." అని అడిగాను.

"యిప్పటికే అప్పు చేసి దినకార్యాలు చేసాం కదా అమ్మా! మళ్ళా భద్రాచలం వెంపే చూటలా చాలా డబ్బు వుండాలి యిక్కడే యే నాగావళిలోనో, వంశధారలోనో కలిపేద్దాం" అన్నాడు; మరి మాట్లాడలేక పోయాను ఆ తర్వాత మరి నాకవకాశం రాలేదు......" అంది దిగాలుగా.

"అమ్మమ్మా! యిక్కడున్నావా! నువ్వెక్కడి కెళ్ళావోనని నాన్న అమ్మని తంటున్నాడు తొందరగా రా!" అంటూ మనుమరాలు రావటంతో ఆ ప్రసంగం అంతటితో ఆగి పోయింది ఆమె వెళ్ళిన వేపే చూస్తూ వుండిపోయారు, ఆదంపతులు.

గోదావరమ్మ గారు రెండు మూడు వీధుల కుటుంబాలలో అందరికీ నీళ్ళు తెచ్చి పెడుతూ తలలో నాలుకలా మెలిగేది. యెవరింట్లో యే పండుగ పున్నాలలోనూ, భజనలు జరిగినా భద్రాచల రామదాసు కీర్తనలు, త్యాగయ్య కీర్తనలు, కమ్మటి గొంతుకతో పాడేది. భార్య మాటలు విని స్వార్థంతో యింటి నుండి తన్ని తగిలేసి యింటికి రావొద్దు, యెక్కడో బ్రతకమని శాపించిన కొడుకు చర్యలూ, అత్తగారన్న గౌరవం లేకుండా బానిసకన్నా హీనంగా చూస్తున్న అల్లుడి ప్రవర్తన, భర్తకీ తల్లికీ మధ్య నలిగిపోతున్న కూతురు మనోవేదన, వీటన్నిటినీ ఆమె రామ సంకీర్త

గోదారి-భద్రాద్రి

నంలో మర్చిపోయేది తన్మయురాలైయ్యేది నీళ్ల బిందెలకి వచ్చిన డబ్బు గూడా ఆమె కూతురికే యిచ్చేది.

యివన్నీ ఆ దంపతులు అంచెలంచెలుగా ఆమె జీవితం గురించి తెలుసుకున్నారు.

ఆ రోజు ఫస్టు తారీఖు ఉదయం పది గంటలకు గోదావరమ్మ సుశీల దగ్గరకు వచ్చింది.

"యిందమ్మా ఐదు రూపాయలూ వుంచు" అని యిచ్చింది సుశీల డబ్బాలెచ్చి అందులోవేసి లెక్క పెట్టింది

జగతి చిత్రం

— పోతుకూచి సాంబశివరావు

ఆకాశం కాన్వాస్ పై
లేటి చెట్లు కుంచెలతో
జగతి చిత్రితమౌతోంది
అటువైపు అస్తమిస్తున్న సూర్యబింబాన్ని
ఆరగిస్తున్న రంగుల మబ్బుల పాలిగూళ్ళు,
ఇటువైపు విదుగులున్న
చంద్రవంకను అలంకరిస్తున్న చుక్కలు,
అప్పుడే కురిసిన వానచినుకులు
వెలుగు కిరణాల వక్రీకరణలో ఏర్పడిన
ఇంద్ర ధనుస్సు
ఆ ఇద్దరినీ కలుపుతోంది.
ఈ జగతి చిత్రానికి
మానవుడు ఇచ్చిన అవార్డును
ఎప్పుడు బహూకరిస్తాడు.

"మొత్తం యిప్పటికి ఇరవై రూపాయలయింది" అని సుశీల, గోదావరమ్మ చేతిలో మిగిలిన నోట్లు చూసి..

"మరో పది రూపాయలివ్వండి. డబ్బు కొంచెం యెక్కువ అవుతుంది" అంది నవ్వి

'అమ్మ బాబోయ్! యింకేమయినా వుందమ్మా! మా అమ్మాయి నోరు హూనమై పోదూ, మా అల్లుడికి అన్నీ లెక్కే. యిది హెడ్ మాస్టరుగార్కి మరో రెండు బిందెలు ఎక్కువ పోస్తున్న డబ్బు..." అంది, తిరిగి బిందె హడావుడిగా భుజాన పెట్టుకుంటూ. కనీసం వచ్చే సంవత్సరమైనా భద్రాచలం ప్రయాణానికి ఆమె ప్రయత్నంకు సుశీల యిచ్చిన సలహా కానీ

ఆ మర్నాడు సాయంకాలానికి వచ్చి పది రూపాయలు అడిగింది

"యెందుకంటే..." అంటూనే యిచ్చింది సుశీల.

"యేం. చెప్పనమ్మా! యింట్లో బియ్యం గింజలు లేవు అమ్మాయికీ వాళ్లారుగని జ్వరం అల్లుడు గరెక్కడికి వెళ్ళారో తెలియదు.." అంటూనే తొందరగా వెళ్ళిపోయింది.

ఆ రాత్రి భర్తకి విషయం చెప్పింది, సుశీల చైతన్య వింటున్నాడు

"బ్రతికినంత కాలం బ్రతకడు మం లామె. ఆ జీవితంలో యిప్పటి నుండి ఆమె రేపో మాపో భద్రాచలం వెళుతున్నట్టుగానే అనుభూతి చెందుతోంది కాని ఆ కోర్కె తీరడానికి యెన్నో అడ్డంకులు. పైగా ఆమెకు చూపులో గూడా మాంద్యం తగ్గిపోతోంది..." అంది జాలిగా

"నిజమే. ప్రయోజకుడైన కొడుకు, అల్లుడుగా వుండి గూడా ఆమెకీ పాట్లు.." అన్నాడు చైతన్య ఆలోచిస్తూ

"యేమండీ! మనం గూడా భద్రాచలం బంగాల దరి ఆమెను మనతో పాటే తీసికెళ్దాం..." అంది

"సరిగ్గా నీలాగే నాకు ఆలాంటి ఆలోచనే వచ్చింది కానీ యిలా మన ఆర్థిక పరిస్థితులు నీకు తెలుసు కొడుకు [illegible] గాని నా అమ్మకీ నాన్నకీ [illegible] సహాయం చేయలేదు వాళ్లకు పంపించాల్సిన డబ్బు పంపించికదా! మిగిలినదాంతో మనం కాలక్షేపం చేస్తున్నాం. ఆలోచిద్దాం. యింకా చాలా టైముంది కదా..." అన్నాడు


"కాగలి! యింకా చాలా పెద్దగా డబ్బు వాడుకొని వెళ్దాం..." అంది [illegible] చైతన్య అంగీకరించాడు

* * *

సుశీల దగ్గర ఆమె దాచిన డబ్బు సుమారు ఏభై రూపాయలు దాటిలోంగి పుష్యమాసం వచ్చేసింది. ఒకరోజు బడికెడు తున్న సుశీలపిల్ల తిగ్గాయా బండి కిందబడి నలిగి పోవాల్సిన పరిస్థితిలో గోదావరమ్మ రక్షించింది దాని మూలంగా, ఆమె మోచేయి అంతా కంకర రోడ్డు మీద పడి గీరుకు పోయి బాగా దెబ్బ తగిలింది.

"మీరు పది రోజులు విశ్రాంతి తీసు

మీరు కేవలం ఓ బల్బ్ కొనాలనుకుంటే, ధారాళంగా దేనినైనా కొనండి
కాని మీరు చౌకగా కొనాలనుకుంటే,
హెచ్ఎమ్‌టిని కొనండి



చాలా బల్బులు ఒకే ధరలో ఉంటాయి అన్నీ ఒకే కాలం మన్నుతాయి హెచ్ఎమ్‌టి బల్బులు కూడా అంతే ధరలో వుంటాయి కాని చిరకాలం మన్నుతాయి అందువలనే అవి చౌక అయ్యాయి

హెచ్ఎమ్‌టి బల్బులు ఎందుచేత చిరకాలం మన్నుతాయి?

ఇతర ఉత్పాదకులకన్నా హెచ్ఎమ్‌టి కొన్ని ఉత్కృష్టమైన లాభాలను కలిగివుంది హెచ్ఎమ్‌టి మాత్రమే తమంతట తామే బల్బ్ యొక్క అన్ని భాగాలను తయారుచేసే ఏకైక సంస్థ అందువల్ల ప్రతి దశలోనూ నాణ్యతను అదుపులో ఉంచేందుకు హెచ్ఎమ్‌టికి వీలౌతుందన్న మాట


ఇంకా హెచ్ఎమ్‌టి వారు బల్బులు తయారుచేయడం ప్రారంభించక ముందే వారు బల్బులను తయారుచేసే యంత్రాలను ఉత్పాదనచేస్తూ వస్తున్నారు ఇందువలన కేవలం సాధారణ బల్బులు కాక విశిష్టమైన ఉత్తమమైన బల్బులు తయారుచేసే సాంకేతిక పరిజ్ఞానపు ఆధిక్యతను హెచ్ఎమ్‌టి కలిగివుంది.

అంతేకాదు హెచ్ఎమ్‌టి వారు టంగ్‌స్రామ్ వారి— అంటే ప్రపంచంలో ల్యాంపులు తయారుచేయడంలో అత్యంత అనుభవం కలిగిన ఒకానొక విశిష్ట సంస్థ— అనుభవం విజ్ఞానం కలిగివున్నారు ఇది హెచ్ఎమ్‌టి బల్బులకు అంతర్జాతీయ నాణ్యతనిస్తుంది

ఇంకా హెచ్ఎమ్‌టి వారికి వారి గడియారాలు యంత్ర పరికరాలు మరియు ట్రాక్టర్లు తయారుచేయడంలో 25 ఏళ్ళుగా సంపాదించిన ఖ్యాతి వుంది మరి ఆ ఖ్యాతినంతా వారు ఓ గాజు ముక్కపై పణంగా ఒడ్డుతున్నారంటే ఏదో వుందన్న మాటే మరి

ఆ... వుంది మరి మరింత ప్రకాశవంతమైన కాంతి చిరకాలపు మన్నిక ఇంకా ఉత్తమమైన నాణ్యత ఇంకా చౌకకూడాను

hmt



హెచ్ఎమ్‌టి బల్బులు - మా జీవితంలో వెలుగులు

Rediffusion/H/750 TLc

కొండి" అన్నాడు చైతన్య ఆమెకు తగిలిన దెబ్బలకు, ఆయింటుమెంటు యిస్తూ కృతజ్ఞతతో.

"యెందుకు వాయనా తగ్గిపోతుంది ముందుకు ప్రయాణం గూడా వుంది కదా నా రాముడు అన్ని బాధలు తగ్గించేస్తాడు" అంది మందు పెట్టుకుంటూ నిజమే! ఆమె అనుకున్నట్లుగా మరో పది రోజులలో గాయం మానిపోయింది

ఫాల్గుణమాసం చివరి రోజులు వచ్చేశాయి. ఆ రోజు సాయంకాలం ఆనందంగా వుంది గోదావరమ్మ.

సుశీల పూజా మందిరంలో దీపం వెలిగించింది.

"యెంతయిందమ్మా నా డబ్బు..."

"వందరూపాయిలయిందండి..." అంది.

ఆశ్చర్యపోయింది.

"గత నెలలో యేభై అని చెప్పావు..." అనుమానంగానే అడిగింది.

"పొరపాటున లెక్క చూసానండి..."

"అంతేకదా! మీరుగానీ, యేమీ డబ్బు వేయలేదు కదా! చెప్పమ్మా వేస్తే యెంతయిందో చెప్పు." అంది.

వాస్తవానికి కొంతడబ్బు సుశీల వేసింది. చాలా ఆత్మాభిమానం గల స్త్రీ మూర్తి ఆమె.

"లేదండీ! అది సరేగానీ మనం యెప్పుడు బయల్దేరుదా మంటారు.." మాట మార్చింది, సుశీల

"ఆ విషయం మాట్లాడుదామనే వచ్చేనమ్మా! అబ్బాయి యింకా రాలేదా!"

గోదారి-భద్రాద్రి

అంది, ఆప్యాయంగా. యిదివరకే చెప్పింది సుశీల ప్రయాణం గురించి.

"ఆయన, నేనూ మాట్లాడుకున్నాం. మీ వీలును బట్టి ఆయన శలవు పెడతారు..."

"చైత్ర శుద్ధ తదియనాడు బయల్దేరదాం తల్లీ! మీ మూలకంగా నాకు రాముడు క్షేత్రదర్శనం ప్రసాదించాడు తల్లీ. యింకా వాళ్లని అడగాలి" అంది. ఆమె కన్నులు చెమర్చాయి. అప్పుడే వచ్చాడు చైతన్య కేంప్ నుండి ఆమె మాటలు విన్నాడు ఆవిడ ప్రాణం, రామదర్శనం కోసం యెంత ఆరాటపడి పోతోందో! ప్రతీరోజూ రాత్రి సుశీల ద్వారా ఆమె గురించి చైతన్య చాలా వింటాడు.

"మీ వాళ్లతో మాతో మీరు వస్తున్నట్లుగా చెబుతానండీ." అన్నాడు బ్రీఫ్ కేస్ టేబిలు మీద పెడుతూ.

"వొద్దు బాబూ! నేనే చెబుతాను" అంది లేస్తూ. సాయంకాలం మరీ చీకటి పడితే ఆమెకు మసకగా కనిపిస్తుంది.

* * *

ఉదయం పదయినా గోదావరమ్మ గారు రాకపోతే సుశీల వెళ్ళింది. కానీ గుమ్మం ముందు ఆగిపోవాల్సి వచ్చింది లోపలి పెద్ద కేకలు విన్పించాయి.

"వాళ్లు రమ్మనటం, యీమెగారు భద్రాచలం ప్రయాణం కావటం బాగానే వుంది. ముసలి కాలంలో మతి భ్రమించి చరిస్తున్నది" అరుస్తున్నాడు అల్లుడు.

"నువ్వెళ్ళిపోతే నేను యిక్కడ పని చేసుకోగలనే అమ్మా, అసలే నా వొంట్లో బాగులేదు. మీ అల్లుడుగా రప్పడే చిర్రుబుర్రు లాడుతున్నారు ఆలోచించమ్మా" అంది కూతురు గాద్గదికంగా, అడకత్తెరలో పోకచెక్కలా నలిగిపోతూ

"ఊరు పొమ్మంటోంది. కాడు రమ్మంటోంది. యెన్ని రోజులమ్మా వొక్క నాలుగు రోజులే కదా జీవితంలో యేం సుఖానికి నేను నోచుకోలేదమ్మా యిది ఆఖరి కోరికమ్మా.." బ్రతిమాలుతోంది గోదావరమ్మ కూతుర్ని దీనంగా.

"యేమో! నాకేం తెలియదు నాలుగు రోజులు కావు కదా. నాలుగు క్షణాలు ఆమె గారు, యీ వూరు విడిచి వెళ్లగూడదు. వెడితే నీ వొళ్ళు హూనమై పోతుంది. నిన్ను పిల్లనీ యింట్లోంచి గెంటించేస్తాను. అయినా వాళతో వెళ్ళడమేమిటి వాళ్ళిద్దరూ వేరే జాతులవాళ్ళు. కొంత గ్రంధం నడిపి పెళ్లి చేసుకున్నారు ఈ ముసల్దాన్ని అడ్డు పెట్టుకొని యింకా యేం చేయాలనుకుంటున్నారో" అల్లుని గృహ గర్జన.

"సుశీలరక్తం ఆ మాటలకు పురకలెత్తిపోయింది యీ విషయం భర్తతో చెబితే పరిణామం వేరుగా వుంటుంది. కానీ నిగ్రహించుకుంది."

మొక్క అందంగా, ఏపుగా పెరగడానికి సారవంతమైన నేల, గాలి, వెలుతురూ, నీరూ కావాలి మధ్య తరగతి కుటుంబాలు మానవత్వంతో, సంస్కారంతో బాగుపడాలంటే యేం కావాలి! ఈ వ్యవస్థ యెలా ఉద్ధరింపబడాలి.. యీ ప్రశ్నలు యింటికి వచ్చిన సుశీల మెదడులో విపరీతంగా ప్రతిధ్వనిస్తున్నాయి సమాధానాన్ని వెతుకుతూ!


గంట పోయిన తర్వాత...

"యివాళ కొంత ఆలస్యమైందమ్మా" అంటూ నీళ్ల బిందె తెచ్చి పోసింది. సుశీల మౌనంగా వుండటం చూసి,

"యేం తల్లీ అలా వున్నావ్, వొంట్లో బాగులేదా" అంటూ దగ్గరికి వచ్చి నుదుటి మీద చెయ్యి వేసింది.

"యేం లేదండీ!" అంది లేచి కళ్ళు తుడుచుకుని.

"అమ్మాయి నువ్వేమనుకోనంటే వొక



టడుగుతాను. నేను దాచుకున్న డబ్బు అంతా కావాలమ్మా"

సుశీల అప్రతిభురాలైంది.

'మరి మన ప్రయాణమో..'

"ఒక్క సంవత్సరం రాలేనమ్మా! అల్లుడిగార్కి రెండు నెలలుగా జీతాలు రాలేదట యింట్లో ఖర్చులు, నా కూతురు పిల్లల ఖర్చులు అందుకని.. వచ్చే సంవత్సరం చూసుకుందాం తల్లీ" అంది బాధ నణచి పెట్టుకున్న స్వరంలో నిరాశగా

"మీరేం దాచకండి ఉదయం నేనంతా విన్నాను' అంది సుశీల. గోదావరమ్మ గారి నోట మాట రాలేదు "నీ మనస్సు యెక్కడ బాధపడుతుందో నని నిజం చెప్ప లేక పోయానమ్మా! యిప్పుడేమో ఈ ప్రయాణం కోసం దాచుకున్న డబ్బు విషయం అల్లుడికి చెపితే, అది తెమ్మనమని అంటూ దాన్ని కొడుతున్నాడు. మీకు నానా మాటలు అన్నందుకు నేను మీ దంపతులకు క్షమాపణ చెప్పుకుంటున్నాను!" అంది కన్నీళ్లు పెట్టుకుంటూ సుశీల రెండు చేతులూ పట్టుకొని.

"మమ్మల్ని యేమన్నా బాధపడనుండీ! మేం వాటిక తీలంగా ఫెరిగాం. కానీ మీ చిరకాలపు కోరిక .."

"యేం చేస్తాం తల్లీ! వృద్ధస్యావత్ చింతా సక్తః రాముడిదే ప్రసాదించాడు నాకు" అంటూ డబ్బు తీసుకుని వెళ్ళి పోయింది.

మంచిగంధం లాంటి మనసు గల మనిషి. వీధిలో అందరి కష్టసుఖాలు తన కష్టసుఖాలుగా భావించి సహాయపడే కరుణాత్మకమైన హృదయంగల మానవతా మూర్తి, ఆమె చిరకాల కోరిక తీరే సమయంలో యెలాంటి అవరోధం వచ్చిందో! యెలాగైనా అల్లుడికి నచ్చచెప్పి సుశీలా, చైతన్యలు యిద్దరూ అనుకున్న రోజున ఆమెను భద్రాచలం తీసికెళ్లామనే నిర్ణయానికి వచ్చారు ఆ రాత్రి.

* * *

అర్ధరాత్రి తలుపు కొడుతూంటే, సుశీల కళ్లు నులుము కుంటూ తలుపు తెరచింది. యెదురుగా గోదావరమ్మగారి కూతురు.

"మా అమ్మగారికి గుండె నొప్పి వచ్చింది. డాక్టరుగారు వచ్చారు. పరిస్థితి బాగులేదు. అర్జంటుగా యింజక్షన్లు కొనాలి. ఒక వంద రూపాయలుంటే యివ్వండి అప్పుగా." అంది గాద్గదికంగా.

"అరె! నిన్నటి వరకూ బాగానే వున్నారే" అంది అప్రయత్నంగా పెట్లో డబ్బు తీసి యిస్తూ.

ఆమె వెనకాతలే చైతన్యా, సుశీలా వెళ్లారు విద్యుద్దీపం వెలుగులో చిరిగిన బొంత మీద గోదావరమ్మగారు అచేతనంగా పడివుంది. ఆమె మూతి వంకరపోయింది

"యేమండీ యెలావుంది?" ఆమె నుదుటి మీద చైతన్య చెయ్యి వేసాడు.

సమానత్వం

పుట్టినప్పుడు వాడు మేడలో
నేను చెట్టు నీడలో
ఊరి బళ్ళో వాడు ముందు
నేను వెనుక
ఉద్యోగంలో వాడు పైన
నేను క్రింద
పోయింతర్వాత మాత్రం
వాడూ నేనూ ప్రక్క ప్రక్కనే.

— ఉపద్రష్ట సాయి

అంతవరకూ అచేతనంగా పడివున్న ఆమె కళ్లు తెరచింది. ఆమె మాట్లాడాలను కుంటోంది. చైతన్య, సుశీలల కన్నీరును చూసింది

"యెందుకర్రా, నామీద పెంచుకున్న మమతానుబంధాలు తెగిపోతున్నాయని బాధపడి కన్నీరు కారుస్తున్నారా?..." అన్నట్టుగా వుంది ఆమె చూపు.

"రామభద్రుడా! ఆమెను రక్షించు. ఆమెను నీ దివ్యచరణాల సందర్శన భాగ్యం కల్పించు. మనస్సులోనే సుశీల ప్రార్థించింది. గోదావరమ్మగారు యేదో మాట్లాడాలను కుంటోంది. ఆమె గుండె గొంతులో ... గొంతు గుండెలలో... రామ... రామ శబ్దం కొట్లాడుతోంది. కొన్ని క్షణాల తర్వాత అదీ మానేసింది. అంత వెలుగులోనూ చీకటి వ్యాపించింది

వెన్నలాంటి మనసు గల ఆ మానవ మూర్తి కరిగిపోయింది. గోదారి ఎం పోయింది. తెల్ల వారింది. ఆమె అం క్రియలకు నాలుగు వీధుల జనం వచ్చా చైతన్య శ్మశానం వరకూ కొడు కదిలాడు.

"ముందుకు ప్రయాణం వుం నాయనా. నా రాముడు అన్ని బాధలుతగ్గిం స్తాడు..." ఆమె ఆరోజు అన్న మాట అతని గుండెల్లో ప్రతిధ్వనిస్తున్నా నిజమే ఆమెకు యింకేం బాధలు లే భవబంధాల నుండి విముక్తురాలైంది.

* * *

చైత్ర శుద్ధ నవమి, ముందు రో రాత్రికి చైతన్య, సుశీలా భద్రాచల చేరుకున్నారు. రైల్లో గోదావరమ్మగా తలపులూ, పాటలూ యిద్దరినీ ము ముట్టాయి. సుశీలకు మాత్రం భర్త హఠాత్ప్రయాణం ఆశ్చర్యమే కలిగించింది అయినా యేమీ అడగలేదు. ముందురో సుశీల మెడలోవున్న బంగారు పుస్తెలతాడ అడిగి తనఖా పెట్టి డబ్బు తెచ్చాడు చైతన్య

తెల్లవారింది సుశీలా, చైతన్య లిద్దరూ గౌతమీ నదీ తీరం చేరుకున్నారు. స్నానం చేసారిద్దరూ. చైతన్య ఒడ్డుకు వెళ్ళి జిప్ బేగ్‌లో వాసిన కట్టిన మృణ్మయ పాత్రవ తెరచి, అందులోని అస్తికల్ని, చితాభస్మాన్ని కన్నీటితోనే గౌతమీ నదిలో కలిపాడు...

శ్రీరామ సీత గాగ, నిజసేవక
బృందము, వీరవైష్ణవా
చార జనంబు గాగ, విరజానది
గౌతమిగా, వికుంఠము
న్నారయ, భద్రశైల
శిఖరాగ్రము గాగ వసించు చేతనో
ద్ధారకుడైన విష్ణుడవు
దాశరథీ కరుణా పయోనిధీ!

గోదావరమ్మగారి కిష్టమైన పద్యం- గౌతమీ నదీ జలాలపై ప్రయాణిస్తూ కరుగుతున్న చితాభస్మం నుండి వినిపిస్తున్న ట్లుగా అనుభూతి పొందారా దంపతులు.

"బ్రతికి వుండగా మీ కోర్కె తీర్చలేక పోయాం. తల్లీ మీ ఆత్మకు ఉత్తమగతుల ప్రసాదించమని ఆ రామ భద్రుడితో మొర పెట్టుకుంటాం" అంటూ అనుబంధ బంధితులైన సుశీల, చైతన్య లిద్దరూ భక్తితో నమస్కరించారు.

ధర్మపథం

కర్మత్రయం

మన ధర్మశాస్త్రాలూ, పురాణాలూ ఆయా వర్ణాలకు తగిన కర్మలు కొన్ని నిర్ణయించాయి అవి కొన్ని నిత్యకర్మలు. కొన్ని నైమిత్తిక కర్మలున్నూ. అందరూ ఈ ద్వివిధకర్మలనే పేర్కొంటారు. కాని ఆ కర్మలు మూడు విధాలుగా ఉంటున్నవి అవి — నిత్య కర్మలు, నైమిత్తిక కర్మలు, నిత్యనైమిత్తిక కర్మలును. ఈ మూడున్నూ గృహస్థుడు ఆచరించ వలసినవి —

'నిత్యం నైమిత్తికం చైవ
నిత్య నైమిత్తికం తథా,
గృహస్థస్య త్రిధా కర్మ.

అని చెప్ప బడి ఉన్నది. ఈ మూడు విధాలైన కర్మలూ గృహస్థుడు తప్పకుండా ఆచరించవలసినవి. ఏవి నిత్యాలో, ఏవి నైమిత్తికాలో, ఏవి నిత్యనైమిత్తికాలో వివరించబడి ఉంది. ఆ వివరణ ఇది —

'పంచయజ్ఞాత్మకం నిత్యం
యదేతత్ కథితం తవ,
నైమిత్తికం తథా చాన్యత్
పుత్రజన్మ క్రియాదికమ్,
నిత్యనైమిత్తికం జ్ఞేయం
పర్వశ్రాద్ధాది పండితైః''.

ఐదు యజ్ఞాలూ నిత్యకర్మలనీ, జాతకర్మ, నామకరణాదులు నైమిత్తిక కర్మలనీ, ఆయా పర్వాలలో చెయ్య వలసిన శ్రాద్ధాదులు మొదలైనవి నిత్యనైమిత్తికాలనీ పై శ్లోకముల అభిప్రాయం.

నిత్య కర్మలు ప్రతి నిత్యమూ చెయ్య వలసినవి. పంచ యజ్ఞాలవేవి నిజానికి యజ్ఞాలు కావు. పూజలు, మర్యాదలున్నూ. దేవయజ్ఞం దేవతలను పూజించడం. పితృయజ్ఞం పితృతర్పణం. మనుష్యయజ్ఞం అతిథిపూజ. ఋషియజ్ఞం వేదాధ్యయనం. భూతయజ్ఞం పక్షులకూ క్రిమికీటాదులకూ వేసేబలి అన్నం. ఇవన్నీ జరపడం అంత కష్టంకాదు. చాలామంది ప్రాచీన పద్ధతికి చెందినవారు వీటిని జరుపు తున్నారు ఇప్పటికీన్నీ.

నిమిత్తాన్ని — కారణాన్ని అనుసరించి వచ్చినవి నైమిత్తికాలు. జాతకర్మ, నామకరణం, ఉపనయనం, వివాహం, తత్సంస్కారాదులు మున్నగునవి అదికాక, నైమిత్తికాలు. నిత్య కర్మలు అందరికి నియమిత కాలంలోనే జరగవలసి వున్నది. కాని, నైమిత్తికాలు వ్యక్తులకు సంబంధించి ఉండడంవల్ల — అవి జరపవలసిన కాలాలు మారుతూ ఉంటాయి. పుట్టుక, వివాహం మొదలైనవి అన్ని కుటుంబాలలోనూ ఒక్కసారి జరుగవు గదా!

ఇక — నిత్యనైమిత్తికాలకు కాలనియమం ఉన్నది. పర్వములు, వినాయకచతుర్థి, కృష్ణజయంతి, సంక్రాంతి మొదలైనవి నియమితకాలాన్ని బట్టి ఉంటాయి. ఒక నిమిత్తాన్నిబట్టి వచ్చినందున వీటిలో నైమిత్తికత్వం ఉన్నది. నిత్య కర్మలకువలెనే కాలనియమం ఉన్నందున — నిత్యమూ ఇవి జరగక పోయినా — నిత్యత్వమూ ఉన్నది. ఈ కారణం వల్లనే యివి నిత్యనైమిత్తికాలయినవి.

ఈ మూడు రకాల కర్మలనూ గృహస్థులు ఆచరించాలని మన ప్రాచీనులు ఏర్పరచిన విధి. ఈ విధిని పాటించిన వారు మనలో చాలా మంది ఉన్నారు.

—బులుసు వేంకట రమణయ్య

(గత సంచిక తరువాయి)


తల్లీ! నీవూ నాకుమార్తె వేనే అమ్మా! నీ తల్లి నేనూ దశార్ణరాజ పుత్రికలము. ఆమె విదర్భేశ్వరునకు భార్యయైనది. నేను ఈ వీరబాహునకు భార్యనైతిని
రాజమాత అత్యంతానురాగముతో దమయంతిని ఆదరించి ఒక శుభముహూర్తమున సువర్ణమయమైన రథంబుపై విదర్భకు పంపినది. . . . .
2-97 311
ఒకనాడు భీమసేన మహారాజు నియోగమున నలుని వెదకులుకు వెళ్ళు బ్రాహ్మణులతో దమయంతి
విప్రోత్తములారా! మీరు దేశదేశముల తిరుగుచు అన్ని రాజసభలయందునను నేను చెప్పిన ఈ మాటలు పల్కండి.
సత్యనిత్యుండవు సతినిల్లు వంచించి దానివస్త్రార్థము దునిగి నీకు బరిధానము చేసి పోడియె పోవంగ.. నీకిట్టి నిర్దయ బుద్ధి చేకొనదగునె అట్టి సాధ్వికి గరుణా ప్రసన్నుడవగుము ... ఈ మాటలు విని మీకు సమాధానమిచ్చిన వానికి నన్నెరిగించి ఇచ్చటకు తోడ్కొనిరండు.
2-98 312
బ్రాహ్మణులు దమయంతి చెప్పిన మాటలు పలుకుచు దేశదేశముల తిరుగసాగిరి
పర్ణాదుండను బ్రాహ్మణుడు తిరిగివచ్చి......
అమ్మా! ఎన్నిదేశములు తిరిగినా మీరు చెప్పిన మాటలకు సమాధానము చెప్పినవారులేరు.. కాని.
అయోధ్యానగరమున ఋతుపర్ణుని మందిరమున వంటవాడు, కురుచ చేతులవాడు బహుకురూపి బాహుకుడను వెలవెల నగుచువచ్చి "భర్తయందు దోషమున్నను అది తెలిసి నిండు మనస్సుతో సహింపగలిగిన భార్య పరలోకము నందైనను ధర్మరతిని పొందును" అని మారు మాటాడక మరలి వెళ్ళిపోయెను
జనకా! నాపతి తప్ప ఒరులు సమాధానమెందుకిచ్చెదరు.. ఇంకనూ సమర్థుడైన భూసురోత్తముని ఋతుపర్ణుని యొద్దకంపిన ఆ బాహుకుని విషయము వివరముగా తెలియును ......
తల్లీ! నిన్ను కనుగొన్న సుదేవునే పంపెదము
2-99 313
అమ్మా! దమయంతీ! నన్ను రావించిన కారణము ఏమిటి?
భూసురోత్తమా! నా పలుకులకు ప్రతివచనము అయోధ్యాధీశుని మందిరముననున్న బాహుకుడను వంటవాని నుండి వచ్చినది.. అతడు బహుకురూపియట... అంతా మాయగానుంది స్వామీ.
మీరు మేధావులు అన్నియు గ్రహింపగల సమర్థులు
మా తండ్రిగారితో సంప్రదించి వెళ్ళి ఋతుపర్ణుని మందిరములోనున్న ఆ బాహుకుని ఆరాతీసి, సందేహముగానుంటే ఎలాగైనా వానిని ఇక్కడకు తోడ్కొనిరండి.
సుదేవుడు భీమసేనుని ఆదేశానుసారము అతిశీఘ్రగతిని ప్రయాణము చేసి అయోధ్యానగరమునకు వచ్చెను
2-100 314
ఇంకా వుంది

జీవిత మాధుర్యం



సీరియల్

యర్రగుంట్ల వరలక్ష్మీదేవి

వినోదమూర్తి ఒళ్ళు జలదరించింది ఒక్కసారి వణకిపోయేడు. తను రావడం మరొక క్షణం ఆలస్యమయ్యుంటే ఎంత ఘోరం జరిగిపోను. ఎంత చక్కని, గౌరవనీయమైన కుటుంబం సర్వనాశనమైపోను ఇంత విశాల విశ్వంలో వీళ్ళను ఆదుకునే మనుష్యులే లేకుండాపోయేరా. వీళ్ళకు మరే ఆధారం, ఆసరా లేకుండా భగవంతుడు, మానవుడు కలసి చేసారా! ఎంతటి దుర్గతి! అమాయకులైన ఈ పిల్లలు నిన్నటి రాత్రి తండ్రి నిస్పృహ, నిరాశలవల్ల నాశనమైపోయుందురే ఎంతటి విపత్తు! నిజంగా తనని భగవంతుడే పంపించేడు లేకుంటే ఎప్పుడూ పాడనని మోటారుసైకిలు ఈ దరిదాపుల్లో పాడవడమేమిటి ముఖ్యంగా తనలాంటివాడ్ని ఈ ఇంటికి చేర్చడంలో ప్రకృతి ఆదేశం ఏదో ఉంది భగవంతుడు తనని దేనికైతే నిర్దేశించేడో ఆ పని తను చేసితీరాలి తోటి మానవుడుగా తను ఈ కుటుంబాన్ని బ్రతికించలేకపోతే తన జీవితానికి అర్థమే ఉండదు -ఇలా వినోదమూర్తి తలపోసేడు

"బాబూ గోపీ - ఎంతటి ప్రమాదం తప్పింది! మీకు కావల్సిన సహాయం చేస్తాను ఈనాటినుండి మనిద్దరం స్నేహితులమనుకో. నేను మీ కుటుంబానికి సహాయం చెయ్యాలంటే నువ్వు నాకెంతో సహాయం చెయ్యా' - అలా చేస్తావా?"

"అంటే మేము మరి చనిపోనక్కరలేదండీ? మామూలుగా బ్రతకొచ్చండీ? నేను మళ్ళీ స్కూలుకు పోవచ్చునాండీ? అయితే చెప్పండి నేనేంచెయ్యాలో"

'మీరెవ్వరూ ఈనాటినుండి చచ్చిపోదామన్న ఆలోచనే పెట్టుకోకూడదు పైగా ఎవ్వరైనా అట్లాంటి ఆలోచన పెట్టుకుంటే నాతో నువ్వు రహస్యంగా ఇంట్లో మీ నాన్నవాళ్ళు ఏమి ప్లాను వేస్తుంది నాకు చెప్పేస్తుండాలి. వాళ్ళెవరూ చావకుండా చూసే బాధ్యత నీమీదా నామీదా ఉంది తెలుసా? పైగా నేను మీ ఇంటినుండి వెళ్ళిపోతా నన్నప్పుడు లేక మీవాళ్ళు నన్ను వెళ్ళిపొమ్మన్నప్పుడు 'మరి రెండు రోజులాగండి' అని నన్ను నువ్వు అడుగుతుండాలి తెల్సిందా?"

"అలాగేసార్ - ఇవాళనుండి మీరు నాకు పెదరుగా భావిస్తా"

"వెరీగుడ్! ఇదంతా మనమధ్య చాల రహస్యంగా వుంచాలి ఇంట్లో ఏమి జరుగుతున్నది ఎప్పటికప్పుడు నాకు నువ్వు తెలియజేస్తుండాలి - ఏం?"

"అలాగేసార్ ఈ గోపీ సంగతి మీకే

(గత సంచిక తరువాయి)

తరువాత తెలుస్తుంది."

"గుడ్ - గోపీ పద ఇంటికిపోదాం, ఆలస్యం చేస్తే అనుమానిస్తారు."

వినోదమూర్తి ఆ మోటారుసైకిలును త్రోసుకుంటు ఇంటివైపుకు బయలుదేరేడు.

ఇంటికి చేరేసరికి ఇంటివద్ద ఏదో ఘర్షణ జరుగుతూంది పాలవాడు, కిరాణా కొట్టువాడు కేకలు వేస్తున్నారు.

"ఏమిటండీ భూషణంగారూ ఈ ప్రొద్దున్న ఎనిమిది గంటలకు వస్తే మా బాకీ అణాపైసలతో తీర్చేస్తానన్నారు. ఏదీ - మళ్ళీ ఆ పాత పాటే పాడుతున్నారు. డబ్బు వేళకు రాలేదని, ఎన్నాళ్ళిలా దాటవేస్తారు చెప్పండి? మీరు మర్యాదస్తులు గనుక అయిదు వందలవరకు అరువిచ్చేను. లేకపోతే ఇవ్వకపోయుందును - గాని మూడు నెలలైంది ఏదో నెపంమీద మీ ఇంటిచుట్టు తిప్పుతున్నారు మీకు భావ్యంగా వుందా - చెప్పండి? అసలు మీరిప్పుడు డబ్బివ్వకపోతే నేను మీ గుమ్మందాటి వెళ్ళేదిలేదు - అంతే!" అని మొండికెల్తి ఆ కిరాణాకొట్టు ఆసామి నర్సయ్య, హాలులోని కుర్చీలాగి కూర్చున్నాడు

"అయ్యా! నా పాల బాకీ నూటఏభై ఇవాళియ్యకపోతే నానూ ఊరుకునేదిలేదు ఇయాళ మీ పరువూ, నా పరువూ పోవచ్చిందే ఎనిమిది గంటలకు రమ్మన్నారు - అలా వస్తే డబ్బు రావల్సింది రాలేదంటున్నారు ఎన్నాళ్ళిలా నా బాకీ ఎగేస్తారు చెప్పండి? ఇయాళ నా డబ్బు ఇయ్యకపోతే నానూ కదిలేదిలేదు", అని పాలవాడు ద్వారం దగ్గరగా గోడకు జేరగిలబడి కూర్చున్నాడు

"అదికాదయ్యా! నిన్న రాత్రే నాకు డబ్బు అందవల్సింది, గాని గాలివానవల్ల అందవల్సింది అందలేదు. రేపీపాటికి రండి మీ డబ్బు మీకిచ్చేస్తా", అని భూషణం ప్రాధేయపడుతున్నాడు. సిగ్గుతో కుంచించుకుపోయి భార్య, పిల్లలు హాలులో అలా నిల్చుండిపోయేరు

"ఏంటయ్యా ఇస్తావు - ఇన్ని నెలలు ఇయ్యలేకపోయేవుగాని రేపిస్తావా? అన్నీ అబద్ధాలు పెద్దమనిషివైతే ఇయాళే డబ్బు ఇయ్యి", అని పాల రంగయ్య బిగుసుకుపోయేడు.

జరిగిన కథ - 1 : బ్రతికి చెడ్డ భూషణం కుటుంబం చేసుకోబోయిన ఆత్మహత్యా ప్రయత్నం వినోదమూర్తి రాకవల్ల విఫలమవుతుంది

ఇంతలో ద్వారంవద్ద నవ్వుతూ నించున్న వినోదమూర్తిని భూషణం చూసేడు ఈ యువకుడు రాకపోతే ఈనాడు వాళ్ళ దుర్భాషలు వినవల్సిన అగత్యం ఉండకపోను, అనుకొని భూషణం కాస్త విరాకుగా చూసేడు

వినోద్ నవ్వుతూ హాలులోకి వెళ్ళి - "భూషణం మామయ్యా! క్షమించాలి నేను రావడం ఆలస్యమైపోయింది రాత్రే వద్దామనుకున్నాను గాని ఆ వానవల్ల రాలేకపోయేను. మా అమ్మ మీకివ్వమన్న ఈ వెయ్యి రూపాయలు ఇచ్చిరమ్మంది - ఇవిగో", అని జేబులోనుండి పర్సు తీసి దానినుండి పది నూరు రూపాయల నోట్లను తీసి భూషణంగారికి అందించబోయేడు

భూషణం, అతనితోబాటు అతని భార్య పిల్లలు ఆశ్చర్యంగా వినోద్‌ని చూస్తున్నారు. డబ్బును చూడగానే నర్సయ్య, రంగయ్య కూర్చున్నవాళ్ళు లేచి మర్యాదగా చేతులు కట్టుకుని నించున్నారు భూషణం వాళ్ళలో వచ్చిన మార్పును గమనించేడు వినోద్ ఎందుకిలా ప్రవర్తిస్తున్నదీ భూషణంకు అంతుచిక్కడంలేదు పుచ్చుకోవడమా వద్దా అన్న మీమాంసలో పడిపోయేడు

"అదేమిటి మామయ్యా అలాచూస్తారు! ఆలస్యంగా వచ్చానని కోపంవచ్చిందా? నన్నేం చెయ్యమన్నారు చెప్పండి, ఆ పాడు వాన వేళకు వచ్చిపడిందే వాళ్ళ మాటలకేంలెండి - వర్షం నోటి దురుసుతనం - తీసుకోండి," అని భూషణం చేతిలో ఆ నోట్లను పెట్టేసి బైట వున్న మోటారుసైకిలు వద్దకు పోయేడు.

భూషణం నిద్ర నుండి మేల్కొన్నవాడికి మల్లే కదలి భార్యవైపు, పిల్లలవైపు చూచి కిరాణాకొట్టు నర్సయ్యకు అయిదువందలు, పాల రంగయ్య వద్ద చిల్లరనోట్లు ఏభై రూపాయలవి తీసుకుని రెండు వందరూపాయల నోట్లను ఇచ్చేసేడు.

"బాబూ! క్షమించండి మీ మాటను నమ్మకపోయినందుకు పాడు వాన రాకపోతే ఈ డబ్బు మీకు రాత్రే అందుండును మేమేదో తొందరపడి అనేసేం - క్షమించండి భూషణం బాబూ! మీరు గత వారం పంపిన సరుకుల చీటీ నాదగ్గరే వుంది అరబస్తా బియ్యం, మిగతా సరుకులు యిప్పుడే రిక్షాలో మా పని కుర్రాడినిచ్చి పంపిద్దునా - డబ్బు ఒచ్చేనెల ఇద్దురుగాని తొందరేంలేదు"

భూషణం ప్రతిమలా వుండిపోయేడు జవాబు చెప్పలేదు చిన్నపిల్లలిద్దరు తల్లివైపు

ఆశతో చూసేరు. విశాలాక్షికి ముఖ్యంగా ఇంట్లోని అతిథి జ్ఞాపకానికి వచ్చేడు. ఆమె కదలి ముందుకు వచ్చి —

''ఆ సామాన్లతోబాటు రెండు కేజీల నూనె, అరకేజీ నెయ్యి, రెండు శాండల్ సబ్బులు పంపించు ఎర్రయ్యా — త్వరగా పంపు.''

''అలాగేనమ్మా — వెళ్ళొస్తా బాబూ,'' అని ఎర్రయ్య వెళ్ళిపోయేడు.

''అమ్మగారూ! ఏదో చదువులేనివోణ్ని తొందరపడి మాటనేసేను కోపగించుకోకండి ఏదీ గిన్నె తీసుకునిరండి చిక్కని పాలు ఒక లీటరున్నాయి పోస్తాను,'' అని ప్రాధేయపడ్డాడు.

విశాలాక్షి సూచించగా వనజ ఇంట్లోకి వెళ్ళి గిన్నె తీసుకునివచ్చి లీటరు పాలు పుచ్చుకుంది. రంగయ్య వెళ్ళిపోయేడు. భూషణం మిగిలిన ఆ మూడువందల ఏభై రూపాయల నోట్లను పట్టుకుని అలా కుర్చీలో కూలబడిపోయి, ఎప్పుడూ ఏడవనివాడు వెక్కివెక్కి ఏడవడం మొదలెట్టేడు. విశాలాక్షి, పిల్లలు గాభరాపడిపోయి చుట్టూ మూగేరు.

''మనకెవ్వరికీ బ్రతుకుమీద కాంక్ష చావలేదు— కాని మన్ని మనం చంపుకుందుకు ప్రయత్నించేం నీకు భర్తగా, నా పిల్లలకు తండ్రిగా నేను కర్తవ్యాన్ని సరిగా నిర్వర్తించలేకపోయేను. దేముణ్ని నా దౌర్భాగ్యానికి కారణమని దూషించేనుకూడ. ఈ అప్పులవాళ్ళ ఇలా ఈపూట వచ్చి నా మిగిలిన కాస్త పరువును తీస్తారనే భయంతో నిన్న ఆ అఘాయిత్యానికి పూనుకున్నాను ... గాని - కాని ఆ భగవంతుడే వినోద్‌లో ప్రవేశించి ఇతణ్ని మనింటికి పంపినట్లున్నాడు. ఇంత డబ్బును చూచి మనం యెన్నాళ్ళయింది! ఒకరి ఋణం తీర్చి ఈ అబ్బాయి ఋణంలో పడిపోయేం. నన్ను తన కన్నతల్లికి అన్నయ్యనుచేసి ఈ డబ్బును యిచ్చేసి ఏ చలనములేకుండా మళ్ళీ తన మోటారుసైకిలు దగ్గరకు పోయేడు. ఏమిటీ వింత! ఎవడితడు? నేనిప్పుడేం చెయ్యాలి — మిమ్మల్ని ఏంచెయ్యాలి? హే భగవాన్! నన్ను కటాక్షించు, నాకో దారి చూపించు. నాకోసంకాదు, నా భార్యకోసం, నా పిల్లలకోసం నాకో దారి చూపించు!''

''ఏమిటండీ చిన్నపిల్లల్లా ఆ ఏడుపు — లేవండి. మన గోపీ అన్నట్లు దేముడే మనింటికి వచ్చేడు — లేకపోతే ఆ అబ్బాయికి మనమీద ఇంత మమత ఎందుకు చెప్పండి. ఎలా జరగాలో అలా జరుగుతుంది లేవండి; ఆ అబ్బాయి వచ్చే సమయమైంది, చూస్తే బాగుండదు. ఆ అబ్బాయినే అడుగుదాం ఈ వెయ్యిరూపాయల్ని యెలా తీర్చడమో. అతడి ఋణం మనం వుంచుకోవద్దు.''

భూషణం మెల్లగా లేచి తన గదిలోకి, భార్య సహాయంతో, వెళ్ళేడు. సుకుమార్ వినోద్‌కి సహాయం చెయ్యడానికి తోటలోకి వెళ్ళేడు ఆడపిల్లలు ఇంటి పనులు చేసుకోడానికి లోనికి పోయేరు ఓ అరగంట గడిచేసరికి రిక్షాలో బియ్యం పప్పులు, నూనె, నెయ్యి వగైరా సామాన్లు తీసుకుని కిరాణాకొట్టు కుర్రాడు వచ్చి సరకు అన్నిటిని హాలులో పెట్టించి, ధరలు వేసిన కాగితాన్ని విశాలాక్షిగారి చేతిలో వుంచి వెళ్ళిపోయేడు ఆ సరకులన్నిటిని చూసేసరికి విశాలాక్షికి ఏనుగంత బలం వచ్చింది లోపలనించి వచ్చిన పిల్లల సహాయంతో ఆ సామాన్లని వంటింట్లోకి చేర్చి ఈనాడైనా కడుపునిండా భోజనం పిల్లలకు, భర్తకు ముఖ్యంగా వచ్చిన అతిథికి పెడ్దామనే ఉద్దేశంతో పొయ్యి ముట్టించింది

మోటారుసైకిలు బాగవలేదు ఏవో సామాన్లు ముఖ్యంగా కొత్త బేటరి అవసరమయ్యేయి వాటిని లిస్టుగా వ్రాసుకుని, మోటారుసైకిలు ప్రక్కనున్న పెట్టెలోని సామాన్లను తీసుకుని వినోదమూర్తి మేడమీద నున్న తన గదిలోకి చేరేడు ఈలోగా శిష్యుడు గోపీనాథ్ ఓ కప్పు వేడి కాఫీ తీసుకునివచ్చేడు.

''గోపీ ఏమిటి విశేషాలు?''

''అమ్మ మిమ్మల్ని దేవుడిలాంటివాడు అంటూందండి. అక్కయ్య, అదే మా లావణ్య అక్కయ్య మాత్రం నమ్మటంలేదండి. పైగా అంటుంది — 'ఎవరి మనసులో ఏ ఉద్దేశమున్నది అంతత్వరగా తెలియదు. కొన్నాళ్ళకే నిజస్వరూపం బైటపడుతుంది ఏ ప్రతిఫలం కోరకుండా వెయ్యిరూపాయల్ని ముక్కూ ముఖం తెలియని వాళ్ళకు ఎవరైనా యిస్తారా. ఇందులో ఏదో రహస్యముంది' అంటుందండి. నాకు చాల కోపం వచ్చింది. మా అమ్మ కూడా అలాగే కోపగించిందండి — 'అలా అనకే ఆ అబ్బాయి వింటే బాధపడతాడు. ముఖం చూస్తే తెలియడంలేదూ— మంచివాడని! మనస్సుకు దర్పణమే ముఖం!' అందండి — అంటే ఏమిటండీ?''

''ఆ! మరేమిలేదు — అద్దంలో మన రూపం అగుపిస్తుందా, అలాగే మనిషి ముఖంలో మనస్సులోని మంచితనం, చెడుతనం తెలుస్తాయని మీ అమ్మగారి ఉద్దేశం సరేగాని మీ నాన్నగారు ఏమంటున్నారు?''

''నాన్నగారు ఏమీ అనడంలేదండి. ఏదో ఆలోచిస్తూ గదిలో కూర్చున్నారండి. అమ్మ బజారునుండి సరకుల్ని తెప్పించి వంట చేస్తూందండి. మా వనజ అక్కకి మీరంటే ఎంతో గౌరవం. మా అన్నయ్య ఏమీ మాట్లాడకుండా కాలుగాలిన పిల్లిలా ఇల్లంతా తిరుగుతున్నాడండి.''



జీవిత మాధుర్యం

"సరే పద క్రింద హాలులోనికి వెళ్దాం."

ఇద్దరు క్రింద హాలులోనికి వచ్చేరు ఆసరికి సుకుమార్, భూషణం ఏదో మాట్లాడుతూ వినోద్‌ని చూసి ఆగిపోయేరు.

"భూషణంగారు! నన్ను దయచేసి ఈరోజు మీ ఇంట్లో ఆతిథ్యం తీసుకోనివ్వాలి. మధ్యాహ్నం నేను ఊరులోకి వెళ్ళి మోటారుసైకిలుకి కావల్సిన సామాన్లను, బేటరీని కొనుక్కునివచ్చి రేపు ఉదయం వెళ్ళిపోతాను – ఏమంటారు ?"

"అదేం మాట బాబూ తప్పక వుండు. ఈ ఒక్కరోజేకాదు. కావల్సినన్నాళ్ళుండు. నాకు అభ్యంతరంలేదు."

"చాల థాంక్సండీ. భూషణంగారూ ఈ ఇంటి చుట్టూ వున్న తోటంతా మీదేనాండీ ?"

"అవును నాదేగాని అదిప్పుడు తోటకాదు ఓ అరణ్యం"

"మీరు అనుమతిస్తే ఓసారి అంతా చూసి వస్తాను."

"అదెంతభాగ్యం బాబూ! అలాగే చూసిరా."

"సుకుమార్‌గారూ! నాతో వస్తారా, ఓసారి అలా తోటంతా చూసివద్దాం."

"సరే పదండి."

సుకుమార్, గోపీ వెంట రాగా వినోదమూర్తి తోటంతా తిరిగేడు. ఇంటి చుట్టూ స్థలముంది ఎక్కువభాగం ఇంటిముందుంది. తోటంతా కలిసి మూడు ఎకరాలుంటుంది. ఇంటికీ గేటుకీ కలుపుతూ చిన్న బాటుంది ఆ బాటకు ఇరువైపులా తోట భాగముంది ఎడమవైపు తోట భాగం మధ్యన ఓ పెద్ద బావి వుంది నూతిలో నీరు బాగా పైకే వుంది వినోదమూర్తి ఆ బావిలోని నీటిని చేదతో తీయించి కాస్త త్రాగి చూసేడు. నీరు తియ్యగానే వుంది. గేటు ముందర నుంచి ఊరిలోనికి పోవడానికి రోడ్డు వుంది. తోటంతా పెద్ద పెద్ద చెట్లతో గుబురుగానే వుంది. సుకుమార్ అన్నీ వివరంగా చెప్పేడు

"వినోదమూర్తిగారూ! ఒకప్పుడు ఈ తోట చుట్టూ అయిదడుగుల ఎత్తు ప్రహారీగోడ వుండేది. అన్నిరకాల ఫలవృక్షాలుండేవి మా తాతగారి తండ్రి తోట వెనుక ఈ మేడను కట్టించేరు. మా తాతగారు ఈ తోటను చాలా బాగా పెంచేరు తరువాత మెల్లగా ఈ తోట సరైన పోషణలేక పాడయిపోయింది. చుట్టూ వున్న గోడ పడిపోయింది. మా నాన్నగారు కంచె వేయించారు నా చిన్నప్పుడు; కాని గాలివానలకు ఆ కంచె పడిపోయింది. పశువులు నిరాటంకంగా తిరిగి తోటను మరింత పాడుచేసేయి."

"సుకుమార్! నాకో ఆలోచన తడుతోంది. ఈరోజుల్లో పండ్ల ధరకన్న కూరగాయల ధర బాగుంది అన్నట్లు నేను చెప్పడం మరచిపోయేను– నేనో పక్కా వ్యాపారిని. దేనినైనా వ్యాపార దృష్టితోనే చూస్తాను ఈ ఉద్యోగాలకన్నా వ్యాపారం చేసుకుని నా కాళ్ళమీద నేను నిలవడానికే ప్రయత్నిస్తాను"

"వ్యాపారమా! మా నాన్నగారు వ్యాపారము చేసి ఏమీ లాభాలు గడించలేదు, సరికదా నష్టాల పాలయ్యేరు. మీరూ వ్యాపారమంటున్నారు; మీకింకా మంచి అనుభవం లేనట్టుంది"

"అది నిజమేగాని నేను ఇంతవరకూ విజయాన్నే సాధించాను. అందుకే నేను చేసే పనులలో నాకు నమ్మకం జాస్తి చూడండి నూతి చుట్టూ ఉన్న ఈ తోట భాగంలో ఎండిపోయున్న ఈ పది చెట్లను కొట్టేసి ఈ స్థలంమీద ఎండ కాసేటట్లు చేసి కూరగాయలు పండిస్తే చాల మంచి లాభాలు వస్తాయి. నా మాట నమ్మండి ఈ పనిలో మీ సహాయం నాకు కావాలి."

"సరే మీ ఇష్టం – అలాగే కానివ్వండి."

"పదండి – అదిగో మీ అమ్మగారు మనకోసం చూస్తున్నట్లున్నారు"

వీరు హాలులోనికి వచ్చేసరికి విశాలాక్షి, లావణ్య టేబిలుమీద కంచాలలో అన్నీ అమర్చి భోజనం పెడుతున్నారు. విశాలాక్షి ఆదరంగా పిలిచింది.

"బాబూ! అలా వచ్చి కూర్చో ఇవాళ వంట కాస్త ఆలస్యమైంది."

"ఫరవాలేదండీ. నేను దేశాలు తిరిగేవాణ్ని. ఎప్పుడు వీలుచిక్కితే అప్పుడు తింటాగాని ఓ వేళన్నది నాకు లేదు ఇప్పుడు పన్నెండైనా కాలేదు – కాని నిజం చెప్పాలంటే నాకు ఆకలిగానే ఉందిలెండి."

అందరు చిన్నగా నవ్వుకున్నారు. టేబిలుకి ఒక కొసను భూషణం, మరొక కొసను వినోదమూర్తి కూర్చున్నారు కుడివేపున ఆడపిల్ల లిద్దరు, ఎడంవైపున మొగపిల్లలిద్దరు కూర్చున్నారు.

"అమ్మగారూ! మీరు కూర్చోండి. మీరు కూర్చుంటే అందరం కలసి ఒక్కసారిగా భోజనం చేస్తే అతిథినైన నాకు ఆనందంగా ఉంటుంది"

"అవునే అమ్మా నువ్వూ కూర్చోవే," అని లావణ్య తల్లిని కోరింది అందరికి తెల్సు తల్లి తమతోబాటు నిన్నను రోజంతా ఏమీ తినలేదని విశాలాక్షికి బాధగానే ఉంది "సరే" అని ఆమె వచ్చి వనజ ప్రక్కన కూర్చుంది, టేబిలుమీదున్న మరో కంచాన్ని తీసుకుని.

"అబ్బాయ్! మరి కాస్త కూర వేయించుకో."

"అమ్మగారూ! మీరు వంట బ్రహ్మాండంగా చేసేరు. నేను ఇల్లు వదలిపెట్టేక మళ్ళీ ఇంత చక్కని భోజనం చెయ్యలేదంటే నమ్మండి. మీరు మా అమ్మగార్ని జ్ఞప్తికి తెస్తున్నారు."

విశాలాక్షికి ఎందుకో కళ్ళలో నీరు చిమ్మింది ఈ చేతులు గత రాత్రి నిర్జీవమైపోనుకదా! హృదయంలోని ఈ మమత, అనురాగం అగ్నిలో ఈపాటికి బూడిదైపోనుకదా! తలచుకుంటేనే ఆమె ఒళ్ళు గగుర్పాటు చెందుతూంది.

"బాబూ! నన్ను అమ్మగారు అనే బదులు – ప్రొద్దున్న మావారిని ఆప్యాయంగా 'మామయ్యా' అని పిలచేవే అలా నన్నూ ఆదరంగా 'అత్తయ్యా' అని పిలవరాదూ సంతోషిస్తా."

వినోద్ మొదటిసారిగ సిగ్గుపడిపోయేడు. అందరు తనవంకే చూస్తున్నారు. అతడు లావణ్య ముఖంలోకి మమతతో చూసి, మళ్ళీ తల వంచుకుని –

"అలాగే అత్తయ్యా!"

విశాలాక్షి తృప్తిగా నిట్టూర్చింది మిగతా వారు కాస్త ఆశ్చర్యంగా ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

అందరి భోజనాలు అయిపోయాయి.

3

"అబ్బాయి వినోద్! నువ్వు ప్రొద్దున్న నాకు వెయ్యి రూపాయలిచ్చేవుకదా, నేను ఆ డబ్బును ఎట్లా తీర్చగలను – చెప్పు ? ఈ మేడ, ఈ తోట చూసి నా దగ్గర ఎక్కడో డబ్బు మూలుగుతున్న దనుకున్నావుగాని..." భూషణం మాట పూర్తి చెయ్యకుండానే వినోద్ అందుకుని "కరక్టుగా చెప్పేరు. నేను మీ తోటను చూసే ఆ వెయ్యి రూపాయలు అప్పుగా ఇచ్చేను. చూడండి భూషణం గారూ నేను ఏ పని చేసినా వ్యాపారదృష్టితోనే చేస్తాను. వ్యాపారి ప్రతిఫలం కోరకుండా ఏ పని చెయ్యడుకదా!" ఈ మాటన్న వినోదమూర్తి చిరునవ్వుతో లావణ్య ముఖంలోకి చూస్తూ అన్నాడు లావణ్య ఆ పరిహాసపూర్వకమైన చూపుకు తల దించుకుంది. అందరి భోజనాలయి పోయేక హాలులో వేరేగా కుర్చీలు లేనందున అందరూ ఆ డైనింగు టేబిలువద్దే కూర్చున్నారు.

"అంటే ?" భూషణం ఆశ్చర్యపోయేడు.

"ఏమీలేదు ఇందాక నాకో ఆలోచన తట్టింది. ఇంత పెద్ద తోట స్థలముందికదా, ఇక్కడ మంచి కూరగాయలు కాయిస్తే చాల బాగుంటుందని. ఈ తోటలో మంచినీటి బావి ఉండడం ఓ అదృష్టం నా ఉద్దేశమేమంటే మీరు ఈ తోటను నాకు లీజుకిస్తే నేను దాని ఎడమ భాగంలో కూరగాయల ఫారమ్‌ను తయారుచేస్తాను. తోట మీది, ప్రయోగం నాది. వచ్చిన ఫలసాయంలోని లాభాలను మీరు నేను సరిగా పంచుకుందాం. దయచేసి నా మాటను కాదనకండి ఈ పనిలో మీరు, సుకుమార్ నాకు సహాయపడాలి."

"వినోద్ – నీ ఆలోచన బాగానేవుందికాని, కూరగాయలు రైతులా పండించి అమ్మితే గౌరవంగా వుంటుందా అని! నలుగురు ఏమను కుంటారు చెప్పు ?"

వినోదమూర్తికి కాస్త ఆవేశం కల్గింది.

"చూడండి సార్ – మనిషి తన కష్టంమీద తను బ్రతకడానికి తనకు తోచినవిధంగా తనకు లాభసాటిగావున్న మార్గంలో పోవాలిగాని నలుగురు ఏమనుకుంటారో అని జంకితే యెలా చెప్పండి ? మనకి ఇబ్బందిగావుంటే ఈ అనుకునే నలుగురూ వచ్చి ఆదుకుంటారా ? నా సంగతే చూడండి. ఇంటిదగ్గర విసుగెత్తింది – నా మోటారుసైకిల్ని తీసుకుని యిలా దేశంమీద పడ్డాను. ఎక్కడేనా లాభాలు వచ్చే వ్యాపారం తట్టిందనుకోండి, అక్కడ వుండి ఆ వ్యాపారం చేసి నాలుగుడబ్బులు గడించి జేబులో వేసుకుంటాను. అంతే – ఎవ్వరేమనుకున్నా నేను లెక్కచేయను. అత్తయ్యా మీ ఉద్దేశం ?"

"ఏముంది బాబూ! వారు చాలరకాలైన వ్యాపారాలు చేసి దెబ్బతిన్నారు అందుచేత ఈ కూరగాయల వ్యాపారంలో లాభాలుంటాయా,

లేక మా తో బాటు నువ్వూ నష్టపడవలసి వుంటుందని ఆయన భయం ''

'మీరా భయాలేమీ పెట్టుకోకండి. నా జాతకముందే, చాలా మంచిది ఈ చేతికి నష్టమన్నదుండదు నేను ఏదైనా చేపట్టేనంటే అది విజయవంతం కావల్సిందే నాకా ఆత్మస్థైర్య ముంది ''

''మరి మీరు రేపు వెళ్ళిపోతానన్నారు ?'' వనజ తన అనుమానాన్ని వ్యక్తపరిచింది.

''అలాగని నేను మొదటనుకున్నాను. కాని నేను సుకుమార్ ఈ తోటంతా చూసేసరికి నాకీ ఆలోచన కల్గింది ఏమైనా వ్యాపారిని. గనుక నాలుగుపైసలు లాభాలు వస్తాయంటే యిక్కడే వుండిపోతాను భూషణంగారూ మీరు ఈ కూరగాయల ఫారంకు అనుమతిస్తే మీ ఇంట్లో వుండి యిబ్బంది కల్గించను. ఊరులో ఏ హోటల్లోనో, సత్రంలోనో లేక ఏ గదైన అద్దెకు తీసుకుని రోజు ప్రొద్దున్న ఇక్కడకు వచ్చి పని చూసుకుని మళ్ళీ సాయంత్రం నా లాడ్జికి పోతుంటాను.''

[31వ పేజీ చూడండి]



ఏడవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు (న్యూ ఢిల్లీ)లో పాల్గొన్న శ్రీలంక చిత్రం "గ్రాసొపర్స్"లో ఒక సన్నివేశం

సినిమా విశేషాలు

డాక్టర్! అయ్ లవ్‌యూ

సురేష్ ప్రొడక్షన్స్ జూన్‌లో ప్రారంభించనున్న వర్ణ చిత్రానికి యిడిన పేరే "డాక్టర్! అయ్ లవ్‌యూ"

"నటసామ్రాట్" శ్రీ నాగేశ్వరరావు కథానాయకుడుగా నటించనున్న యీ శృంగార... కరుణ . హాస్య సమ్మిళిత వర్ణ చిత్రానికి శ్రీ కె. ఎస్. ప్రకాశరావును దర్శకుడుగా ఎంపిక చేసినట్లు, నిర్మాత శ్రీ రామానాయుడు తెలిపారు

"ప్రేమనగర్" చిత్రంవలె, ఎవర్‌గ్రీన్ వసూళ్లను తెచ్చిపెట్టే చిత్రంగా "డాక్టర్ అయ్ లవ్‌యూ" చిత్రాన్ని నిర్మించదలచినట్లు, అట్టి ప్రయత్నానికి ఆచార్య ఆత్రేయ, మహదేవన్, అక్కినేని తోడ్పాటు యివ్వనున్నట్లు, సురేష్ అధినేత తన నమ్మకాన్ని వెల్లడించారు

ప్రముఖ సంస్థలో వాసు ప్రవేశం

వర్ధమాన దర్శకులలో ప్రతిభావంతుడుగా ప్రకాశించగల అర్హత ... యోగ్యత చిరంజీవి వాసుకు వుందని యీ కలం ఎప్పుడో వ్రాసింది.

"ఆడపిల్లల తండ్రి" చిత్రం విడుదల అయినప్పుడు పు (సత్యగాత్మ) కడుపున పుట్టిన సింహమే వాసు

దేనికయినా, ఎవరికయినా ప్రతిభతోబాటు కాలం కూడా కలిసిరావాలి ఆ టైము యిప్పుడు వాసును వరించింది.

సురేష్ అధినేత శ్రీ రామానాయుడు వాసులోని ప్రతిభను గుర్తించి తన ఆధ్వర్యంలో నిర్మాణం జరుగనున్న శ్రీ వెంకటలక్ష్మి ప్రొడక్షన్స్ చిత్రానికి దర్శకుడుగా ఎంపిక చెయ్యడం జరిగింది

చిరంజీవి వాసు దర్శకత్వం నిర్వహించె చిత్రం పేరు "ఒక చల్లని రాత్రి." నిర్మాత పేరు డి. రామమోహనరావు ఫణి మాధవీ కంబైన్స్ అధినేత జి రాజేంద్రప్రసాద్ నిర్మాణ పర్యవేక్షణలో తయారయ్యే "ఒక చల్లని రాత్రి" చిత్రానికి ఆచార్య ఆత్రేయ మాట ... పాటలను, మహదేవన్ సంగీతాన్ని సమకూరుస్తున్నారు

కథకు నాయకులుగా చంద్రమోహన్.. మురళీమోహన్ ఎంపిక అయ్యారు వారి సరసన నటించే హీరోయిన్స్ వచ్చే వారం న్యూస్‌గా అందివ్వబడుతుంది

హైదరాబాదులో ఒకే షెడ్యూలులో చిత్ర నిర్మాణం పూర్తికాగలదని, దర్శకుడు వాసు తెలిపారు

కొత్తతరహా కథా కథనంతో సాగే "ఒక చల్లని రాత్రి" చిత్రం, వాసుకు బంగారు భవిష్యత్తును ఏర్పరుస్తుంది

టి. వి. ఫిలింస్ రెండవ చిత్రానికి వాసు దర్శకత్వం

ఏది పాపం? ఏది పుణ్యం? చిత్రాన్ని ప్రతి వ్యక్తి ... దర్శకుడు వాసు మేధస్సును మనసారా మెచ్చుకున్నారు. కథ చిన్నదయినా ... కథను దర్శకుడు చెప్పిన విధానం ప్రశంసనీయంగా వుందని, వారు అన్నది అక్షరాలా నిజం అని యీ కలం గ్యారంటీ యిస్తూంది

నిర్మాత మహేంద్ర ఎంత అదృష్టవంతుడంటే ... చిత్రానికి నిముషాల్లో బిజినెస్ జరిగిపోయింది

టి. వి. ఫిలింస్ ఫిబ్రవరిలో మరో నూతన తరహా చిత్రాన్ని ప్రారంభించడానికి నిర్ణయించి.. వాసును దర్శకుడుగా, చంద్రమోహన్ను కథకు నాయకుడుగా ఎంపిక చేసినట్లు, నిర్మాత మహేంద్ర ద్వారా తెలిసింది

దాసరి చేసిన న్యాయం

శ్రీ లక్ష్మి నరసింహా యింటర్నేషనల్ ప్రారంభించిన "పెద్దిల్లు–చిన్నిల్లు" చిత్రం శరవేగంతో పూర్తయ్యే ఘట్టాన్ని చేరుకుంటూంది

దర్శకుడు, కథకుడు . చిత్రానువాదకుడు... సంభాషకుడుగా "భేష్" అనిపించుకుంటున్న అగ్ర దర్శకుడు శ్రీ దాసరి కథకు నాయకుడుగా నూరు శాతం న్యాయం చెయ్యడం.. ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగిస్తుంది

ఆయన గెటప్‌లో అమాయకత్వం... ఆయన నటనలో అద్భుత కౌశలం. . పాటలో చూపెట్టిన అభినయ ప్రతాపం ప్రేక్షకులను విశేషంగా ఆకర్షించగలదు.

శ్రీ ఎం. కె. మావుళ్లయ్య నిర్మిస్తున్న "పెద్దిల్లు–చిన్నిల్లు" చిత్రంలో మోహన్‌బాబు, ప్రభ, దీప, కె వి చలం, జి వి జి, ప్రధాన పాత్రధారులు

శ్రీ దాసరి కీర్తిని యీ చిత్రం మరింత యినుమడింపచేస్తుంది.

చలానికి బలమైన పాత్ర

హాస్యనటుడు కె. వి. చలం పరిశ్రమకు వచ్చి ఎన్నో సంవత్సరాలు గడిచాయి నాలుగేండ్ల క్రితం.. "అల్లూరి సీతారామరాజు" చిత్రంలో చలానికి మంచి పేరు వచ్చింది.

అగ్ర దర్శకుడు శ్రీ దాసరి యిచ్చిన "శివరంజని" చిత్రంలోని పాత్ర.. కె. వి చలానికి నూతన ఉత్సాహాన్ని, ఆశాజ్యోతిని ఏర్పరిచింది

మళ్లీ శ్రీ దాసరి "పెద్దిల్లు – చిన్నిల్లు" చిత్రంలో కె వి. చలానికి సృష్టించిన పాత్ర ... అతగాడికి పరిశ్రమలో, బలమైన స్థానానికి దారితీస్తుంది


శ్రీపతిరావు ప్రకటన

హైదరాబాదులో వాణిజ్య వర్తక ప్రముఖుడుగా కీర్తి నందుకుంటున్న, శ్రీపతి ఫిలింస్ అధినేత ("ప్రియబాంధవి" నిర్మాత) శ్రీపతిరావుగారు యిటీవల ఒక నిశ్చితాభిప్రాయాన్ని తెలిపారు.

సంవత్సరానికి రెండు చిత్రాలను నిర్మించ దలచినట్టు... ఏ చిత్రం నిర్మించినా, శారదగారు కథకు నాయికగా వుండగలరని ఆయన తెలిపారు

అక్కినేనితో చిత్ర నిర్మాణం?

శ్రీపతిరావుగారికి శ్రీ నాగేశ్వరరావు శ్రీమతి శారదలతో భారీ వర్ణ చిత్రాన్ని నిర్మించే వుద్దేశ్యం వుంది. శ్రీ అక్కినేనితో సంప్రదించి, తదుపరి కార్యక్రమాన్ని నిర్ణయించనున్నట్టు ఆయన చెప్పారు.


దండాయుధపాణి ఫిలింస్ సమర్పించు
రవీంద్ర ఫిలింస్ వారి
రామూ గెలుపు నీదే!
కలర్
నిర్మాతలు
రావుల అంకయ్యగౌడ్, పుప్పలపాటి ఆనందనాయుడు
దర్శకత్వం: ఆర్. త్యాగరాజన్ B.Sc.
ASSOCIATED


టి.వి.ఫిలింస్
ఏది పాపం ఏది పుణ్యం
ఈస్ట్‌మన్ కలర్
A
దర్శకత్వం:
కె. వాసు
సంగీతం:
సత్యం
నిర్మాతలు:
కె.మహేంద్ర-త్రిపురమల్లు వెంకటేశవర్మ

ASSOCIATED



'రామబాణం'లో శోభన్‌బాబు

అగ్ర దర్శకుల చిత్రాలలో శోభన్‌బాబు

కొత్త సంవత్సరం ఆశాజనకంగా... వుత్సాహ భరితంగా ఎవరికి వుండగలదో... యీ విలేఖరి చెప్పగలడు

1978లో విడుదలైన "మల్లెపూవు ... రాధాకృష్ణ" చిత్రాల విజయ రహస్యం ఏమిటని ఆరాతీస్తే.. ఒక నిజం ప్రస్ఫుటంగా తెలుస్తుంది

పైన పేర్కొన్న రెండు చిత్రాలకు .. మహిళా ప్రేక్షకుల ఆదరణ ఎక్కువని తెలిసింది. అంటే. శ్రీ శోభన్‌బాబుకు .. వుమెన్ ఫాలోయింగ్ ఎక్కువ అన్నమాట

ఎంకి-నాయుడుబావ, రామబాణం

రాబోయే రెండు భారీ చిత్రాలలో .. శోభన్‌బాబుగారికి వైవిధ్యం వున్న వేషాలు లభించాయి గనుక, జనరంజకంగా చిత్రాలను నిర్మించే శ్రీ రామానాయుడు ... శ్రీ ఎమ్. ఎస్ రెడ్డికి వమూళ్ల విజయం తథ్యము హీరోగా శోభన్‌గారి అంతస్తు ఆనాటి "సోగ్గాడు . జేబుదొంగ" స్థాయికి రావడం ష్యూర్

ప్రేక్షకులచేత అగ్ర దర్శకులని పట్టం పుచ్చుకున్న శ్రీ దాసరి ... శ్రీ బాపు .. శ్రీ మధుసూదనరావు రూపొందించే వెరైటీ చిత్రాలలో ... శ్రీ శోభన్ ప్రధాన పాత్ర పోషించడం ... గమనార్హం.

యువచిత్రకు శోభన్ నాయకుడు

"సీతామాలక్ష్మి" వంటి విలక్షణమైన చిత్రాన్ని నిర్మించిన శ్రీ మురారి (యువచిత్ర) స్టార్ డైరెక్టర్ శ్రీ దాసరితో స్టార్స్ లేకుండా చిత్రాన్ని నిర్మించనున్నట్టు... పాఠకులకు తెలుసు

కధలో నాయకుడి పాత్ర చాలా గొప్పగా వచ్చినట్టు... అట్టి విశిష్టమైన పాత్రకు, శ్రీ శోభన్ పూర్తి న్యాయం చెయ్యగలరని, దర్శక ... కధకుడు శ్రీ దాసరి సూచించినట్టు... ఆ సూచన ప్రకారంగా, నిర్మాత శ్రీ మురారి, శోభన్‌బాబుగారిని కథానాయక పాత్రకు ఎంపిక చేసినట్టు తెలిసింది.

"మార్చి, ఏప్రిల్, మే" మాసాలలో యువ చిత్రకు సరిపడే కాల్‌షీట్లను... శ్రీ శోభన్ సమకూర్చినట్టు తెలిసింది.

"శ్రీ దాసరి... శ్రీ శోభన్... శ్రీ మురారి" కలయికలో ఒక అందమైన చిత్రాన్ని యీ కలం ఎదురుచూస్తూంది.

ఊటీలో త్రివిక్రమరావు చిత్రం ప్రారంభం

"మొనగాడు" చిత్ర నిర్మాత, విజయలక్ష్మి ఆర్ట్ పిక్చర్స్ అధినేత శ్రీ టి. త్రివిక్రమరావు శ్రీ శోభన్‌బాబు హీరోగా నిర్మిస్తున్న వర్ణ చిత్రం డిశంబర్ 17వ తేదీ వూటీలో ప్రారంభమైంది ఈ షెడ్యూల్ నెలాఖరు వరకు జరుగుతుంది.

"నా అన్నయ్యే నాకు దేవుడు ఆయన ఆశీర్వాదమే నాకు శ్రీరామరక్ష" అని నమ్మిన ఓ చెల్లెలి కథే త్రివిక్రమరావుగారు తీస్తున్న ఈ చిత్రం "నా ప్రాణం నా చెల్లెలు నా జీవితం నా చెల్లెలు" అని విశ్వసించిన ఓ అన్నయ్య కథే ఈ చిత్రానికి మూలం అన్నాచెల్లెళ్ల అనురాగాన్ని చాటిచెప్పే "అన్నయ్యే దేవుడు" వర్ణ చిత్రం

అన్నాచెల్లెళ్ళుగా శోభన్, శ్రీదేవి నటిస్తున్న ఈ చిత్రానికిగాను ఆత్రేయ ఓ చక్కటి పాటను వ్రాశారు "అన్నయ్య హృదయం దేవాలయం, చెల్లెలే ఆ గుడి మణిదీపం" అనే పల్లవితో ఆరంభమయ్యే ఈ పాటను పి. సుశీల పాడగా, కె వి. మహదేవన్ రికార్డు చేశారు ఇటీవల

శ్రీ బోయిన సుబ్బారావు దర్శకత్వంలో నిర్మితమయ్యే ఈ చిత్రానికి వి. యస్. ఆర్ స్వామి, సత్యానంద్, మహదేవన్, తోట హేమచందర్, జి. జి కృష్ణారావు, ఆత్రేయ, వేటూరి, జి. రామమోహనరావు సాంకేతికబలం

శ్రీ టి. త్రివిక్రమరావు నిర్మిస్తున్న ఈ సోషల్ సెంటిమెంటల్ చిత్రానికి శ్రీ టి. ప్రద్యుమ్నరావు నిర్వహణ.

కలిసిన మనసులు

ఇది సినిమా పేరు కాదు. ఎంతో స్నేహంగా వున్న యిద్దరు అకారణంగా విడిపోయి . మళ్లీ కలిశారు. మంచి చిత్రాల నిర్మాత క్రాంతకుమార్... ఉత్తమ చిత్రాల నటుడు శోభన్‌బాబు కలిసి, ఒక అపురూపమైన చిత్రాన్ని నిర్మించడానికి నిశ్చయించారు.

కరుణరసభరితంగా, సంగీత స్వారస్యభరితంగా సాగే కథను శ్రీ క్రాంతి ఎంపిక చేశారు ఆ కధకు శ్రీ శోభన్ అంగీకారాన్ని తెలిపారు

ఉత్తమ అభిరుచివున్న దర్శకుడు శ్రీ రాఘవేంద్రరావు రూపొందించనున్న "శోభన్ ... క్రాంతి" గార్ల చిత్రానికి చక్రవర్తి... సంగీత విభాగాన్ని నిర్వహిస్తారు. "శారద" వంటి చిత్రాన్ని ప్రేక్షకులు ఆశించవచ్చు.

శారద

శారదలో మార్పు లేదు ... రాదు

రెండుసార్లు "ఊర్వశి"గా ప్రసిద్ధిచెందిన మన శారదకు యిసుమంత గర్వము అప్పుడు, యిప్పుడు ... ఎప్పుడు రాదు అన్నది ఎంత నిజమో, ఆమె శరీరంలో అదే కళ ... అదే తేజస్సు ... అదే కాంతి వున్నదన్నదికూడా నిజమే.

రెండు సంవత్సరాల నుంచి తెలుగు చిత్రాలలో శారద పేరు కనిపించకపోయినా ... ప్రేక్షకులలో ఆమెకున్న "యిమేజ్" ఒక్క శాతం కూడా తగ్గలేదు.

మన నిర్మాతలకు మళ్లీ శారద నటన అవసరమనిపించి . ఆమెను "అప్రోచ్" అవుతున్నారు అంటే మంచి చిత్రాలకు "గిరాకీ" తగిలినట్టేగా.

"ఊర్వశి" శ్రీమతి శారద నటిస్తున్న పాత్రలన్నీ వైవిధ్య స్వభావంగొన్నవి గావడం... గమనార్హం. శ్రీపతి ఫిలింస్ నిర్మిస్తున్న "ప్రియబాంధవి", కవితా ఫిలింస్ నిర్మిస్తున్న చిత్రం, "నిమజ్జనం" చిత్రాలు ప్రస్తుతం ఆమె అంగీకరించిన కొన్ని గొప్ప పాత్రలు

మలయాళంలో ఆమె నిర్మించిన "మానవుడు – దానవుడు" చిత్రం... అఖండ విజయాన్ని సాధించింది.

ఇప్పుడామె "అదృష్టవంతులు" చిత్రాన్ని... మలయాళంలో తలపెట్టింది.

కొత్త సంవత్సరం ఆశాజనకంగా... మంచి చిత్రాల సంవత్సరంగా వుండగలదని శ్రీమతి శారద తెలిపింది

'ఊర్వశి నీవే నా ప్రేయసి'లో



తమిళ చిత్రాల ముందంజ

ఒకప్పుడు తెలుగు చిత్రాలను ''ఉరుకు ... పరుగు'' వాళ్ళు అంటే తమిళ...హిందీ నిర్మాతలు కొనేవాళ్ళు.

కానీ, ఈనాడు జరుగుతున్నది ఆనాటి ఆచారానికి వ్యతిరేకమైనది.

తమిళంలో ఎన్నెన్ని మంచి కథలు వస్తున్నాయో, తెలుగు నిర్మాతలు ఒకసారి ఆలోచించగలరా ?

తెలుగులో కొంగ్రొత్త కథలను వ్రాయగల సమర్థులు లేకకాదు ... మన నిర్మాతలకు ఓపిక... శ్రద్ధ మునుపటివలె లేకేమో అనిపిస్తుంది.

ఒక చిత్రాన్ని పదిహేనురోజుల్లో నిర్మించాలన్న ఆరాటం కనిపిస్తున్నదేగాని, ఒక మంచి చిత్రాన్ని నిర్మించడానికి నంపిన వ్యవధిని స్పేర్ చెయ్యగల మనసు అగుపించడంలేదు.

ఆరోజుల్లో శ్రీ కె. వి. రెడ్డి, శ్రీ బి. ఎన్. రెడ్డి, శ్రీ సి. పుల్లయ్య ఒక చిత్రాన్ని నిర్మించడానికి నవమాసాలు తీసుకునేవారు. ఈరోజులలో అలాంటి క్రమశిక్షణ లోపించడంవల్ల...రీమేక్స్‌పై నిర్మాతలు ఆధారపడడంవల్ల ... ఉత్తమ శ్రేణి చిత్రాలు సంవత్సరానికి అయిదారుకూడా రావడం కష్టసాధ్యంగా కనిపిస్తూంది.


''స్టార్ వేల్యూ''పై మోజు తగ్గింది ... ''స్టోరీ వేల్యూ''పై మనసు కేంద్రీకృతం చేస్తే... తెలుగు చిత్రసీమ బంగారుసీమ కాగలదు. కొత్త సంవత్సరం కొంత ఉపశాంతిని కలిగిస్తుందేమో !

మేము మగాడిగా పుడితే?

కొందరు ఆడ తారల్ని మీరు మగాడిగా పుడితే ఎవర్ని ప్రేమిస్తారు అనడిగితే ఈ క్రింది విధంగా సమాధానం ఇచ్చారు.

జయచిత్ర : అందం, చందం, రెండు భాషల్లో (తమిళం, ఇంగ్లీషు) సరళంగా మాట్లాడగలిగిన ప్రతిభ, అనవసర ప్రసంగాలకు పోకూడదనే

నాగేష్, మురళీ మోహన్



పెద్దరికం గల జయలలితగార్నే లవ్ చేస్తాను.

రోజారమణి : నేను ఏ సినిమా స్టార్‌ను లవ్ చేయను. పక్కాటి కుటుంబ స్త్రీనే ఎన్నుకుంటాను. కారణాలు అడక్కండి.

శోభ : లేతమనసు, చిగురువయసు, బంగారు మేని సొగసు వున్న శ్రీదేవినే ప్రేమిస్తాను.

రేఖ : కళ్ళు తెరిచినా, మూసినా మరచిపోలేని అందాన్ని తన సొంతం చేసుకున్న నీతూసింగ్‌ను పెండ్లి చేసుకుంటాను.

పర్‌వీన్‌బాబీ : నాకు ఒకరు చాలదు. ఇద్దరు కావాలి. వయసు వున్నందువల్ల నీతూసింగ్‌ను, అందంగా వున్నందువల్ల హేమమాలినిని కోరుకుంటాను.

నీతూసింగ్ : సంసార స్త్రీ లక్షణాలున్న జయబాధురినే నేను లైక్ చేస్తాను.

ఇది విన్నారా ?

★ సెక్స్‌బాంబ్ జయమాలిని ఇకమీదట స్టంట్ చిత్రాల్లో కథానాయికగా నటించదట. ఎందుకని అని అడిగితే ''కరాటే కమల'' అనే చిత్రంలో విలన్‌తో స్టంట్ చేసే దృశ్యాల్లో చాలా స్ట్రెయిన్ తీసుకోవల్సివచ్చింది. నడుములు పట్టేసి, నాల్గు రోజులు మరణయాతన పడ్డాను. అందుకే ఇకమీదట స్టంట్ చిత్రాల్లో ఫయిట్ దృశ్యాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నాను'' అంది జయమాలిని. వివిధ భంగిమల డాన్సులైతే సునాయాసంగా చేస్తుందిగానీ పాపం! స్టంట్ చేయమంటూ, ఆయాసం కన్పించకూడదంటే ఎలా ?

★ నటి సత్యప్రియను సినిమాల్లో బుక్ చేయాలని వాళ్ళింటికి వెళ్ళే నిర్మాతలు ఆమె చెల్లెల్ని చూచి ''సినిమాల్లో నటిస్తావా'' అని అడుగుతున్నారట. అందుకు ఆ అమ్మాయి ''నేను బాగా చదువుకోవాలనుకుంటున్నాను'' అంటూందట. సమాధానం బాగానే వుంది. అదే స్టడీ మైండ్‌తో వుంటే సరి. అప్పుడే ఎలా చెప్పడం ? అక్క స్టార్ అయినపుడు చెల్లెలు స్టార్ కాకూడదా ?

★ ఒక హిందీ చిత్రం షూటింగ్‌లో హార్స్‌పై రైడ్ చేస్తూ క్రిందపడిపోయింది, ''సీతామాలక్ష్మి'' హీరోయిన్ తాళ్ళూరి రామేశ్వరి. కంటికి బలమైన గాయం తగిలింది. అందమైన ఆ కళ్ళను నార్మల్ స్టేజీకి తీసుకురావడానికి డాక్టర్లు శతవిధాల ప్రయత్నిస్తున్నారట. కానీ ఆమె నిర్మాతలు మాత్రం రామేశ్వరిపై ఆశలు వదులుకుని వేరేవాళ్ళకోసం వెతుక్కుంటున్నారట. రామేశ్వరి నటించాల్సిన హిందీ ''అమరదీపం'' చిత్రంలో ఇప్పుడు షబనా అజ్మీ నటిస్తుందట. రామేశ్వరి విశాల నేత్రాల్ని చూచి విధికే కన్ను కుట్టింది. ఇక రామేశ్వరి ఫ్యూచర్ ఏమిటో ?

★ ''డాన్'' హిందీ చిత్రంలో అమితాబచన్ డైలాగ్స్‌తోకూడిన రికార్డ్ అన్ని రికార్డ్ సేల్స్‌ను అధిగమించి, లతామంగేష్కర్ లాంటి గాయనికే ఒక విధమైన ఆందోళనను కల్గించిందట. రికార్డ్ సేల్స్‌తో కొత్త రికార్డ్ సృష్టించిన ఆ పాట



'రామబాణం'లో కృష్ణంరాజు

''ఖైకే పాన్ బనారస్‌వాలా'' అనే పల్లవితో ప్రారంభమౌతుంది. తెలుగులో ఇటువంటి ''ముత్యాల ముగ్గు'' చిత్రంలో రావు గోపాలరావు డైలాగ్ రికార్డుకూడా ఓ సంచలనాన్ని కల్గించాయనేచెప్పాలి.

విశేష వార్తలు

★ శ్రీ భాస్కర చిత్ర పతాకం క్రింద శ్రీ బి. ఏ. సుబ్బారావు దర్శకత్వంలో శ్రీ ఏ. పుండరీకాక్షయ్య నిర్మిస్తున్న వర్ణ చిత్రానికి ''మావారి మంచితనం'' అని పేరు పెట్టారు. ఈ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు, కుమారి వాణిశ్రీ ప్రధాన జంట.

★ గోపీకృష్ణా ఇంటర్నేషనల్ పతాకం క్రింద శ్రీ చేగొండి హరిబాబు, శ్రీ పలసాని గోపి నిర్మిస్తున్న చిత్రానికి ''కుక్కకాటుకి చెప్పుదెబ్బ'' అని పేరు పెట్టారు. ఈ చిత్రానికి ఈరంకి శర్మ దర్శకుడు.

★ శ్రీ ఉదయ్ ఆర్ట్ పిక్చర్స్ పతాకం క్రింద శ్రీ యస్. పి. రాజారాం దర్శకత్వంలో యస్. పి. వెంకన్నబాబు నిర్మించే చిత్రానికి ''ధైర్యవంతుడు'' అని పేరు పెట్టారు. ఈ చిత్రంలో కృష్ణ, సత్యనారాయణ ప్రధాన పాత్రధారులు.

★ విజయలక్ష్మి మూవీస్ అధినేత శ్రీ జె. వి. యస్. రాజు ఈసారి ఒక ఫోక్‌లోర్ చిత్రాన్ని నిర్మించాలనే ఆలోచనలో వున్నారు.

శ్రీనివాస్

జి. వి. జి. పేజీ



ఎయ్యాలవారి కెంపుల్లో కృష్ణ, జయప్రద

"అంతులేని వింతకథ"లో అసలు కథ

పవిత్ర పాత్రలో జయంతి, మీనా పాత్రలో మాధవి ఉన్నారు. "జయంతిగారూ! మీరు 'క్యూ' డైలాగ్ చెప్పండి... స్టార్ట్!" అన్నారు డైరెక్టర్ మోహన్‌దాస్. కె. ఎస్. రామకృష్ణారావు కెమెరాకు పని కల్పించారు.

"ఎవరికివారే తమ తల్లిని ఒక దేవతగా ఊహించుకుంటారు. కాని, ఆమె కూడా ఒక మామూలు ఆడదేనని, ఆమెలోనూ తప్పు ఉండొచ్చని ఎందుకనుకోరు? కన్నెపిల్ల మనసు ఆ కన్నతల్లికే తెలుసు. కాని, ఆ తల్లి మనసు తెలియాలంటే ఈ పిల్ల తల్లి కావాలి. అందుచేత, ఈ దాగుడుమూతలాటలో ఈ అవకతవకలూ, ఈ ఆత్మహత్యా ప్రయత్నాలూ తప్పవు."

"లేదమ్మా లేదు. నేనిక ఏ ఆత్మహత్యా చేసుకోను. నువ్వు చెప్పిన దాంట్లో నిజం గ్రహించాను. నీ తప్పేమీ లేదని తెలుసుకున్నాను."

"యుక్త వయస్సు రాగానే ప్రేమో — ఏమో తెలియని స్థితిలో ఆడపిల్ల పడిపోతుంది. పరిస్థితులు అనుకూలిస్తే ఫరవాలేదు. లేకపోతే వారి తెమ్మలేని స్థితిలో చిక్కుకుంటుంది. అలాంటప్పుడు దొరికినవాడితో ఏ దార్లైనా వెళ్లాలి. రాజీపడిపోయి బ్రతకాలి. నూటికి తొంభై మంది ఆడపిల్లల కథ ఇదే. నా కథా అదే... పెళ్ళికాని ప్రేమ తప్పే అయినా, పెళ్ళయ్యాక గత ప్రేమను త్యజించాను. భర్తనే పూజించాను. జారవిడుచుకున్న అదృష్టాన్ని పదిహేడేళ్ళ తర్వాత మరల పొందే అవకాశం వచ్చినా — నేనంగీకరించలేదమ్మా. ఆనందరావుగారి భార్యగానే తెరముందుకు వచ్చాను. వారి భార్యగానే తెర వెనక్కు పోతున్నాను. ఇదే హిందూ స్త్రీ ధర్మం గనుక."

"అమ్మా!" అంటూ మీనా బావురుమంది.

కె. రాఘవ నిర్మించిన ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్ వర్ణ చిత్రానికి కథ, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకుడే రాశారు. రమేష్‌నాయుడు స్వరంహారిలో సి. నారాయణరెడ్డి గీతాలు రాశారు. ఈ చిత్రంలో రంజిత్ అనే కొత్త యువకుడ్ని పరిచయం చేస్తున్నారు.

"రామబాణం"లో కోర్టు బయట కోలాహలం

ధనుంజయరావు పాత్రలో జగ్గయ్య, రామకృష్ణారావు పాత్రలో సత్యనారాయణ గంభీరంగా కోర్టు బయటికి వచ్చారు.

"అది నువ్వనుకున్నంత సులభంకాదు, మిస్టర్ ధనుంజయరావ్!"

"అవునో—కాదో కోర్టులో తేల్చుకుంటాను."

"కోర్టు నీకు లాయరయ్యాకే తెలుసు. నాకు చిన్నప్పట్నించీ తెలుసు... తెలిసి తెలిసి నువ్వంత రిస్క్ తీసుకోదలచుకుంటే నాకేమీ అభ్యంతరం లేదు. కాని, కత్తిని కౌగిలించుకుంటే దక్కేది చెరుపే!"

మల్లెమాల చిత్రానువాదం, మాటలు, పాటలు రాసిన కౌముదీవారి "రామబాణం" వర్ణ చిత్రానికి ఈశ్వరరెడ్డి దర్శకుడు. ఎం. ఎస్. రెడ్డి నిర్మాత.

"మరో సీత కథ"లో సీతాన్వేషణ

జానీ (మాడా) "అయ్యా, నీ సీతని తీసుకొచ్చాను," అంటూ కొందరు అమ్మాయిలను వెంటబెట్టుకొచ్చాడు. వెంకయ్య (మిక్కిలినేని) చకితుడై, "ఎవరయ్యా వీళ్ళు?" అన్నాడు.

"వీళ్ళలో నీ కూతురుందేమో చూసుకో!"

"నా కూతురు వయస్సు పదిహేడేళ్ళయ్యా."

"ఒంపాప్! ఆ మాట ముందు చెప్పలేదేం? ఇంకా పయం—ఏడేళ్ళవాళ్ళని ఏరుకొచ్చాననుకున్నాననుకు."


"నా బిడ్డ పుత్తడి బొమ్మలా ఉంటుందయ్యా. ఇట్లాంటి కళా కాంతీ లేని మొహం కాదు. బిచ్చకత్తె నరదాకి వేషం వేసిన రాజకుమార్తెలాగుంటుంది. బీదరికం నటిస్తున్న లచ్చాధికారుల బిడ్డలాగుంటది. పొమ్మను యీళ్ళను. రేతిరంతా కంటిమీద కునుకు లేదురా! నా బిడ్డ కళ్ళముందు కదలాడ్తానే ఉంది. ఏడుందో — ఏం చేస్తాందో పిచ్చితల్లి!" అంటూ వెంకయ్య మోచేతుల్లో తల దాచుకునేసరికి జానీ తీవిగా ఆ యువతుల వంక తిరిగాడు. "చూడండమ్మా! వన్—టూ—త్రీ అనేసరికి ఎవరిళ్ళకి వారు పారిపోవాలి. ఎవరు ముందు పరుగెడ్తారో చూద్దాం... వన్...టూ...త్రీ!" అనేసరికి పాపం వాళ్ళు పరుగు లంకించుకున్నారు.

ఎన్ గోపాలకృష్ణ స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. ఎం. షణ్ముగం నిర్మించే పి. ఎం. ఎస్. ప్రొడక్షన్స్ "మరో సీత కథ" విడుదలకు సిద్ధమవుతోంది.


జూదగాడు ప్రారంభోత్సవం

"ఫిబ్రవరి 3న షూటింగ్ ప్రారంభం," అన్నారు పమతా మూవీస్ "జూదగాడు" వర్ణ చిత్ర నిర్మాత కె. చటర్జీ. వి. మధుసూదనరావు దర్శకత్వం వహించే ఈ చిత్రానికి జనవరి 1న జెమినీలో "మల్లెలవేళ, అల్లరివేళ" అనే ఆత్రేయ గీతం, చక్రవర్తి సంగీతంలో సుశీల, ఆనంద్ పాడగా రికార్డు చేయబడింది. శోభన్‌బాబు, జయసుధ, శ్రీధర్, జగ్గయ్య, జయమాలిని వగైరా నటవర్గం. ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలకర్త. ఛాయ, శిల్పం, కూర్పులను విజయన్స్, ఎస్. కృష్ణారావు, జంకిరెడ్డి నిర్వహిస్తారు.

బాలల చిత్రోత్సవాలు



అంతర్జాతీయ బాలల సంవత్సరం 1979 సందర్భంగా చిల్డ్రన్స్ ఫిలిం సొసైటీ (ఇండియా) వారు సమర్పిస్తున్న బాలల చిత్రాలలో కాటినేని ప్రకాశరావు తెనుగులో ఫ్యూజి కలర్‌లో నిర్మించిన "గంగావినాసి" చిత్రం కూడా ఒకటి. ఇదిగాక మరి ఆరు చిత్రాలను జనవరి 12 నుంచి ప్రారంభించి, విజయవాడ, విశాఖపట్నాలలో ప్రదర్శించారు. పై బొమ్మ "గంగావినాసి" చిత్రంలోనిది. ముగ్గురు పిల్లల సాహస కృత్యాలు యిందులో చిత్రితాలు.



దివ్యమైన తెలుపుకు
ఒకే దారి
క్రొత్త ఫార్ములా
డెట్
డిటర్జెంట్ ఉతికే పౌడర్
Greater Power
Extra Lather
Fresher Perfume
New Formula White Det
det
సాటిలేని ఉతుకు శక్తి,
అదనపు నురుగు,
తాజా సువాసన మరియు
దివ్యమైన తెలుపు!
దివ్యమైన తెలుపు,
డెట్ యొక్క తెలుపు

జి. వి. జి. పేజీ

ప్రెసిడెంట్ పేరమ్మలో పార్టీ ఫిరాయింపు

మాజీ ప్రెసిడెంటు రాయుడుగారి ఇంటి ముందు పంచాయతీబోర్డు సభ్యులు తలలు వంచుకుని నిలబడి వున్నారు. ఇంతలో రాయుడుగారు రావడం చూసి అతివినయంగా ఆయన ముందు వాలారు. ఒకరు కాళ్ళకు మొక్కిందిపైన, మరొకరు తువాలు పట్టుకొచ్చారు. హడావిడి అంతా చూసి వాళ్ళ సంగతి పసిగట్టిన రాయుడుగారు ఎగతాళిగా అంటించారు : "ఎండ మా కింద నుకుంటూ ము మళ్ళీ గొడుగు వచ్చారు ?"

"నిత్యం ఎండంటే ఎండకాదండి. పడదెబ్బ కొట్టేసింది," ఒప్పేసుకున్నాడు సుబ్రయ్య.



'ఏడడుగుల అనుబంధం'లో జయసుధ, శశిరేఖ

"ఇక్కడ తుపానుదెబ్బకొడితే మళ్ళీ అటు తుప్రమనం బారప్పమాట ?" నిగ్గదీశాడు రాయుడు.

"అయ్ బాబో, అయ్‌బాబో ! కిందటి సారంపేనండి - ఊడండి - ఆడి పెళ్ళాం ఆడికి పురెక్కించిందని నాకు కిర్రెక్కించాడండి. లేకపోతే మీ పాదాలొదిలేవాళ్ళటండి?" అంటూ చుక్కలు మెదికి నెట్టాడు సుబ్రయ్య.

అంతలో సరవ్వ అందుకొని, "ఉండుండమె... ఎప్పుయిపోయిందని ఒప్పేసుకున్నాం. లెంపలేసుకున్నాం. అయ్యగారేమో పెమించేశారు," అని ఇంకా ఏదో చెప్పబోతుంటే అడ్డుతగిలాడు రాయుడు : "మిమ్మల్నా క్షమించేది ? ఏడు జన్మలదాకా మీరు చేసిన నెధవ పనికి మిమ్మల్ని క్షమించేది లేదురా. చేతులెత్తి అవిడ్ని గెలిపించారు కదరా ? వెళ్ళండి. అక్కడికే వెళ్ళి ఆ చేతులే కాపి అడగండి. ఆవిడే మిమ్మల్ని ఉద్ధరిస్తుంది," అంటూ గర్జించాడు.

"పాపం ! పిల్లని చూస్తే గుండె తరుక్కుపోతోందండి. ఇంక మీరు ఏమన్నా నోరెత్తరు. ఈసారికి క్షమించండి," సిఫార్సు చేశాడు గుమాస్తా గోకర్ణం.

"సరె ... ఇకనుంచైనా బుద్ధిగా వుండండి. వెళ్ళండి !" అంటూ అందరికు క్షమాభిక్షపెట్టి, వాళ్ళను తన పక్షంలోకి చేర్చుకున్నాడు రాయుడు.

పార్టీ ఫిరాయింపు రాజకీయాలను డైరెక్టర్ కె. విశ్వనాథ్ నైపుణ్యంగా చిత్రీకరించిన కవితా ఆర్ట్ ప్రొడక్షన్స్ "ప్రెసిడెంట్ పేరమ్మ" వర్ణ చిత్రాన్ని డి. వి. ఎస్. రాజు బహుజనరంజకంగా నిర్మిస్తున్నారు. కవిత, నూతన్‌ప్రసాద్, రాజ్‌బాబు, గోకిన రామారావు, రమణమూర్తి, భీమరాజు, కె. వి. చలం, సాక్షి రంగారావు, పి. హెచ్. కృష్ణమూర్తి, మంజుభార్గవి, రమాప్రభ, జానకి, రూప్ని, నూతన నటుడు రవికిరణ్ పాత్రధారులు. దాసం గోపాలకృష్ణ, జి. కె. రాము, చక్రవర్తి, మారపనేని కళాధర్, జి. జి. కృష్ణారావు, పి. వి రామారావు, నందూరి విజయ్ ప్రభృతులు సాంకేతికవర్గం.

తొలి సైకలాజికల్ చిత్రం నిమజ్జనం

"అతి ఆచార పరాయణత్వం గల ఒక బ్రాహ్మణ కుటుంబంలో జరిగిన ఉపోద్ఘాతమైన సంఘటన ఆధారంగా రచింపబడుతున్న సెల్యులాయిడ్ కావ్యం — నిమజ్జనం," అన్నారు రెడ్ రోజ్ ఆర్ట్ పిక్చర్స్ వారి చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న బి. ఎస్. నారాయణ. ఈ చిత్ర నిర్మాత — జర్నలిస్టు, ఎం. ఎల్. సి., అయిన కె. కేశవరావు "కథను ఆహ్లాదకరంగా, సూటిగా, సునిశితంగా చెప్పడం మా ప్రధానోద్దేశ్యం," అన్నారు. ఈ అవగాహన పుష్కరాలకు కొత్తకోణంలో సరికొత్త పంథాలో చిత్రాలను అందించడానికి ఈ నూతన సత్సరంలో ముమ్మరంగా ప్రయత్నాలు చేయడం మొదలెపాం. శారద, శోభనుబాబు, చక్రపాణి, ఎం. వి. రామారావు ప్రభృతులు "నిమజ్జనం"లో పాత్రధారులు. బినాన్ ఛాయాగ్రాహకుడు.

త్రిమూర్తి కంబైన్స్ తొలి చిత్రానికి స్టూడియో ఫ్లోర్ బయట కుగ్రామం సెట్

వాహిని స్టూడియో పదవ ఫ్లోర్ బయట ఖాళీ ప్రదేశంలో దాదాపు 120 సుడికెలతో ఒక కుగ్రామం సెట్ వేశారు. "ఇక్కడ ఈ నెల 6 నుంచి 8 వరకు షూటింగ్ జరుగుతుంది. "ఇప్పుడు 9 వ ఫ్లోర్‌లో క్లబ్ డాన్స్ షూటింగ్ వుంది. రండి !" అంటూ ఆహ్వానించాడు పి. బాబ్జీ. ఆయనతో కలిసి యు. సూర్యనారాయణబాబు ఈ వర్ణ చిత్రాన్ని కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వంలో నిర్మిస్తున్నారు. క్లబ్ సెట్‌లో "నాలో వుందిరా నా సొగసు. నా పొంగుకే ఎవరూ తగరు" అనే అద్భుత గీతాన్ని కృష్ణ, జయమాలిని, అల్లురామలింగయ్యలపై చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రంలో ఇంకా జయప్రద, సత్యనారాయణ, మోహన్‌బాబు, నాగభూషణం, పద్మనాభం, ప్రసాద్‌బాబు, త్యాగరాజు, రావికొండలరావు, భాస్కరరెడ్డి, ఇందు, పండరీబాయి నటిస్తున్నారు. మాటలు, సంగీతం, పాట, శిల్పం శాఖలను భమిడిపాటి, సత్యం, పుష్పాల గోపీకృష్ణ, ఎస్. కృష్ణారావు నిర్వహిస్తున్నారు.

శతదినోత్సవాలు

ఈ నెల 6 న "శివరంజని" శతదినోత్సవం అనంతరం వందరోజుల వేడుకలు జరుపుకోబోయే దాసరి దర్శకత్వం నెరపిన మరో చిత్రం విజయమాధవీ వారి "కటకటాల రుద్రయ్య". గత సంవత్సరం ఘనవిజయం సాధించిన ఈ స్కోప్ కలర్ చిత్రం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, తెనాలి, నెల్లూరు కేంద్రాలలో వందరోజులు అధిగమించే సందర్భంగా ఈ నెల 21 న మద్రాసు విజయా గార్డెన్స్‌లో శతదినోత్సవం భారీయెత్తున జరుగుతుంది. డాక్టర్ ఎ. ఎన్. ఆర్. అధ్యక్షత వహిస్తారు. జితేంద్ర ముఖ్య అతిథి. నటీనటులకు, సాంకేతిక నిపుణులకు శివాజీగణేశన్ మొమెంటోలు అందజేస్తారు.

బాపు దర్శకత్వం వహించిన జయకృష్ణా మూవీస్ "మన వూరి పాండవులు" శతదినోత్సవం ఫిబ్రవరి 17 న. ఈ సందర్భంగా బాపు వంద చిత్రోత్సవం ఫిబ్రవరి 11 నుంచి 18 వరకు హైదరాబాద్‌లో జరుగుతుంది. బాపు దర్శకత్వం వహించిన 8 చిత్రాలను రోజుకొకటి చొప్పున శాంతి థియేటర్‌లో ప్రదర్శిస్తారు.

"ఇదేంటి బాబూ! మళ్ళీ హోటలా! ఇంత ఇల్లు మాకుంటే నువ్వు ఊరులో ఏ గదిలోనో వుండడమేం ఖర్మ. ఇక్కడే వుండువుగాని నా వంట బాగుందన్నావుగా, అందుకే మి అమ్మగారిలా చేసే నా వంట తింటూ యిక్కడే వుండిపో — మాకేం ఇబ్బందివుండదు," అని విశాలాక్షి తన ఉద్దేశం చెప్పింది.

"వినోదమూర్తిగారు యిక్కడ వుంటేనే మంచిది. ఆయన స్వయంగా అన్నివిషయాలు చూసుకునేందుకు వీలుంటుంది. మాటిమాటికి దూరంగావున్న ఊరు నుంచి రావడం ఆతనికి ఇబ్బందిగా వుంటుంది, మనకీ చిక్కుగానే వుంటుంది," అని సుకుమార్ అన్నాడు.

వినోదమూర్తి లావణ్యవైపు చూసేడు 'ఏ ఎత్తుగడలు కనిపెట్టేనులే,' అన్నట్లు సోళనగా చూసి తల తిప్పుకుంది లావణ్య. వినోద్ చిరునవ్వు చిలికిస్తూ ఊరుకున్నాడు

"అబ్బాయి వినోద్ ... నేను నీ వెజిటబుల్ ఫారమ్‌కి ఏమీ మదుపు పెట్టలేను మరి ఆలోచించుకో"

"మీరు మదుపుపెట్టడం దేనికి? ఈ తోట మిది మీ తోటను వినియోగపర్చడానికి నాకు అనుమతిస్తే చాలు — మిగతా విషయాలను నేను చూసుకుంటాను మీరు, సుకుమార్ నా ప్రక్కన వుండండి డబ్బు సంగతి నేను చూసుకుంటా"

"మరి నేనో?" గోపీ కుతూహలంగా అడిగేడు

"నువ్వు మీ చిన్నక్క వనజ రేపటినుండి బుద్ధిగా స్కూలుకు వెళ్ళిపోతుండాలి," అని వినోద్ అనగానే మళ్ళీ గాభరాపడి పిల్లలు తల్లి ఒకరి ముఖా లొకరు చూసుకున్నారు తండ్రి తలదించుకున్నాడు తమ పరిస్థితులు ఏవిధంగా వినోద్‌కి తెలియ జేయడం! మంచి బట్టలులేవు, పుస్తకాలులేవు స్కూలుకు వెళ్ళేదెలా? అందరి అంతరంగంలో ఇదే ప్రశ్న. ఒక్క గోపీయే ఏ చింతాలేకుండా వున్నాడు ఉషారుగా

"వినోద్! మరి ఈ వెయ్యిరూపాయల్ని ఎక్కడ తీర్చడమెలా? ఇందులో నేను ఆరువందలఏభై బాకీంక్రింద ప్రొద్దున్న ఇచ్చేసేను మిగతా మూడువందలఏభై ఇదిగో తీసుకో," అని భూషణం తిరిగి ఇవ్వబోయేడు

"అదికాదు సార్ — మన ఈ కాంట్రాక్టుకు ఎడ్వాన్సుగా ఈ వెయ్యి మీకిచ్చేను అంతే మళ్ళీ ఈ మూడువందలఏభై నాకివ్వడం యెందుకు? వెయ్యిరూపాయలంటే రౌండుఫిగరు, జ్ఞాపక ముంటుంది నాకు — వుంచండి. తరువాత ఈ కూరగాయల ఫారమ్‌మీద వచ్చిన లాభాలలో సర్దుకుందాం. నేను మీకు వూరకే యివ్వలేదు మి తోటను నాకిచ్చేరుగా అందుకే నేనేది చేసినా వ్యాపార దృష్టితోనే చేస్తాను," అని నవ్వుతూ అక్కడనుండి లేచిపోయేడు

కాని అతని వ్యాపారదృష్టితో ఎవ్వరికీ అంతగా నమ్మకం కుదరలేదు. ముఖ్యంగా పెద్దకూతురు లావణ్యకి వినోదమూర్తిపై విశ్వాసంలేదు. అతడు ఏదో పెద్ద యెత్తుగడలో వున్నాడని ఆమె భావన విశాలాక్షికి మాత్రం

జీవిత మాధుర్యం

[23వ పేజీ తరువాయి]

ఆ అబ్బాయి దేముడులాంటివాడని, కుటుంబ సభ్యులందర్నీ మృత్యువు నుండి కాపాడి జీవితానికి ఓ మార్గం ఏర్పరుస్తున్న దైవస్వరూపుడని నమ్మకం అందుకే వినోద్ మీద ఆమెకు అంత వాత్సల్యం భూషణంకు అంతా అయోమయంగా వుంది.

"నేను అలా వూళ్ళోకి వెళ్ళి మోటారు సైకిలు పార్ట్సు కొనుక్కొనివస్తానండీ," అని బజారుకు పోయే త్రోవను వాళ్ళను అడిగి తెల్సుకుని వూరులోకి బయలుదేరేడు

ఆ కుటుంబంలోనివారందరికీ కలో, నిజమో తెలియని పరిస్థితి అయింది చేతిలోకి మూడువందలఏభై వచ్చేసరికి భూషణంలో కొత్త శక్తి వచ్చింది.

"విశాలా! వినోద్ చెప్పినది నిజమే గోపీని, వనజను మళ్ళీ స్కూలులో చేర్పిస్తాను. సాయంత్రం వెళ్ళి ఇద్దరికీ రెండేసి జతల బట్టల్ని కొనితెస్తాను గోపీకి ఆరవ తరగతి పుస్తకాలు, వనజకు తొమ్మిదవ తరగతి పుస్తకాలు తెస్తాను ఆగిపోయిన వాళ్ల చదువును మళ్ళీ కొనసాగిస్తాం

మనకి ధైర్యం చెప్పడానికి వినోద్ ఉన్నాడు ఆ అబ్బాయి చెప్పినట్లే చేద్దాం"

భూషణం కొత్త ఉత్సాహంతో చెప్పకు పోతుంటే విశాలాక్షికి ఆనందంతో కళ్ళు చెమర్చేయి

పిల్లలు గోపీ, వనజలకు మళ్ళీ స్కూలు, మళ్ళీ పిల్లలందరిమధ్య సరదాగా తిరగొచ్చు అన్న ఆశ కలగగానే ఎంతో ఆనందం కల్గింది లావణ్యకు ఇంట్లో మళ్ళీ చేతినిండా పని తగలగానే ఉత్సాహంగా లేచింది.

మధ్యాహ్నం నాలుగు గంటల సమయానికి వినోదమూర్తి బజారునుండి వచ్చేడు వచ్చేటప్పుడు కొలతలకు పెద్ద టేపు, దస్తా తెల్లకాగితాలు, కొన్ని తెలుగు మాగజైన్సు, అగ్రికల్చరల్ ఆఫీసు నుండి ఒక ఇన్‌స్పెక్టరుని తీసుకుని వచ్చేడు. ఆ సరికి భూషణం ఇంటివద్దే ఉన్నాడు

"భూషణంగారూ! ఈయన ఈ ఊరిలోని అగ్రికల్చరల్ ఆఫీసులోని డిమాన్‌స్ట్రేటరు. మనం అనుకున్న కూరగాయల ఫారమ్ గురించి వీరి సలహా తీసుకోడం మనకు ఎంతైనా అవసరం ఏఏ కాలాల్లో ఏఏ కూరగాయలు కాయించేది, ఎరువులు, విత్తనాలు, ఎండ, నీటి అవసరాల గురించి శర్మగారినుండి తెల్సుకోవాలి రండి మన తోట చూపిద్దాం," అని భూషణాన్ని తీసుకుని తోటలోనికి వెళ్ళేడు

"శర్మగారూ! ఈ ఎడమ భాగంలో నూతి చుట్టూ ఉన్న స్థలంలో కూరగాయల ఫారమ్ పెడితే బాగుంటుందనుకుంటున్నాను గేటునుండి ఇంటి ద్వారం వరకూ లారీలు, బండ్లు రావడానికి ఈ రోడ్డును వదిలేసి, ఆ కుడివైపు ఉన్న స్థలంలో తరువాత ఏదైనా చిన్న కుటీర పరిశ్రమ పెడ్దామనుకుంటున్నాము మీ ఉద్దేశము తెలియ జేస్తే మాకు సహాయంగా వుంటుంది"

శర్మగారు ఆ తోటంతట్నీ పరికించిచూసేరు నూతిచుట్టు ఉన్న స్థలంలో మూడుచోట్ల తను వెంటతెచ్చిన మనిషిచేత అడుగున్నర లోతువరకు త్రవ్వించి మట్టిని పరిశీలించేరు. అలాగే కుడివైపు నున్న స్థలంలోకూడ రెండుచోట్ల త్రవ్వించి మట్టిని చూసేరు.

"వినోదమూర్తిగారూ — మీ ఉద్దేశమే సరైనది. ఈ బావి ఉండడంవల్ల ఈ పరిసర స్థలం తేమగానే ఉంటుంది ఈ మట్టిలో సున్నపు పాళ్ళు చాల తక్కువ. తరువాత ఈ మట్టిని లాబ్‌లో టెస్టు చేసి వివరంగా చెప్తాను ఇప్పుడు ప్రస్తుతం రంగును, జిగురునుబట్టి చెప్తున్నాను. అందుచేత మీరు అనుకునేటట్లు ఈ భాగంలో కూరగాయల్ని పండించొచ్చు కాని ఒక్కటే లోపం. ఈ స్థలంలో సూర్యకాంతి అంతగా పడటంలేదు. అందుచేత ఈ చెట్లను కొట్టించివేస్తేగాని ప్రయోజనముండదు ఈచెట్లుకూడ చాలమట్టుకు ఎండిపోయినవే కొట్టించివేయడమే మంచిది. చెట్లను కొట్టించేసిన తరువాత ఆ మొదళ్ళను రెండున్నర అడుగుల లోతువరకు త్రవ్వించి తీసివేయాలి. తరువాత ఈ స్థలాన్నంతా బాగా దున్నించి మట్టిని తిరగవేయాలి. ప్రస్తుతం రాబోయే సీజనుకు పనికివచ్చేటట్లు, కాబేజీ, కాలీఫ్లవరు, నూలుకోలు, టమాటా వెయ్యడం మంచిది. మీకు కావాలంటే మంచి నారును తెప్పించి ఇస్తా. తరువాత ఏఏ ఎరువులు వాడవలెంది, ఎంతెంత వాడవలెంది ఆఫీసుకు వస్తే చెప్తాను."

"నీరు ఎక్కువగా పోయవల్సివుంటుందా?" వినోద్ ప్రశ్నించేడు.

"అంత ఎక్కువ అవుసరముండదు — గాని నేల ఎండిపోకూడదు. నేను చెప్పిన కూరగాయలు కాయించడానికి, ఈ స్థలాన్ని నాగలితో దున్నించేక గట్లు ఒక క్రమంలో కట్టి, గట్లమ్మట నారును మూరెడేసి దూరంకు ఒక్కొక్కటి నాటుకుంటూ పోవాలి. ఆ గట్ల మధ్య నున్న నాగటి చాలుల్లో నీళ్ళు పోయాలి. ఆవిధంగా మట్టిని తేమగా నుంచాలి. మొక్క ఎదుగుతున్నకొద్దీ నీటి అవుసరం ఎక్కువౌతుంది"

"చాలా థాంక్సండీ — మధ్య మధ్య మీ సలహా, సహకారం మాకెంతో అవుసరముంటుంది."

"దానికేంలెండి. ముందు మీరీ స్థలాన్ని బాగుచేయించిన తరువాత మా ఆఫీసుకు వస్తే నారు సంగతి మాట్లాడుదాం."

శర్మగారు వద్దంటున్నా బలవంతంచేసి

ఇరవై రూపాయలు ఖర్చులకని ఇచ్చి వినోదమూర్తి అతడ్ని పంపించి భూషణంగార్ని కదిపేడు.

"భూషణంగారూ! మీరేమీ మాట్లాడడం లేదు మీకు నా పథకం నచ్చలేదా? అయితే చెప్పండి — ఇంకేదైనా ఆలోచిద్దాం."

"అబ్బే! అదేంకాదు నేను వేరేగా ఏదో ఆలోచిస్తున్నాను."

"ఈ చెట్లను కొట్టించేయడం మీకు బాధగానే వుండొచ్చు, నాకు తెల్సు. మీ అబ్బాయి చెప్పేడు ఈ చెట్లను మీ తాతగారు ఎంతో ప్రేమతో పెంచేవారని."

"బాబూ! దానికేం — ఇవి వుండి నాకేనాడు ఏ రక్షణ కల్పించలేదు. నీ ఇష్టం కొట్టించెయ్యి. కాని వీటన్నిటికీ చాల డబ్బు అవుసరమవుతుందను కొంటున్నాను — ఎలా?"

"బ్యాంకులు చాల సహాయం చేస్తున్నాయి, పైగా నాదగ్గర కొంత డబ్బుంది. నేనిప్పుడు నా యాత్రను ఆపుకున్నాను గనుక ఈ డబ్బు అవుసరం నాకిప్పుడు లేదు సార్! డబ్బు గురించి మీరు చింతపెట్టుకోకండి. ఆ బాధంతా నాది. నష్టమొస్తే పైసలతో నేనే తీర్చుకుంటాను. ఏమైనా అప్పులు చేయవలసివుంటే నా పేరుమీదే చేస్తాను మాటవరసకైనా అప్పు తీసుకునేటప్పుడు మీ పేరును చెప్పను మీకేవిధమైన యిబ్బందినీ కల్గించను — సరేనా?"

"నాయనా వినోద్! నామీద నాకు నమ్మకం లేకపోబట్టే ఏవేవో సందేహాలు భయాలు నాకు కల్గుతుంటాయి. నువ్వు వాటివేమీ పట్టించుకోకు. నాకన్నా నీకే మంచి గుండెనిబ్బరమున్నట్లుంది. నీకేది మంచిదనితోస్తే అలా చెయ్యి నా అనుమతి, సహకారం నీకెప్పుడూ వుంటుంది నేను నష్టపోవ డానికి నాకు మరేమి మిగలలేదు. ఏదైనా నాకు లాభమేగాని నష్టంకాదు"

"అలాగన్నారు బాగుంది. చూడండి! ఈ పాడుబడిన తోటలో బంగారం పండిస్తాను." వినోద్, భూషణం మరోసారి ఆ తోటంతట్నీ పరికించేరు.

"భూషణంగారూ! రేపే ఈ చెట్లను కొట్టించే ఏర్పాటు చెయ్యండి. నాకు ఈ ఊరు కొత్తగనుక మీకు తెల్సినవాళ్ళెవరైనా ఉంటే ఈ చెట్లను కొట్టడానికి పిలిపించండి కొట్టిన చెట్లను తరువాత వేలం వేసి అమ్మేద్దాం."

"అలాగే బాబూ — రేపే సుకుమార్‌ని పంపి మనుష్యులను తెప్పిస్తాను. పద, మీ అత్తయ్య నీకు కాఫీ ఇవ్వడానికి ఇందాకటినుండి వేచివుంది."

వినోద్ ఉత్సాహంగా ఇంట్లోకి వచ్చేడు. కళ్ళు లావణ్యకోసం వెతుకుతున్నాయి. విశాలాక్షి రెండు దోసెలు చేసి తెచ్చిచ్చింది. వినోద్‌కి ఆకలిగా వుండడంచేత వాటిని తీసుకున్నాడు. ఆమె ఇచ్చిన కాఫీ త్రాగేసి, మోటారుసైకిలుని మరమ్మత్తు చేయడానికి తోటలోనికి వెళ్ళేడు. ఆ సరికి బజారు నుండి మెకానిక్కు వచ్చేడు. ఇద్దరూ కలిసి, కొనితెచ్చిన సామానుతో ఆ పనిలో నిమగ్నులయేరు.

భూషణం కొత్త ఉత్సాహంతో పదిహేను రోజుల తరువాత ఇల్లు విడచి మొదటిసారి బజారుకు

జీవిత మాధుర్యం

బయలుదేరేడు, పిల్లలకు బట్టలు పుస్తకాలు కొనితేవడానికి. సుకుమార్ ఊళ్ళోకి స్నేహితుడిని కలియడానికి వెళ్ళేడు. గోపీనాథ్ వినోద్ దగ్గరే కూర్చున్నాడు. వినోద్‌కి ఏదో వెల్తిగా వుంది రెండు మూడు సార్లు ఇంటివైపు చూసేడుగాని లావణ్య కనుపించలేదు. ఏదో వస్తువు కావల్సివచ్చి మేడపైనున్న తన గదిలోకి వెళ్ళివచ్చేడుగాని లావణ్య కనుపించలేదు. మరి ఉండబట్టలేక గోపీని కాస్త దూరంగా పిలిచి అడిగేడు -

"గోపీ — మీ పెద్దక్క ఇంట్లో కనిపించ లేదేమిటి?"

"మా లావణ్యక్క పెరట్లో బట్టలకి సబ్బు రాస్తూందండీ. బట్టలన్నీ మాసిపోయేయిగా, అందుకని."

వినోద్ మనస్సు బాధపడింది. కాని ఈ పరిస్థితులలో తను తొందరపడకూడదు. వాళ్ళ ఆత్మగౌరవం దెబ్బతినకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. మరో గంటకు మోటారుసైకిలు బాగయింది. ఆ సరికి చీకటి బాగానే వ్యాపించింది. మోటారుసైకిలుని వరండా ఎక్కించి స్టాండువేసి ఉంచేడు మేడమీద తన గదిలోకి వెళ్తుంటే, అప్పుడే తన గదిలోంచి వస్తున్న లావణ్య ఎదురైంది చిరుగులతో వున్న మరో చీర కట్టుకునుంది తల చిందరవందరగా వుంది సాయంత్రమంతా పని చేయడంవల్ల ముఖంలో అలసట కనిపిస్తున్నది. కళ్ళలో మాత్రం కొత్త జీవం, ఉత్సాహం తొణికిసలాడుతున్నది. లావణ్య చక్కగా ముస్తాబై సిల్కు చీర కట్టుకుంటే ఇంకా అందంగా వుంటుందని వినోద్ ఊహించుకున్నాడు ఇప్పటికీ చుట్టలో మాణిక్యంలా మెరిసిపోతూంది వినోద్ తదేకంగా తనని చూడడం లావణ్యకు సిగ్గును కల్గించింది, చిరాకు కల్గింది.

"లావణ్యగారూ! యివాళ ఊళ్ళోకి వెళ్ళినప్పుడు తెలుగు వారపత్రికలు, మాసపత్రికలు కొనితెచ్చేను. మీరు చదువుతారా ఇస్తాను."

"నాకు ఒద్దు," అని చెప్పుదామనుకుంది, కాని సభ్యతగా నుండదని — "మీరు చదివేసిం తరువాత ఆ పత్రికలను హాలులో టేబిలుమీ దుంచండి తరువాత నేను చదువుతాను," అని వినోద్ ప్రక్కనుంచి త్వరగా నడచుకుని వెళ్ళిపోయింది.

లావణ్య ఎప్పుడూ గంభీరంగా వుంటుంది. ఆమె మనస్సులో ఏమి భావిస్తున్నది ఎవ్వరికీ అంత సులువుగా తెలియనివ్వదు. తల్లికి ఇంటి పనుల్లో చాల సహాయపడ్తుంది. ఇంటి పరిస్థితులు, తమ ఆర్థిక స్థితి ఆమెకు తెల్సినంతగా మిగతా పిల్లలకు తెలియదు. ఒకనాడు బాగా బ్రతికి యిప్పుడు హీన స్థితికి వచ్చిన కుటుంబ సభ్యురాలుగా ఆమె ఆ దైన్యాన్ని పంచుకోడమేగాక తొందరపడి ఆ స్థితికి కారకులుగా తన తండ్రినిగాని, ప్రత్యర్థులుగా నిల్చిన కొందరి వ్యాపారుల్నిగాని ఆమె ఏనాడూ మనస్సులోనైనా ద్వేషించలేదు ఎన్నో సంఘటనల పర్యవసానమే ఈనాటి ఆ కుటుంబ బీదరికమని ఆమె భావిస్తుంది. అందుకే ఆ తండ్రి మరేమార్గము తోచక, ఆ కుటుంబాన్ని ఓ దరికి చేర్చలేక ఆ హేయమైన బ్రతుకును తుదముట్టించడానికి ప్రయత్నం చేసినప్పుడు లావణ్య తన ఆమోదాన్ని వ్యక్తపరచింది.

తుది క్షణం వరకు లావణ్యకు ఒక విషయం ఆశ్చర్యకరంగా వుండిపోయింది. ఓ వ్యక్తి ప్రాణం అంత త్వరగా పోగలదా! ఓ వ్యక్తి జీవితం అంత సూక్ష్మంగా బూడిదైపోతుందా! ఆ ఆశ్చర్యాన్నుంచి పూర్తిగా తేరుకోకమునుపే, ఆ శరీరం అగ్నిపాలు కాకుండా మళ్ళీ జీవంపోసుకుని పయనం మొదలెట్టింది అందుకే ఆ అనుభవం, ఆ విషం కురిసిన రాత్రి ఆమె మనస్సులో ఓ స్తబ్ధతను కల్గించింది ఎవ్వరూ చేయూతనివ్వకపోబట్టేకదా, అట్లాంటి విషమ పరిస్థితి ఏర్పడింది. ఎవ్వరూ సహాయంచేయని పరిస్థితుల్లో హఠాత్తుగా ఈ వినోదమూర్తి వచ్చి సహాయపడడానికి సంసిద్ధుడవగానే, ఆమె పూర్తిగా అతడ్ని విశ్వసించలేకపోతూంది. ఆమె మనస్సులో ఓ విధమైన కాఠిన్యం చోటుచేసుకుంది. ఈ ప్రపంచంమీద, అందులోని మనుష్యుల గురించి ఆమె మదిలో ఎన్నో సందేహాలు మిగిలిపోయేయి. ఆమె పూర్తిగా ఆ మగతనిద్రనుండి మేల్కొనలేదు.

వయస్సులో చిన్నవాడైనా, తన పరిస్థితుల ప్రాబల్యంవల్ల అనుభవజ్ఞుడు, విజ్ఞానవంతుడు అయిన వినోదమూర్తి ఆమె మనస్థితిని కొంత అవగాహన చేసుకోగల్గేడు. అందుకే చిరునవ్వుతో తన గదిలోకి పోయి, తను తెచ్చిన పత్రికల్ని చదువుకుంటూ కూర్చున్నాడు.

సుకుమార్ మనోగతి మరోలాగుంది. ఆ చిన్న వయస్సులో ప్రతి విషయం మనస్సుపై తన ప్రభావాన్ని చూపుతుంది. ఎంత త్వరగా అఘాతం కల్గుతుందో, అంత త్వరగ గాయాలు మానుతాయి. ఆ వయస్సులో మనస్సు రబ్బరు లాంటిది — ఎంతగా సాగినా మళ్ళీ యథాస్థితికి అంత త్వరితంగా వచ్చేయగలదు. సుకుమార్ ఇప్పుడు ఆశ్చర్యపోతున్నాడు — తనేనా రాత్రి ఆత్మహత్యకు పూనుకున్నాడు! ఎంత అవివేకం! ఇప్పుడు తల్చుకుంటేనే చాల సిగ్గుగా వుంది. తనకన్న మహా ఉంటే ఏడెనిమిదేళ్ళు పెద్ద అయిన వినోదమూర్తి మనోబలం తనకు లేదేమి. వినోద మూర్తిని చూస్తే జీవితాన్ని చిరునవ్వుతో గడిపేయగల స్థోమత ఉన్నవాడిలా వున్నాడు. తను తన బ్రతుకును ఆ విధంగా మలచుకోవాలి. ఆ చిరునవ్వును, ఆ చిరునవ్వు వెనుకనున్న మనోబలాన్ని అలవరచుకోవాలి అప్పుడే బ్రతుకులో సందేహాలుండవు; భయాలు దూరమవుతాయి. జీవితమార్గాన్ని వినోద్ సలహాపై వెతుక్కోవాలి. గుండె నిబ్బరంతో ముందుకు సాగిపోవాలి. వినోద్ తమ కుటుంబానికి మార్గదర్శకుడవుతున్నాడు. తను అతనితో సహకరిస్తే, అతనితోపాటు శ్రమిస్తే జీవితపథంలోని ఈ ముళ్ళు, ఈ రాళ్ళు ప్రక్కకు నెట్టివేయబడతాయి. సుకుమార్ ఇన్నాళ్ళకు ఒక తీరుగా ఆలోచించగల్గుతున్నాడు.

[ఇంకా వుంది]

పెరుగుతున్న సంవత్సరాలు

కాల్షియం-శాండోజ్®


సంవత్సరాలు







ఇప్పుడు అమోఘమైన కొత్త ప్యాక్ లో దొరుకుతోంది. ఎక్కువ ధర పెట్టకుండానే.



పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు. అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి. విటమిన్ సి, డి మరియు బి^{12}తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్లల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెపీలా సువాసన ఉంది

కాల్షియం-శాండోజ్ స్విట్జర్‌లాండ్‌లోని శాండోజ్ వారు రూపొందించినది, ప్రపంచంలోని అత్యుత్తమమైన కాల్షియం.

కాల్షియం-శాండోజ్®

గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/26 TEL



ఎడమనుంచి కుడికి: శ్రీయుతులు బాపు, ఎ.ఎ. నజరత్ (భారతదేశానికి ఆక్టింగ్ హైకమిషనర్), కెన్‌వాషిన్ (బ్రిటిష్ ఫిలిమ్ థియేటర్‌సంస్థకి డైరెక్టర్), డా. జి. కృష్ణమూర్తి (బ్రిటన్‌లో ఆంధ్రా కల్చరల్ ఎసోసియేషన్‌కి అధ్యక్షులు), డేవిడ్ రాబిన్‌సన్ (టయిమ్స్ పత్రికయొక్క సినిమా విమర్శకుడు.)

లండన్‌లో బాపు బొమ్మలు

ఈమధ్యే లండన్‌లో ''సీతాకళ్యాణం'' సినిమా ప్రదర్శించారు. అప్పుడే దర్శకుడు శ్రీ బాపు కూడా అక్కడికి వచ్చారు. శ్రీ బాపు సినిమా దర్శకుడుగా కన్నా చిత్రకారుడుగానే చాలామందికి తెలుసు అంటే తప్పులేదేమో! ఆయన గీసిన, చేసిన బొమ్మల ప్రదర్శన ఒకదానిని లండన్‌లో ''ఆంధ్రా కల్చరల్ ఎసోసియేషన్ యు. కె.'' వారు, బ్రిటిష్ ఫిలిమ్ థియేటర్‌వారితో కలిసి ఏర్పాటుచేశారు.

చిత్ర ప్రదర్శనకి బ్రిటన్‌లో భారతదేశం ఆక్టింగ్ హైకమీషనర్ శ్రీ నజరత్ ప్రారంభోత్సవం చేశారు. ఈ పేజీలో ప్రదర్శన తాలూకు ఫొటో ఒకటి, ఆహ్వాన పత్రిక నకలు ఒకటి పడుతున్నాయి. తెలుగు దేశంలో శ్రీ బాపు పేరు అందరికీ తెలుసు. విదేశాలలో ఉంటూ తెలుగుని మర్చిపోని వారికి ఎందరికో కూడా ఆయన పేరు ఎన్నో జ్ఞాపకాలని తీసుకురాగలదు. ''బాపు బొమ్మలు'' అందానికే ఒక ప్రమాణాన్ని సృష్టించాయని ఎంతమంది ఆంధ్రులు అనుకోలేదు? లండన్‌లో వాటిని చూసినవారికి అందమయిన అనుభూతులు ఎన్నో కలిగి ఉండాలి—ఆయనని గురించి తెలిసిన వారి సంగతి సరేసరి, తెలియనివారికి కూడా! [ఒ.వి.]



The pleasure of your company
is requested at a
RECEPTION
on Thursday 7 December 1978
AT
The National Film Theatre
South Bank, London S.E.1
3.30 - 4.30 P.M.
on the occasion of the pre-view of
the first Graphic Art Exhibition
of the works of the
renowned Indian Film Director and Artist


BAPU

Wine

The Exhibition is open for the
public from 8- December- 2 Jan 1979
11.30 a.m. - 11.00 p.m.
every day including Sundays
Admission Free
ANDHRA CULTURAL ASSOCIATION U.K.
in collaboration with
THE NATIONAL FILM THEATRE


చూడండి...
సర్వోత్తమ తెలుపుకోసం రానిపాల్®


Ranipal®
whitener for cottons


Ranipal®-S
whitener for synthetics and blends

మొదటి ఆట సినిమా

ఉన్నవ
మదనమోహనరావు



తెల్లవారేసరికి తలంటిపోసుకొని, పట్టు చీర ధరించి, కాళ్ళకు పసుపుపూసికొని, నుదుటను పావలా కాసంత తిలకంతో, అక్షతలు కాసిని భర్త చేతిలో వుంచి, వంగి పాదాలకు నమస్కరిస్తున్న బాలను చూసి ఆశ్చర్యపోయాడు సదరు భర్త రంగారావు

చేతిలో వుంచిన అక్షతలు భార్య తల మీద జల్లి, 'ఏమిటీ విపరీతం ? ఎందుకీ అకాల పతిభక్తి ? ఏ కోరిక సాధించటానికీ ప్రయాస ? బాలామణీ ?' అన్నాడు రంగారావు నాటకం ఫక్కీలో

'పోండి ! మీకన్నీ వేళాకోళం ! ఈవేళ నేను కాపురానికి వచ్చినరోజు ! అందుకని తలంటిపోసికొని నమస్కరించాను ! అంతే!' అని వెళ్ళిపోబోతున్న భార్య చెయిపట్టుకొని లాగి 'ఏమిటీ ! నీవు కాపురానికి వచ్చిన శుభదినమా ఈ రోజు ! మరి అయితే నీ హార్తి దండాలు ఏవరిక్కావాలోయ్ ! ఏదీ ! ఒక ము...' అంటున్న రంగారావును విడిపించుకొని వంట యింట్లోకి పోయింది బాల.

*   *   *

''సాయంత్రం పెందరాళే రండి ! పిక్చరుకు పోదాం ! అంతగా కాకపోతే మధ్యాహ్నం నుంచి సెలవన్నా పెట్టిరండి!'' అన్నది ఆఫీసుకు వెళ్ళబోతున్న భర్త చేతికి టిఫిన్ బాక్స్ అందిస్తూ !

'దేవిగారి ఆజ్ఞ అయింతరువాత దానిని ఉల్లంఘించటమా! అలాగే!' అని భయాన్ని అభినయిస్తున్న భర్తను చూసి చిన్నగా నవ్వుకొంది బాల.

అన్నమాట ప్రకారం సాయంత్రం ఒక గంట పర్మిషన్ తీసికొని ముందుగానే యింటికి వచ్చాడు రంగారావు.

కాఫీ-ఫలహారాలు ముగించుకొని అరగంటలో ఇద్దరూ తయారయ్యారు హుషారుగా.

బాల కాపురానికి వచ్చి సరిగా ఏడాది అయింది. ఈ యేడాదీ క్షణంలా గడిచిపోయింది యిరువురికీ !

ఆటోలో వెళ్ళదామా ! లేక బస్సులో వెళ్ళదామా అని రంగారావు ఆలోచిస్తుండగా — యింతలో తలుపు తట్టిన చప్పుడయింది.

రంగారావు వెళ్ళి తలుపు తెరిచాడు ! ఎదురుగా గుర్నాథం కనిపించాడు ! 'రండి!' అంటూ లోపలికి ఆహ్వానించి కుర్చీ చూపించాడు రంగారావు. గుర్నాథం తన ఆఫీసులోనే మరో సెక్షన్‌లో యు. డి. గా పని చేస్తున్నాడు.

'ఎక్కడికో బయలుదేర బోతున్నట్టున్నారే ! అన్నాడు గుర్నాథం; గది పరిశీలనగా చూస్తూ !

'ఏంలేదు ! అలా పిక్చర్‌కి పోదామని !' సంజాయిషీ యిచ్చుకొన్న వాడిలాగే సమాధానం చెప్పాడు రంగారావు.

ఆ సమయంలో గుర్నాథం వచ్చినందుకు బాలకు కోపంవచ్చింది ! అది గమనించిన రంగారావు జాలిగా బాలవైపు చూసి అతిథి మర్యాదకై కాఫీ పెట్టమని సంజ్ఞ చేశాడు.

'ఏదో పనిమీద వచ్చినట్టున్నారు ?' అడిగాడు రంగారావు లోలోపల టైము అయిపోతున్నందుకు బాధ పడుతూ.

'అవునోయ్! రంగారావు! చాల అవసరమైన పనిమీదనే వచ్చాను!' అన్నాడు గుర్నాథం.

'ఏమిటి?' అన్నట్టు చూశాడు రంగారావు.

ఇంతలో కాఫీ చేసి తెచ్చింది బాల.

కాఫీ సిప్ చేస్తూ అసలు సంగతి బయట పెట్టాడు గుర్నాథం! ''ఏం లేదు ! రంగారావ్! నాకు అర్జంటుగా పదిహేను రూపాయలు కావాలి! ఆఫీసులో ఇద్దరి ముగ్గుర్ని, అడిగి చూశాను! లాభం లేకపోయింది. నెలాఖరు కదా. ఎవరి దగ్గరా లేదు. ఇంట్లో బియ్యం లేవు. ప్రొవిజన్

అన్నీ నిండుకొన్నాయి. ఇంకా రెండు రోజులు పోతేగాని జీతాలు రావు. నీమీదే ఆశ పెట్టుకొని వచ్చాను'' అన్నాడు దీనంగా.

రంగారావుకు పచ్చివెలక్కాయ గొంతువ పడ్డట్టయింది. తన దగ్గరకూడా ఎక్కువ లేవు. పదిహేను రూపాయలే వున్నాయి. ఇక ఎటూ రెండు రోజుల్లో జీతాలు అందుతాయనే ధీమాతో బాల సినిమాకు పోదామని అడిగిందే తడవుగా ఒప్పుకొన్నాడు.

'నా దగ్గర కూడ ఎక్కువ లేవు. పదిహేను రూపాయలే వున్నాయి. ఈవేళ బాల కాపురానికి వచ్చిన రోజు. అంచేత సినిమా ప్రోగ్రామ్ పెట్టుకున్నాం' అన్నాడు రంగారావు.

గుర్నాథం జాలిగా చూశాడు రంగారావు వైపు. 'ఇంట్లో సరుకులన్నీ నిండుకొన్నాయి. పొద్దున గూడ పిల్లలు సరిగా తినలేదు. నా కోసం ఎదురు చూస్తుంటారు' అన్నాడు దీనంగా.

రంగారావు హృదయం ద్రవించింది! ఒక వైపు సాటిమిత్రుడు తిండికిలేక అవస్థపడుతుంటే తను దర్జాగా సినిమాకు వెళ్ళటమా!

భార్య దగ్గరకి వెళ్ళి గుర్నాథం ఎందుకు వచ్చిందీ చెప్పాడు. బాల ముఖంలో సంతోషం మాయమయింది. సూర్యాస్తమయానికి ముడుచుకుపోయిన కమలంలా అయింది.

'ఈయనకు మనమే దొరికామా!'అన్నది విసుగ్గా.

'ఇద్దరి ముగ్గుర్ని అడిగి చూశాట్ట! ఎక్కడా దొరకలేదుట! పాపం!'

''పోనీ బియ్యం ఇవ్వమంటాడేమో అడగండి!' అన్నది బాల సమస్యను పరిష్కరిస్తూ—

రంగారావు ముందుగదిలో కూర్చున్న గుర్నాథంతో 'పోనీ బియ్యంఇవ్వమంటారా!' అని అడిగాడు.

''ఒక్క బియ్యంతో తీరేది కాదుగా రంగారావ్! బియ్యం కావాలి! బొగ్గులు కావాలి! నూనె కావాలి! పాలసీసాకుకావాలి! సమస్తం కావలిసిందేగా! పోనీలే మీరు బాధపడకండి! ఇంకెక్కడన్నా ప్రయత్నించి చూస్తాను!'' అన్నాడు గుర్నాథం నిరాశగా.

రంగారావు హృదయంలోని సున్నితమైన భాగం చివుక్కుమన్నది! మానవత్వం పొంగింది! జేబులోంచి పదిహేను రూపాయలు తీసి గుర్నాథం చేతిలో వుంచాడు.

''సరే! తీసికోండి! మా అవసరం కంటె మీ అవసరంప్రధానమైనది కదా!'' అంటూ.

గుర్నాథం ముఖం వెయ్యి వోల్టుల బల్బులా మెరిసింది. లేచి నిలబడ్డాడు. ''చాల చాల థాంక్స్ రంగారావ్! సమయానికి ఆదుకొన్నావు! జీతం రాగానే నీ డబ్బు తిరిగి యిచ్చేస్తాను. యింటిదగ్గర పిల్లలు నాకోసం ఎదురుచూస్తుంటారు! వస్తా!'' అని మరోసారి కృతజ్ఞతలు తెల్పి వెళ్ళిపోయాడు గుర్నాథం.

గుర్నాథం డబ్బు తీసుకొని వెళ్ళిపోవటం చూపిన బాలకు ఏడుపు వచ్చినంత పనయింది.

'నెలాఖరు దాకా సరిపడే సరకులు ఒకేసారి ఎందుకు తెచ్చుకోరో? ఇలా వాళ్ళనీ—వీళ్ళనీ బాధించకపోతే' మనసులోని మాట బయటకు వచ్చింది బాలకు.

రంగారావు పరిస్థితి అర్థంచేసికొన్నాడు. సినిమాకని పొద్దుట నుంచీ ఎదురు చూసి తీరా ప్రయాణమైనాక విరమించుకోవటం తనకూ బాధగానే వుంది. కాని ఏంచేస్తాం?

''చూడు బాలా! ఇది మహా నగరం. మనం అంటే ఇద్దరమే కాబట్టి నెలాఖరులో ఈ మాత్రమైనా డబ్బులు మిగిలినాయి. ఇద్దరు ముగ్గురు పిల్లలుంటే ఎన్ని ఇబ్బందులు! రోగాలనీ— మందులనీ ఎన్ని ఖర్చులో. సాటివాణ్ని కష్టంలో ఆదుకోవటంకన్న మించిన సంతోషం ఏముంది చెప్పు. పాపం! ఇంట్లో తిండికి లేక బాధపడుతుంటే చూస్తూ మనం సినిమాకు వెళ్ళటం ఏం బాగుంటుందీ!'' భార్యకు నచ్చచెప్పటానికి ప్రయత్నించాడురంగారావు.

'ఈయనకు మనమే దొరికామటండీ! మన సంతోషం అంతా పాడు చేశాడు' అంది బాల.

'సినిమా చూస్తేనే సంతోషమా బాలా! రేపు మనకు పిల్లలు కలిగితే మనకు మాత్రం అలాంటి అవసరం రాదని గ్యారంటీ ఏమిటి? ఇబ్బందిలో ఒకరికి సాయపడ్డామనే సంతృప్తి అయినా కలిగింది. అది చాలదూ! రేపు జీతం రాగానే వెళ్దాం సినిమాకి. సరేనా!' అంటూ చుబుకం పైకెత్తి కళ్ళలోకి చూస్తూ అన్నాడు రంగారావు.

'మీకు జీతాలు వచ్చేదాక ఆ సినిమా వుండొద్దూ! ఇవ్వాల్టితో ఆఖరుట!'అంది మూతిముడిచి పెట్టి బాల.

''పోనీ! మళ్ళా రాకపోతుందా! అప్పుడు చూదాం తప్పకుండా!''

'అప్పుడు మళ్ళీ ఇంకో స్నేహితుడు అప్పుకు రాడని నమ్మకం ఏమిటి?'అంటూ లోపలికి వెళ్ళి చీర మార్చుకోబోయింది బాల!

'అదేమిటి? చీర మార్చుకోవటం ఎందుకు? ఎలాగూ తయారై యెలాగూ వున్నాంగా యిద్దరమూను. పిక్చర్‌కి కాకపోతే అలా పబ్లిక్ గార్డెన్‌దాకావెళ్ళి కాసేపు కూర్చొని వద్దాం పద!' బతిమాలి ఎలాగో భార్యను ఒప్పించాడు రంగారావు.

ఇద్దరూ గార్డెన్ వైపు నడక సాగించారు కబుర్లు చెప్పుకుంటూ.

దారిలో మీరా టాకీసు కనిపించింది! ఆరోజే ఏదో పిక్చరు విడుదల అయింది కాబోలు! జనం విపరీతంగా వున్నారు — ఇసుక వేసినా రాలకుండా వున్నారు! ఆ జనాన్ని చూస్తూ కాసేపు నిలబడిపోయారు రంగారావు దంపతులు రోడ్డు మీద!

ఉన్నట్టుండి ''అటు చూడండి! ఆయనేగా ఇందాక మనింటికి వచ్చిన గుర్నాథంగారు!'' అంటూ వేలెత్తి చూపింది బాల, రెండు రూపాయల తొంభై పైసల బుకింగ్ దగ్గర క్యూలో ముగ్గురు పిల్లలతో నిలబడి టిక్కట్లకోసం తంటాలుపడుతున్న గుర్నాథాన్ని చూపిస్తూ.

రంగారావు ఆశ్చర్యంగా చూశాడు! నిజమే! బాల చెప్పినట్టు గుర్నాథమే! అతను పిల్లలతో క్యూలో నించున్నాడు! భార్య బయట నిలబడింది!

'ఇప్పుడే పోయి ఆ వెధవను నాలుగు దులిపిరానా?' అన్నాడురంగారావుఆవేశంగా.

'ఆ! దులిపారులెండి. అది అంతే. కొంత మందికి సినిమా మోజు అలానే వుంటుంది. వాళ్ళు పస్తులున్నా వుంటారుగాని పిక్చర్ రిలీజ్ అయితే సరి- ఫస్ట్ డే— ఫస్ట్ షో చూచితీరాలిసిందే. అది నెలాఖరు కానీయండి. పిడుగులుపడేవర్షం కానీయండి. ఫస్ట్ డే- ఫస్ట్ షో చూడందే బ్రతకలేరు. అది చూట్టానికి ఎన్ని వేషాలయినావేస్తారు' అన్నది భర్త కళ్ళలోకి చూస్తూ బాల.

'స్కౌండ్రల్! మన ప్రోగ్రామ్ అంతా పాడు చేశాడు' అని పళ్ళు కొరుక్కొన్నాడు రంగారావు.

మసాల కిచిడి

కావలసిన వస్తువులు :— బియ్యం అర కి[లో] పెసర పప్పు అర్ధపావు, డాల్డా 150 గ్రాములు, ఉల్లిపాయలు 2, వెల్లుల్లిపాయలు 2, అల్లం (పెద్ద ముక్క), చెక్క లవంగములు 6, పసుపు (చిటికెడు), కొత్తిమీర (ఒక కట్ట), ఎండు మిర్చి 10,



వంటలు

పచ్చిమిర్చి 5, నీరు 3 పావులు.

తయారు చేసే విధానం :— ఒక గంట ముందుగ బియ్యంను నీటిలో నాన బెట్టాలి. పెసరపప్పును వేడి చేసి బియ్యంలో కలిపి నానబెట్టాలి అల్లం, వెల్లుల్లి, మిరప కాయలు, చెక్క లవంగము మెత్తగ నూరు కోవాలి ఉల్లిపాయలు, పచ్చిమిర్చి, కొత్తి మీర కోసుకొని వుంచుకోవాలి. కిరోసిన్ పొయ్యి మీద అర్ధ శేరు ఉడికేంత దళసరి గిన్నె వుంచాలి డాల్డా పోసి బాగ కాగిన తరువాత తరిగిన ఉల్లి గడ్డలు పచ్చి మిర్చి వేసి బాగ వేగిన తరువాత నూరుకొని వుంచుకొన్న ముద్దను వేసి బాగ వేయించి పసుపు, తగినంత ఉప్పు నీరు పోసి మూత వుంచాలి, బాగా మరిగిన తరువాత, బియ్యాన్ని నీటి నుంచి వడగట్టి మరిగే నీటిలో వేసి మూత వుంచాలి మంట తగ్గించాలి నీరంత ఇరిగిపోయిన తరువాత కొత్తిమీర వేసి బాగా కలియ బెట్టి మూత పెట్టాలి. మూత మీద నిప్పులు వేసి వుంచాలి 10 నిమిషాల తర్వాత దించాలి వేడితోనే తినాలి. దీనికి, నువ్వుల చెట్నీ, లేదా టమేటో పచ్చడి, చాలా బాగుంటుంది.

—సి. యస్ నళినాక్షి

కె. వి. ఆర్ — నూజివీడు

త్రాగి అసహ్యంగా ప్రవర్తించే వాళ్ళు, శీలం విలువతెలియని వాళ్ళు మంచి కవితలు రాస్తున్నారు. ఛందోబద్ధంగా వ్రాసేవాళ్ళంత పవిత్రంగా వాళ్ళెందుకు వుండలేకపోతున్నారు?

మత్తకోకిలలోనూ ఉత్తర వృత్తాల్లోనూ మరి చెప్పేది వూహాలో, పడికట్టు చిత్రాలో తప్పించి, గురు లఘువుల వలయాల్లో కొట్టుమిట్టాడే ఛాందసుల మనస్సు తప్పతాగిన వాళ్ళ మనస్సుల కంటే— శీలం విలువలు గుర్తించినదని అనుకోడం పొరపాటు. వచనకవి కుందుర్తి అంతటి సౌమ్యుల్ని మీ ఛందోబద్ధంగాళ్ళలో మచ్చుకి ఒక్కర్ని చూపించండి. అయినా— తాగుడుకీ వచనకవితకీ—శీలానికీ ఛందోబద్ధ కవితకీ— ముడివేయడమే ఎబ్బెట్టుగా వుంది. శీలం మాటకి మీరేం అర్థం ఇచ్చినా అది ఆధునికుల లోనే ఎక్కువగా వుందని ఖచ్చితంగా చెప్పవచ్చు.

ఎమ్. పి. /పి. ఆర్. - విజయవాడ

ప్రేమించి చివరికి వదుల అనడి. ఇది ధర్మమా?

ఎవరబ్బా అంతటి ఘటి?!

సి. ఎస్. ఆర్. ఎస్. — దొడ్డిపట్ల

మగవాళ్ళలో సమానహక్కులు కోరుకునే చదువుకున్న ఆడవాళ్ళు తమతో సమానమైన డిగ్రీకల్గిన తక్కువ చదివినవాడిని కంటే ఎక్కువ డిగ్రీ చదివిన వారిని కోరుకోవడం ఎందువల్ల?

వివాహానంతరం జీవితం సాఫీగా సాగాలని. తమ కంటే తక్కువ చదివిన భర్తలు మొదట్లోనాక పోయినా జీవితం సాగేకొద్దీ— ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు పెంచుకుని సంసారాలు నరకప్రాయం చేసుకుంటారనీ— ఆడవాళ్ళ భయం. డిగ్రీ వున్నా, సంపాదిస్తున్నా కూడా ఏదైనా మాటకీమాటా "ఏం డిగ్రీవుందనా? సంపాదిస్తున్నాననా— నామాటకి మాట చెప్తున్నావు?" అంటూ దెప్పే మగవాళ్ళని విరివిగా చూడలేదా?!

కె బి. ఆర్. — రాయగడ

లేతమనస్సులో ప్రేమవిత్తు...

లాభంలేదు. ప్రేమకి వయస్సురావాలి!

బి. ఎమ్. కె — రేణిగుంట

నాకు ఎన్నో కోరికలున్నాయి. ఒక్కటీ నెరవేరడం లేదు.

కోరికలుండగానే సరికాదు. అవి తీరవా? ఎలా? అన్నది ప్రశ్న. తీర్చుకుందుకు అవకాశం ఉన్న వాటివరకే ఎంచుకోవడం ఒక దారి అయితే—తీరని కోరికలని వూహించుకుని ఆనందించడం— ఇంకో దారి.

బి. బి. ఎమ్. — బద్దివోలు

మన భవిష్యత్తుకు ముందుగా మనము ఆలోచించవలసినది ఏమిటి?

భవిష్యత్తు కోసం ఆలోచిస్తూ కూర్చుంటే వర్తమానం కాస్తా గడిచిపోతూ వుంటుందికమ్మరా, వర్తమానంలో జీవించాలి. అదే భవిష్యత్తుకి పునాది అవుతుంది.



చిన్ని — జెంషెడ్‌పూర్

మీరు రాసిన కథలు మీరే రాస్తారా? మీ వారు రాస్తే మీరు పేరుపెట్టుకుంటున్నారా?

నేనంత పెద్ద రచయిత్రిని కాదయ్యా— నా రాతలు నావే— బాగుండనీ బాగుండకపోనీ. అలాగే నాకొచ్చిన పేరు కూడా నాదే— అది మంచిదయినా! చెడ్డది అయినా! దీనికెవరి మీదా నేరం మోపలేను.

వి. ఎస్. — ఆత్మకూరు

జీవితంలో ఏ ఆశయం లేనివాళ్ళు ఒక ఆశయం ఎలా కుదుర్చుకోవాలో చెప్తారా?

ఆ ప్రయత్నమే వో ఆశయం కాదా తమ్ముడూ?

బి. ఎమ్. కె. — బాపట్ల

మంచిమనస్సుతో నేను నిష్కల్మషంగా వున్నాననుకుంటే నాలదనుకుంటాం. ఎందుకు?

బాగుంది. మీ అనుమానం కూడా అనుమానం లాగా వుంటే ఎలా సోదరా? మంచిమనసు నిష్కల్మషం లాంటిది. ఇద్దరికే తెలుస్తాయి — ఒకటి వున్నవాడికి. రెండు— ఆ పరమాత్మునికి. అంతేగానీ వాళ్ళ నమ్మిక, అపనమ్మకాలతో పనిలేదని నా అభిప్రాయం.

కె. ఎ. పి. — రాయగడ

స్త్రీ ఒక ఆటవస్తువని అంటారు.

అభిమానం వుంటే మాట మర్యాద సినిమా టీ తెలుగు నవలల్లో, తెలుగు దేశంలో వాటికి కొదవలేదు...

సూరి — శ్రీహరికోట

అక్కయ్యగారూ, నా జీవితంలో ఆలోచనలే పేకా చాలా చెలగాటం ఆడుతున్నాయి. వీటినుంచి విముక్తి కలిగేది ఎప్పుడు?

పూర్తిగా మతిపోయినప్పుడు. (నిశ్చింతంగా ఆలోచనలు లేని బుర్ర మతిలేనిబుర్ర)

ఎమ్. ఎల్. ఎన్. — కడప

ఆ మగవాడు లేకుండా స్త్రీ ఒంటరిగా బ్రతుకలేదు కదా?

ఆర్థిక స్వాతంత్ర్యం, సామాజిక రక్షణ, ఆడదని గొండగా నాటివమని అన్న ధ్రుక్పథం ఉంటే— ఎవరిసాయం లేకుండానే బ్రతకవచ్చు.

ఎమ్. ఎమ్. ఎస్, వి వై ఆర్. భీమునిపట్నం

కుటుంబంలో మంచివాళ్ళని అని, సంఘంలో పెద్దవాళ్ళని అని అంటారు. అందరిచేతా మంచివాళ్ళని అనిపించుకోవాలంటే ఏం చేయాలి?

ఏం చేసినా— లాభం వుండదు! అందరూ— అందర్నీ— ఎప్పుడూ మంచివాళ్ళని అనటంజరుగదు!

కె. పి. ఆర్. వి — కర్నూలు


ఆలోచనలే ఆడవాళ్ళ. కామెంట్ ప్లీజ్.

ఆడదంటే వాళ్ళు కూడా అదొకరకం.

యు. ఋ. — ఉరుకుందు

మీ నారు రచించిన వ్యవహారం ఏదవాడా? అది మీకు అర్థం అయిందా?

మన స్వాతంత్ర్యంలో మన నేను రోజుల్లో అప్పటి 'త్యాగమూర్తు' ఇందిరలు చాలా నాగ్రత్తగా ప్రాశిలు తీర్చింది— అప్పుడు అప్పుడు ఆద్ర గారు అపార్థం చేసు ... అప్పటికే ఆడు అంగ్ల 'కవిత్వంలో' ప్రయోగించే కొ, తెలుగు విమర్శ సంప్రదాయాన్ని కూడా పట్టి వుంచ దాయి! ఆ రోజుల్లో 'తెలివి' లేకుండా ఏ పాటివిత్తులో మాట్లాడగలిగే ధైర్యం వుండేదికాదు.



హైదరాబాద్ నోట్‌బుక్

శ్రీ గుండేరావ హర్కారే అస్తమయం :

పాండిత్యంతోను వయస్సుతోను ఆరుముగ్గిన శ్రీ గుండేరావుహర్కారే డిసెంబర్ 23 వ తేదీరాత్రి శాలిబండలోని స్వగృహంలో కన్ను మూసి ఆంధ్ర ప్రదేశ్ పండిత లోకంలో చీకట్లు పరచారు. శ్రీ హర్కారే వయస్సు 91 సంవత్సరాలు. ఆయన ఆపోశనం పట్టని శాస్త్రం లేదంటే అతిశయోక్తి కాదు. న్యాయవేదాంత మీమాంసా వ్యాకరణ ధర్మ శాస్త్రాలకు ప్రమాణం. పాశ్చాత్య శాస్త్రాలలోను సమాన స్కంధంతో పాండిత్యం సంతరించుకొన్నారు ఒకవైపు జిల్లా సెషన్స్ జడ్జి, కలెక్టర్ పదవులను నిర్వహిస్తూ, దిగ్గజాలవంటిపండితులను ఢీకొనగల పాండిత్యం ఎలా సంపాదించగలిగారా? అని ఎవరైనా విస్తుపోతారు. శ్రీ హర్కారే మహా రచయిత, మహా వక్త. పాణినీయ ప్రయోగ ప్రక్రియా నిరూపణకు యంత్రం కనిపెట్టి 1972 లో ఢిల్లీలోజరిగిన ప్రపంచ సంస్కృత మహాసభలో ప్రదర్శించినప్పుడు పండితులు చూపిన ఆశ్చర్య ముద్రలు నాకింకా జ్ఞాపకం వున్నాయి. సంస్కృత గ్రామర్ మిషన్ అన్నారు ఆయన ఆ యంత్రాన్ని. ఆయన దేశం లోని భాషలు చాలావరకు ఒక్క బెంగాలీ, ఒరియా తప్ప— మాట్లాడడం విన్నాను. దాక్షిణాత్య భాషలు కన్నడ తెలుగులు, ఉత్తరాది భాషలు హిందీ,మరాఠీ సంస్కృతం, ఉరుదూ, పార్సీ, అరబ్బీ, ఆంగ్లం, ఫ్రెంచి, మున్నగు వాటి రచనలో ప్రసంగాలు చేసేవారు. ఖురాన్ షరీఫ్‌ను సంస్కృతంలోకి అనువదించి ముస్లిములను ముగ్ధులను చేశారు. గ్రీస్ ఎలిజీలను, షేక్స్‌పియర్ నాటకాలను సంస్కృతీకరించారు. 51 సంవత్సరాలు ఉద్యోగం చేసిన తర్వాత ఆయనకు సంస్కృతంలోనే ఒక డిగ్రీ పుచ్చుకోవాలని బుద్ధి పుట్టింది. అప్పటికప్పుడు తయారై మద్రాసు విశ్వవిద్యాలయం సాహిత్య శిరోమణి పరీక్షను ప్రథమ శ్రేణిలో ప్యాసయ్యారు. ఇంత గొప్ప విద్వాంసున్ని ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్టసభ్యంతో గౌరవించడం గాని, కేంద్ర ప్రభుత్వం 1974 లో రాష్ట్రపతి అవార్డులో గౌరవించడం గాని గొప్పేమీ కాదు. శ్రీ హర్కారే 1887 మార్చి 13 వ తెలంగాణాలో జన్మించారు. ఉరుదూ ద్వారా బడి చదివారు. ఇంతటి విద్యా వారాంనిధి అయినా ఉద్రేకపు తరంగాలేమీ లేవు, కరుణాతరంగాలే తప్ప. ఆయన వినయం వినయానికే నయం. పాండిత్యం పండి మానవత మూర్తీ భవించిన మూర్తి శ్రీ హర్కారే. ఆయన అస్తమయంతో దాదాపు ఒక శతాబ్దపు పాండిత్య వైభవం అస్తమించింది.

బిస్మిల్లా ఖాన్ శహనాయి :

రాజకీయ నాయకులు వయస్సు పైబడినకొద్దీ అపఖ్యాతి పాలవుతూంటారు. ఎవరో నూటికి కోటికి ఒకరు గౌరవంతో తనువు చాలించేవాడు. కళాకారులు మాత్రం వయస్సు వాటారినకొద్దీ అభిమానుల మన్ననలను నవనవోన్మేషంగా చూరగొంటారు. దీనికి ఉదాహరణ డిసెంబర్ మూడవ వారంలో శ్రీ బిస్మిల్లాఖాన్ లాల్‌బహదూర్ ఇండోర్ స్టేడియంలో వాయించిన శహనాయి ని పేర్కొనవచ్చు. ఆయన వాయించింది కొంత సేపే అయినా శ్రోతలు ఆనందంలో వూగిసలాడారు. ఆయనకుమారుడు శ్రీ నాజిమ్ హుస్సేన్ తబ్లా వాయించి పుత్రాదిచ్ఛేత్పరాజయమన్న నానుడిని తలపించారు. ఆయన అన్న కొడుకు శ్రీ ముమ్‌తాజుహుస్సేన్ ఆయనను షహనాయితో అనుసరించి, ఇక పరవా లేదు, బిస్మిల్లాఖాన్ సంప్రదాయం కొనసాగుతుంది, వారసుడున్నాడు— అనిపించారు. ముఖ్యాతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి శహనాయి కచ్చేరి ఏర్పాటు చేసిన సెంపా సంస్థను అభినందించారు.

బద్దం ఎల్లా రెడ్డి కాలధర్మం :


ప్రజానాయకుడు, ఉత్తమ మిత్రుడు బద్దం ఎల్లారెడ్డి జనవరి 2వ తేదీన స్వగ్రామం గాలిపల్లిలో కాలధర్మం చెందారు. వయస్సు 74 సంవత్సరాలు. ఎల్లారెడ్డి గురించి, రావి నారాయణరెడ్డి గురించి తెలంగాణా ప్రజాసమరం కాలంలో ఎన్నో కథలు చెప్పుకొనేవారు. ఆయన కాశీమజిలీ కథలలో నాయకుని వంటి నాయకుడు. మూడుసార్లు రాష్ట్ర విధాన సభసభ్యుడుగా, ఒకసారి లోక్‌సభ సభ్యుడుగా ఎన్నికయ్యారు. ఆయన అనుభవాలు ఆంధ్రా వారికి ఎంతో లాభిస్తాయి.

శ్రీ రాజగోపాల్ సూచన :

తెలంగాణా అనుబంధ కళాశాలల ఉపాధ్యాయుల సంఘం డిసెంబర్ 4 వ వారంలో 'కళాశాల విద్య' అనే అంశం పై ఏర్పాటు చేసిన జవాహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం మాజీ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ ఎం. వి. రాజగోపాల్ ప్రసంగిస్తూ కళాశాలల బోధనా పద్ధతులలోను పాఠ్యాంశాలలోను మార్పు అవసరమన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖా కార్యదర్శి శ్రీ విటల్ గోష్ఠిని ప్రారంభిస్తూ, విద్యా సంస్థలను పెంచుతూ పోవడం కన్నా, విద్యా విధానాన్ని పటిష్ఠం చేయడంముఖ్యమన్నారు. ఈ సూచనను విద్యావేత్తలు పరిశీలించాలి.

వనారస గోవిందరావు వర్ధంతి :

నాటక కళను ఉగ్గుబాలతో నేర్చి, మహారాష్ట్ర నుంచి తెలుగు దేశానికివలసవచ్చి, సురభి నాటకసంస్థ స్థాపించి, పెక్కు సంస్థలకు ఆచార్యుడై కొన్ని దశాబ్దాలపాటు తెలుగు ప్రజలను నాటకాలతో అలరించిన శ్రీ వనారస గోవిందరావు 23వ వర్ధంతి త్యాగరాజ గానసభ లో డిసెంబర్ 3 వ వారంలో జరిగింది. సురభి కంపెనీకి శాఖలవంటి పన్నెండు సంస్థలు సమావేశమయి ఈ వర్ధంతి జరిపారు. ఈ ఉత్సవంలో విశేషం సురభి సంస్థకు చెందిన వృద్ధ కళాకారులను సన్మానించడం, శ్రీయుతులు రేకందారు వెంకటరావు, వనారస సుబ్బారావు,వనారస హనుమంతరావు, రేకందారు నారాయణరావు, శ్రీమతులు ఆనేటి భగలక్ష్మీదేవి, రేకందారు సుభద్రమ్మ, ఆనేటి పూర్ణిమ, మున్నగు వారు సన్మానితులు. శ్రీమతి పూర్ణిమ వనారస గోవిందరావు కుమార్తె. ఈమె సాహిత్య సంగీతాలలో కృషి చేసి, రంగస్థల నటిగా, చలన చిత్ర నటిగా కూడా విఖ్యాతురాలు. శ్రీమతి పూర్ణిమ సన్మానానికి సమాధానం చెబుతూ, సురభి సంస్థల నాటకానికి బహుళ ప్రచారంచేసి, వనారస గోవిందరావు పేరు శాశ్వతం చేయాలని సూచించారు. శ్రీమతి జమునా రమణారావు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సురభి శాఖా సంస్థ శ్రీ మ్యాపూర్ణా



నంద డ్రామాటిక్ థియేటర్ వారు మాయాబజార్ నాటకం వైభవోపేతంగా ప్రదర్శించారు. ప్రదర్శనం సురభి సంస్థ విశిష్టతను చాటింది.

ఉపశ్రుతి:

“వంతుల వారీగా శాఖాధిపతుల పదవి పద్ధతిని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తుందట గదా. మీకు ఎలా వుంది?” అనడిగాడు ఒక ఉపాధ్యాయుడు. “మనకు బాగుండడమేమిటో నా మొహం! ఉడిపి అష్టమఠం వాళ్ళు ఈ పద్ధతిని ఎప్పుడో ఆచరణలో పెట్టారు. రెండేళ్ల కొక యతీశ్వరుడు మఠాధిపతిగా వుంటారు. ఆయనను పర్యాయస్వామి అంటారు. ఎందుకు బాగులేదు!” అని గద్దించారు ఒక మాధ్వ సిద్ధాంతానుసారి.

—తిరుమల రామచంద్ర

అవీ ఇవీ అన్నీ

విముక్తి

తెనాలిలో లయన్స్ ప్రాంతీయ మహాసభలో ఎం. డి. సౌజన్య వ్రాసిన 'విముక్తి' నవలను, ఆవిష్కరించారు, ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ ప్రెసిడెంట్, శ్రీ కె. వి. గోపాలస్వామి. 'సౌజన్యకు తెలుగు మాతృభాష కాకపోయినప్పటికీ, మాతృభాష కంటే దీక్షగా తెలుగు అధ్యయనం చేసి, వివిధ సాహిత్య ప్రక్రియలలో ప్రతిభ సాధించి రచనలు చేయుటం ముదావహం' అన్నారు. ఈ సందర్భంగా, తెనాలి వెస్ట్ క్లబ్ సెక్రెటరీ మహమ్మద్ అనాసుద్దీన్ క్లబ్ తరఫున రచయితకు శ్రీ గోపాలస్వామి ద్వారా మెమెంటో అందించారు. డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నరు లయన్ డై. వి. బి. గోపాలరావు అధ్యక్షత వహించారు.

బ్రహ్మాంజలి

శ్రీ సుబ్రహ్మణ్య నామస్తోత్ర గీతావళి రచన: గంగరాజు వెంకట ఆదిశేష పరసింహారావు. 50 పేజీలు. వెల 2 రూపాయలు. ప్రకాశకులు: శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి సేవా సమితి (రిజిస్టర్డు), నాగులపాడు (పోస్టు), వయా పెదనందిపాడు బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా.

మృత్యుంజయమ్

భారతభారతి ప్రచురణ. 36 పేజీలు. వెల : 5 రూపాయి. ప్రతులకు : శ్రీ ఆర్. వి. ఆర్. మూర్తి, భారతభారతి, గీతా వరద్ ప్రెస్, విజయనగరం —531 202.

జాషువా కవికోకిలం

• జాషువా కవితపై పద్యాలు, వ్యాసాలు (రెండవ సంపుటి) సంకలనం: శ్రీ బి. థియడోర్. 114 పేజీలు, వెల రు. 6—50. ప్రచురణ: మహాకవి జాషువా జయంతి సమితి, మిషన్ హైస్కూల్ రోడ్డు, నర్సాపురం (ప. గో. జిల్లా).

కర్షకుడా ! కార్మికుడా ! !

గేయ సంపుటి. రచన శ్రీ వాసాల నర్సయ్య. 42 పేజీలు, వెల రు. 2—50. ప్రతులకు శ్రీ వాసాల గౌరి, తెలుగు పండిట్, ఇం. నెం. 2—1—50 కి, మెట్‌పల్లి—505 325 (కరీంనగర్ జిల్లా).

ఉప్పెననాటి ఉదంతాలు

సేకరణ కర్త : డాక్టర్ బి.వి.ఆర్. ప్రసాదరావు. 76 పేజీలు. వెల 3 రూ.లు ప్రతులకు : దివిసీమ సాహితీ సమితి, గాంధీ క్షేత్రం. అవనిగడ్డ. లేదా సేకరణకర్త పేర ఎదురుమొండి (పోస్టు), దివితాలూకా, కృష్ణాజిల్లా

"ఇంతగనం కోపమెందుకు దేవుడా, ఇగ సాలు ఇగసాలు. నీ పిల్లలమీద ఇగ సన్న కడుపుల దయ బుట్టనీ."

మసక చూపుతో పైకి చూస్తూ కారుణ్యంతో మొరపెట్టుకున్నది ముసలమ్మ రెండు రోజులనుంచి ఒకటే వాన.

ఆకాశం చిల్లులు బడ్డదో లేదోగాని, ఆ గుడిసె మాత్రం చిల్లులు పడి జల్లెడ యింది. చిల్లుల వద్ద బొంతను, పీలికలైన గొంగడితో జతచేసి దాని కప్పుకొని, ఒడిలోని తొమ్మిదేళ్ళ మనుమరాలును తన శరీరంతో కప్పింది. ఇద్దరూ తడిసి ముద్దైనారు. గిజగిజ వణుకుతున్నారు. లోపలంతా మడుగు. మట్టివి, అల్యూమినియంవి ఖాళీ పాత్రలు పడవలై అటూ యిటూ తిరుగుతూ ఆడుకుంటున్నాయి.

నిన్న కొంచెమైనా అటూ యిటూ తిరిగిరు కాని ఇవ్వాళ పొద్దటినుంచి లేవటానికి వీల్లేక పోయింది. ముసలి కీళ్ళూ, పసికీళ్ళూ విపరీతంగా నొప్పులు పెట్టి పెట్టి యిప్పుడు మొద్దుబారిపోయాయి. పసిది ఒడిలోనే నిద్రపోయి ఉరుమురిమినప్పుడు నిద్రలోనే ఉలిక్కిపడుతూ అమ్మమ్మను యింకా గట్టిగా పొదివి పట్టుకుంటున్నది.

"ఇగసాలు దేవుడా, ఇగసాలు. పండు రాలిపోతే రాలిపొయె, పూతను రాలగొట్టకు పుణ్యముంటది." అంటూ అప్పుడప్పుడు కన్నీళ్ళు పెట్టుకుంటున్నది. కాని దేవుడే ఓదారుస్తూ తుడుస్తున్నట్లు, వాననీళ్ళు విప్పటికప్పుడు ఆమె కళ్ళను కడిగేస్తున్నాయి.


మళ్ళీ చిన్నాళ్ళకో ఇలాంటి వానలో ఆడుకోవటం అనుకుంటూ, విపరీతమైన సంతోషంతో అల్లరిచేస్తూ ఆడుకుంటున్నది గాలి. గుడిసెమీది పూరి పూర్తిగా వాన గాలితో కొట్టుకొనిపోయింది. కొన్ని వాసాలు కూడా పడిపోయినై.

ఎక్కడో పిడుగుపడ్డ చప్పుడుకు పిల్ల ఉలిక్కిపడి లేచింది.

"అవ్వా బుగులైతున్నదే" అన్నది నీరసపడ్డ కళ్ళతో దూరంగా చూస్తూ.

"ఏం సేతు బిడ్డా నేనేం సేతునే. అస దేవుడు పగబట్టిండు. ఈ అవలో నిన్నాది కంట దీస్కబోదునే"

"ఆ బంగ్లాలకు బోదామే."



పిచ్చితల్లి

అమ్మంగి వేణుగోపాల్

"ఓలు రానిస్తరె యెడ్డిదాన. తన్నెల్ల గొడ్తరు."

"ఆ దొర్సాని రానిస్తదవ్వా"

పిల్ల వినేటట్టు లేదు. వాన తగ్గుముఖం పట్టే సూచన కనిపిస్తున్నది. కాని గాలి గట్టిగా వీచినప్పుడు గుడిసె కదులుతున్నది గుడిసె కదిలినప్పుడల్లా ముసలమ్మ అదిరి పోతున్నది. పిల్ల ఒడిలో కదిలినప్పుడల్లా పడుకోబెట్టే ప్రయత్నం చేసింది. కాని పిల్ల లేచి నిల్చుంది. అరఫర్లాంగు దూరంలో వున్న మేడవైపు ఆశతో చూస్తున్నది.

"పోదాం పాయే" పిల్ల పట్టుబట్టింది.

"చిన్న సన్నదూరం లేదు. నేనాడికి పోక తొలిగనే మంచిగలున్నానేమో" నిరాశ పడింది.

నేలమీద చేతులానించి బలం కూడదీసుకొని లేవబోయింది కీళ్ళు లేవనియ్యలేదు.

"ఈ కీళ్ళు పాడుగాను" అనుకొని విలాగైనా లేసేం మనుమరాలి సహాయంతో లేచి నిల్చుంది. అప్పుడే అడుగులు వేయనేర్చిన పాపలా మెల్లగా అడుగులు వేస్తూ, ఎప్పుడో మూలకున్న కుండమూత తీసి లోపల చెయ్యి పెట్టింది.

"అయ్యో ఇందులకు గూడ నీళ్ళు బొయ్యినై" అని ఒక కాగితాల దొంతిని తీసి, వాటి మధ్యనున్న ఒక తడిసిన ఫోటోను తీసుకొని ఒకసారి మసక కళ్ళతో చూసి, మనసులోనే మొక్కుకొని రవికె చాటున దాచుకుంది.

"అదేందే అవ్వ"

"మీ తాతది పోటువ"

అది ఆమె భర్త ఇరవైయేళ్ళవాడు చచ్చినప్పుడు కుర్చీలో కూర్చోబెట్టి నలుగురూ పట్టుకోగా తీయించిన ఫోటో, అది ఆ జీవి మొదటి ఫోటో.

"సచ్చి యాగన్నవో, సుఖ్యాసకంగున్నవు. నీయెంటనన్నుగూడదీస్కపోయిండె నాకీ తిప్పలుండకుండె" గద్గద కంఠంతో అంది. పైన కప్పుకున్న బొంతను, గొంగడిని ఒకసారి పిండింది తన చీరెను, పిల్ల

గానును కూడా పిండింది. గొంగడిని కుంచి లాగా నేసి పిల్ల తలమీద కప్పి, తాను బొంతను కప్పుకొని, అల్యూమినియం పాత్రను చేతిలో పట్టు కొని, గుడిసెను ఒక్కసారి కలయ జూసి

"పా బిడ్డా పా, పల్లె గుడిసె జూస్తె బాగుస్తదో లేదో" అంటూ బయటకు కాలు పెట్టిందో లేదో, బలమైన గాలిబుట్ట ముఖానికి కొట్టింది. ఆ దెబ్బకు తూలి కొంత విలవిలలాడి కుప్పకూలిపోయింది. పిల్ల లేపింది. పడిపోయిన పాత్రను లాగేసుకొని అవ్వను నడిపించింది.

చుట్టూ పెద్ద చెరువు లాగా కనిపిం చింది. ఎక్కడ మిట్టవున్నదో, ఎక్కడ పల్లం వున్నదో తెలియదు. అడ్డువచ్చిన దాన్నల్లా రయలో కప్పుకుంటూ, శ్మశానం వైపు పారే వాగులో కలవటానికి నీళ్ళన్నీ బరువుగా పారుతున్నాయి.

మేడ వచ్చింది.

సముద్రంలో కొయ్యదొప్ప దొరికినట్లు యింది. గేటు గాలికి ఎప్పుడో తెరచుకుని వున్నది. ఇంతసేపుగాని లోందరతో పిల్ల ముసలమ్మను లోనికి పరిగెత్తించింది. మెట్లెక్కించింది. అది బయటివాలు. మీద కప్పున్నది. పిల్ల తన గౌను పిండుకున్నది. అవ్వ చీర పిండింది. పళ్ళుటకలు అర బెట్టింది. వాన పూర్తిగా ఉగ్రరూపం పట్టింది. అక్కడొక పరిగిపోయిన చెంపి చెక్కపుంపెట్టె ఒక మూలకేసుకొని, ఆ యింటిని గురించి, ఆ యింటి యజమాను

పిచ్చితల్లి

రాలును గురించి ఆలోచిస్తూ ఎదురుకుంది ముసలమ్మ.

చాలా పాతమేడ. వాయిగ్గాడు గదులున్న ఎండు భాగం మాత్రమే అంతో యింతో బాగుంది. వెనుక భాగాలు ఎప్పుడో పడి పోయాయి. అంత పెద్ద పాడుబడ్డ మేడలో యొాచ్ఛరాలు దొరసాని ఒంటరిగావుండటం ఆశ్చర్యం కలిగించింది. ఆమె భర్త ఏనాడో చనిపోయాడు. దగ్గర బంధువులు ఎవరేరి ఆమె కేరశాన్యాలేదు. ఆమె సొంత అన్నదమ్ములు బాగా ధనవంతులు కావటంతో ఆమెను అసలు పట్టించు కోలేదు. ఆమెకు ఒక్కతే కూతురు. ఢిల్లీలో భర్తతో వుండేది. పదేళ్ళక్రితం కారు ప్రమాదంలో చనిపోయింది. అప్పటినుంచి మరీ ఒంటరిదైపోయింది.

పెళ్ళిలో తనతోపాటు వచ్చిన దాసీదాన్ని తప్ప ఎవరినీ నమ్మదని చెప్పుకుంటారు. ఆ దాసీది పొద్దున, సాయంత్రం ఆపనీ యీపని చేసి పెడుతుంది. నీళ్ళు పట్టటం లాంటివి గాని చేసుకోవటానికి వస్తుంది.

దొరసాని మీదినుంచి చనిపోయిన తన కూతురు - మీదికి మళ్ళింది ముసలమ్మ ఆలోచన. ఆమె తానెంత చెప్పినా వినకుండా ఒక తాగుబోతును పెండ్లాడింది.

వాడు తప్పతాగి బావిలో పడి చని పోయాడు. అప్పట్నుంచి తిరగకుండానే పసి కందును చేతిలో పెట్టి తనను వదిలేసి వెళ్ళిపోయింది కూతురు.

అప్పట్నుంచి యీ మనుమరాలుకు మనసున్న తల్లి, తండ్రీ.

తన మనుమరాలు పొద్దుట్నుంచి ఏమీ తినలేదని గుర్తుకు వచ్చి కుమిలిపోయింది.

పిల్లమాత్రం ఆకలిని మరచి వింతో ఉత్సాహంతో మేడంతా తిరిగి చూస్తున్నది.

"అవ్వా, అవ్వా" గట్టిగా పిల్చిందిపిల్ల. కంఠంలో వింత భయం.

"ఏమిట్రా బిడ్డా" ఆదుర్దాగా తల పైకెత్తి చూస్తూ అన్నది.

"దొర్సాని, దొర్సాని" ఏం చెప్పాలో తోచలేదు.

దొరసాని వచ్చిందేమోనని తొందరగా లేచి చూసింది.

"అవ్వా యిక్కడ దొర్సాని మీద అన్నీ కట్టెలు పడ్డాయి"

"ఆఁ ఆఁ" అనుకుంటూ అక్కడికి వెళ్ళింది.

ఊచలులేని కిటికీలోనుంచి చూచేసరికి, దొరసాని నేలమీద పడి వున్నది. ఆ గది పైకప్పులోని కొంత భాగం ఆమెమీద కూలింది. పదో దూలం వాసాలు, పగిలిన పెంకులు ఆమెపైన వున్నాయి. కాళ్ళు పూర్తిగా బురద మట్టిలో కూరుకు పోయి వున్నాయి. తలలో నుండి రక్తం కారుతూ వుంది. అలిసిపోయిన మూలుగు సన్నగా వినిపిస్తున్నది. మూసివున్న తలుపు నెట్టి చూసింది. లోన నుండి గడియవేసి వున్నది. కిటికీలో నుండి లోనికివెళ్ళి పిల్ల తలుపు తీసింది.


"ఏమిటమ్మా ఏమిటి గతి బట్టింది" అంటూ లోనికి వెళ్ళి, పిల్ల సాయంతో వెంట వెంటనే వాసాలను తీసేసింది. మట్టినీ పెంకులనూ తొలగించేసింది. దూరంగా ఉన్న యింకోగదిలోకి పట్టుకు పోయి మంచంమీద పడుకోబెట్టి "దొర్సాని దొర్సాని" అని పిలిచింది.

"ఊఁ" పలికింది.

"ఏట్లున్నది దొర్సాని? ఏమనిపిస్తున్నది?"

"డా...డాక్..." ఎలాగో పెగిలించుకొని అడిగింది. పిల్ల అర్థం చేసుకున్నది.

"డాకటరును పిల్చుక రమ్మంటున్నదే



అవును నేను పిల్చుకొస్తా. నాకు డాకుట తెలుసు కూడా ఉన్నది.''

పిల్ల వైపు కళ్లు తెరిచి ఎంతో కృతజ్ఞతతో చూసింది దొరసాని.

''పో. పొయ్యి బేగి దొక్కరా. జతునం'' అన్నది ముసలమ్మ.

పిల్ల వెంటనే పరుగుతీసింది.

ముసలమ్మ దొరసానికి పడుకున్నచోటనే పాడిబట్టలు చుట్టబెట్టింది. మూలకున్న 'సవ్' మీద 'శానీళ్లు' చేసి తాగించింది. పెంకను వేడిచేసి బట్టలో కాపింది

అరగంటలో డాక్టరును వెంటబెట్టుకుని వచ్చింది పిల్ల.

డాక్టర్ పరీక్షించి, వెంటనే రెండు

చూడు తిన్నాడు. ఆమెతో మాట్లాడించే ప్రయత్నం చేశాడు.

"గండం గడిచింది. వర్వాలేదు" అని ధైర్యం చెప్పాడు. పోతూ పోతూ కూలిన గదినీ, ఆమె మీద పడ్డ వాసాలనుచూశాడు. పిల్లకు కొన్ని గోలీలను యిచ్చి యెట్లా వేయవలసిందీ వివరించాడు.

"దొరా, మా అవ్వకుగూడా సూదిచ్చినావా" అని ధైర్యంగా అడిగింది.

"ఏమైంది ?"

"రొండొద్దుల సంది ఆవల తడిసింది."

"దుప్పటికప్పి పండుకోబెట్టుయిప్పుడు."

అనేసి వెళ్ళిపోయాడు.

కంపౌండర్ తలకూ భుజానికీ కట్టుకట్టి వెళ్ళిపోయాడు.

దొరసాని కొంచెం తేరుకున్నది. ముసలవ్వ సహాయంతో దిండుకు ఆనుకొని కూర్చోగలిగింది.

అప్పుడు ముసలవ్వ తన 'కత' చెప్పింది. దొరసాని తల్లీ తండ్రీలేని పిల్లను దగ్గరకు తీసుకొని తల నిమిరింది.

"నాకు మల్ల పాణం వొచ్చెను. నీ మనస్రాలే ఉన్న చూడకుంటె, బతుకు టుంటిన ? పెద్దమాట నాకింకా అన్నం నాకున్నది."

"నీ బంగ్లలకు రాకుంటె నిన్నా పిల్లనూ ఆనదేప్రదు ఆ గుడిసెల్లె బొంద పెట్టుండె. పిల్లనే, దానికేమనిపిచ్చిందో, 'దొర్సాని బంగ్లాకు జోదాము' అనకుంటె బల్లితే, ధైర్యం జేసిన."

"పిల్లనోటికెల్ల దేవుడేలనిపిచ్చిండవ్వా" అన్నది. కన్నీళ్ళు కారుస్తూ, పిల్లను వదల [illegible].

అవ్వ గాని, తనపాత పీలోటి తీసుకొని కట్టుకోమంది. పిల్లతో గౌను విప్పేసి, తన జాకెట్టు వేసుకొని, పాతచీరలో సగం ముక్కను కట్టుకోమంది.

"తెయ్యాలట్లే యీ యేసుకో, రేపు కొత్త గౌన్లు తెప్పిస్తా" అన్నది. తన దగ్గర కూర్చోబెట్టుకొని ఒక్కొక్కటే [illegible] పైపైన దువ్వి జడవేసింది. బొట్టు పెట్టింది. ఈ పనులు చేసి యిప్పుడే సంతృప్తి రాల్చింది. హఠాత్తుగా తనజీవితంలో తనకు తెలియని ఇద్దరు వ్యక్తులు ప్రవేశించటం ఆమెకు వింతంగా వున్నది.

"నీపేరేమిట్లో" పిల్ల గడుమను పైకెత్తి ప్రేమగా కళ్ళల్లోకి చూస్తూ అడిగింది.

"లచ్చిమి"

"లచ్చిమి కాదు లక్ష్మి అనాలె లక్ష్మి"

"లచ్మి"

నవ్వింది.

లక్ష్మికి చాలా ఉత్సాహంగా వున్నది. ఏమేమొ మాట్లాడుతున్నది తనకు వచ్చిన పాటలు సగం సగం వినిపించింది తన కోరికలను ఏకరువు పెట్టింది. బడికి పోవాలనీ, మిఠాయి తినాలనీ, సినిమాకు పోవాలనీ, ఇంకా యెన్నెన్నో.

దాసీ వచ్చి వండిపెట్టింది. దొరసానీ లక్ష్మి కలిసి తిన్నారు. ముసలమ్మ దాసి కలిసి తిన్నారు దొరసానికి లక్ష్మికన్నా కంటే మందుగోలీ వేసింది. ఇద్దరూ ఒకే మంచం మీద పడుకున్నారు.

"నీకు రేపు కొత్త కొత్త గౌన్లు తెప్పిస్తా. మిఠాయి గూడ తెప్పిస్తా, యింటున్నావు" అన్నది దొరసాని.

"ఊఁ"

"ఒక పంతుల్ను పెట్టి చదువు గూడ చెప్పిస్తా. నేను పంపిస్తేనంత సినిమాకు తోల్కపోత. మల్ల నువ్వు నాదగ్గరుంటివా."

"మా అవ్వ ఉంటె ఉంట."

"మీ అవ్వ నిన్నిడిచి యాడికి పోతది."

ముసలమ్మకు యెంత [illegible] నిద్రపట్టలేదు. [illegible] అనుకుంది.

'ఇన్నేండ్లనుంచి దాని సొంపుసు జేసిన నాకే ముసల్తనానికి ఆదిగా కుంటె 'యెవలైతేంది.' అనుకుంది. ఎంతో ధైర్యం వచ్చింది.

'గుడిసె న్యాలమట్టం ఐందెట్లు. లాగ్రాం, అయ్యా అన్నా అని కొత్త గుడిసేసుకుంటా' అని బాగా అనుకున్నది. పడిపోయిన తన కూటుటను గూర్చి ఆలోచించలేదు. ఎంత గింజుకున్నా ఆమెకు తన కూతురు ముఖం గుర్తుకే రాలేదు. ఆమెకు ఆశ్చర్యం కలిగింది. తాను కని పెంచి పెద్ద

చూపిన కూతురు ముఖం మరిచిపోయింది. తావేం తల్లి అనిపించింది.

'సచ్చిందాని సంగతెందుకు. బతికున్న మనమ్మరాలే నా బిడ్డ' అనుకునేసరికి ఎంతో తృప్తీ, విశ్వాసమూ కలిగాయి. తన ఒళ్ళు వేడెక్కటం గమనించి రాత్రికి జ్వరం తప్ప దనుకున్నది.

మనమరాలు కలలలోకి జారిపోయింది.

అవ్వేమో జ్వరంతో మనుమరాలు కోసం కలవరించింది.

తెల్లవారింది.

కొత్తగౌను వేసుకొని, మిఠాయి తింటూ ఇల్లంతా తిరుగుతున్న లక్ష్మిని చూస్తుంటే దొరసానికి కన్నుల పండువుగా వున్నది. పదిహేనేళ్ళుగా యీ కొంపలో తానుభవించిన ఒంటరితనం కరుగుతున్న ట్లనిపించింది.

ఇరవైయ్యేడేళ్ల క్రితం తన కూతురు ఇట్నే ఆడుకున్నది.

'మళ్ళీ తన కూతురే ఈ రూపంలో బ్రతికొచ్చిందా' అన్న భావం కూడా కలిగింది. ఆ దినమంతా యీ భావం ఆమె మనసును వెంటాడుతూనే వున్నది. 'అంత పెద్ద వానలో తడుస్తూ తనను బ్రతికించ టానికే లక్ష్మి వచ్చింది.' అనే విశ్వాసం ఆమెలో బలపడింది.

'తన మనుమరాలేనా?' అనిపించింది ముసలమ్మకు.

'వాయి ముందే దిష్టి కండ్లు' అని తనను తిట్టుకున్నది.

"అంతగనం ఉర్కకే పిల్లా పడగలవు" అన్నది.

"నన్ను పిల్లా గిల్లా అనకు. నా పేరు లచ్చి" అన్నది.

ముసలమ్మ ఆశ్చర్యపోయింది. తల తిరిగి నట్టయింది.

సాయంత్రం ఐదు కాగానే చదువు చెప్ప టానికి ఒక పంతులు వచ్చాడు. లక్ష్మి శ్రద్ధగానే అక్షరాలు దిద్దింది.

మూడురోజులు గడిచినై. తన 'పిల్ల' ఒక్కసారి కూడా తనతో మాట్లాడలేదు. దొరసాని మాత్రం అప్పుడప్పుడు మాట్లాడింది.

"మవ్వా నీ మన్మరాలూ యీడనే వుండుండ్రి. నాకు పాణం బోసిండ్రు. వాగ్గల్సిన దాంట్లో మీకింత బెడ్త.

పిచ్చి తల్లి

నాకింకేమలున్నరు" అన్నది. కాని ఆ మాటలు ముసలమ్మకు నమ్మకం కల్గించ లేదు.

'దొరసాని తన పిల్లను తన నుండీ వేరు చేస్తున్నదా?' రాత్రింబగళ్ళు యిదే ఆలోచన. పంతుల్ను కూడా అనుమానిం చింది.

'పంతులు సదూజెప్తున్నడా, లేకపోతే పసిదానికేమన్న సూరిపోస్తున్నడా?' అను కొని అతడున్నంత సేపూ దగ్గరగానే తిర గాడేది.

నాల్గోరోజు తానే

"తిందాం దాయె 'లచ్చి'" అనిపిలిచింది.

"నేను అమ్మతోటే తింట"

జవాబు వినగానే తలగిర్రున తిరిగి నట్టయింది. అరనిమిషం సేపు కళ్ళుమూసుకు పోయినై. సర్వస్వం కోల్పోయిన దీనురాలి

గేయాలు పంపేవారు పాటితో తపాలా కార్డు జత పరచవలసి వుంటుంది. గేయాలు త్రిప్పి పంపబడవు. గేయాలు, కవితలు సాధ్యమైనంత క్లుప్తంగా వుండటం మంచిది —సం.

లాగా చూసింది. తననుచూడని తన మనుమరాలివైపు. ఏవో ఆకారంలేని ఆలో చనలు సుడులు తిరిగాయి.

"ఈ ముసలిదానితోటి ఆటెందుకాడు తున్నవ్ దేవుడా" ఆక్రోశించింది.

ఒక విధంగా తన బరువు దిగిందనే తేలిగా అనిపించింది. కాని గుండెమాత్రం ఎంతో బరువెక్కింది. కన్నీళ్ళు ఆగటంలేదు. గట్టిగా యేడ్చే స్వాతంత్ర్యం కూడాలేదు. శోకాన్ని దిగమింగటం పెద్ద సమస్యగా వున్నది. పిల్లతో మాట్లాడాలనుకున్నది. కాని 'ఆ పసిదానికేం దెలుస్తదికోత' అను కున్నది.

దొరసానితో మాట్లాడాలనిపించింది. కాని మనస్కరించలేదు.

'అది దొర్సానా? మాయలాడి. నా బిడ్డకు మిఠాయిల మర్గుమందు బెట్టి మాయ జేసింది. దాంతోనేం మాట్లాడాలె.' అనుకున్నది. తానట్లా అనుకున్నందుకు ఆశ్చర్యపోయింది.

అంతలో ఒక రిక్షావచ్చి గేట్లో ఆగింది. దొరసానీ, లక్ష్మి ఎక్కారు. అవ్వ వైపు చూడకుండానే.

"అవ్వా... అ మ్మ, నేనూ సినిమాకు బోతున్నం. ఇల్లు బాస్తుండు నిద్ర బొయ్యేవు." అన్నది లక్ష్మి రిక్షకదిలింది.

ముసలమ్మ ఏమో మాట్లాడాలని ప్రయత్నించింది కాని మాట పెగలలేదు. తల అంతా మొద్దుబారి పోయినట్ట యింది. ఒక్క క్షణం తలకిందికి కాళ్ళు పైకీ అయినట్లనిపించింది. అప్రయత్నంగా కళ్ళుమూసుకున్నది. మూసుకున్న స్పృహ లేదు. అంతా చీకటి. తాను గుడ్డిదాన్నై పోయానని విపరీతమైన ఆందోళనకు గురైంది కళ్ళు తెరిచింది. ఆ చేద తన మీద కూలిపోతున్నట్లుగా అనిపించి కెవ్వున కేకేసి ముందుకు పరిగెత్తి నిల్చింది. మెడ కూలలేదు. అట్నే తలనుపట్టుకొని వాకిట్లో కూచుంది. ఆమెకు భద్రతలేకుండా మూలకు పడేసున్న తన 'ఆస్తి' గుర్తుకు వచ్చింది. మళ్ళీ పైకెక్కింది. పాత్రలను, గొంగడిని బొంతలో కట్టి భుజాన వేసుకొని వాకిట్లోకి వచ్చింది. ఆమె దృష్టి లోను కట్టుకున్న చీరమీద పడింది.

అది దొరసాని యిచ్చిన చీర.

వెంటనే విడిచేసి దూరంగా విసిరేసింది.

తనను తాను చూసుకోగానే నవ్వొచ్చింది.

ఇన్ని రోజులుగా బలవంతంగా అణుచు కున్న దుఃఖం నవ్వుగా మారిందా అన్నట్లుగా వికటాట్టహాసం చేసింది. భూమిని కాళ్ళతో తన్నుతూ నవ్వింది. గోడలను గోళ్ళతో గీరుతూ నవ్వింది. వెంటనే ఆయాసం భరించలేక కడుపుపట్టుకొని ఏడ్చింది.

అక్కడక్కడ వున్న చిన్న చిన్న మొక్క లను పీకేసింది. మూలకో నీళ్ళకుండ వుంటే తన తలమీదినుండి గుమ్మరించు కొని, ఖాళీ కుండను నేలకేసి కొట్టింది. చెల్లాచెదరైన కుండపెంకులను ఏరి తన బొంతలో కట్టుకొంది.

చలికి వణకుతూ గేటు దాటింది.


అక్కడ గోడవారుగా కర్ర ఒకటి పడి వుంటే ఊతగా తీసుకుంది. గవ్వకళ్ళతో గుడ్డిగా ముందుకు చూస్తూ సాగింది.

ఎప్పుడో శ్మశానం వైపు పారే వాగులో కలిసిపోయిన గుడిసె వైపు ఆమె కాళ్ళు ఆమెను నడిపించినై.

కోడిగుడ్డుతో తమాషా

ఈ గమ్మత్తు చేయడానికి 1. ఒక కోడి గుడ్డు, 2. రెండు గాజుగ్లాసులు 3. పిడికెడు ఉప్పు, 4 నీళ్ళు కావాలి.

బల్లమీద ఒకేరకమైన రెండు గాజు గ్లాసులు పెట్టు. ఒకదానిలో మామూలు



మంచినీళ్ళు పొయ్యి. గ్లాసుడు నీళ్ళలో పిడికెడు ఉప్పువేసి, బాగా కరిగేదాకా ఉంచి, తుక్కూ దూగరా కలిపించకుండా వడపోసిన ఉప్పునీళ్ళను రెండవ గ్లాసులో పొయ్యి. చూచేవాళ్ళకి ఈ రెండుగ్లాసులలోనూ మామూలు మంచినీళ్ళే ఉన్నట్టు కనిపిస్తుంది.

మీ స్నేహితులను పిలిచి, వాళ్ళ చేతికి ఒక కోడిగుడ్డు ఇచ్చి, బాగా పరీక్షించుకోనిచ్చి, తిరిగి దానిని చేతిలోకి తీసుకో.

"ఈ కోడిగుడ్డును నీళ్ళలో వేస్తే మునుగుతుందా, తేలుతుందా?" అని అడుగు.

మీ స్నేహితులు ఏది చెప్పినా అది తప్పు అని నువ్వు బుజువు చెయ్యవచ్చు. మంచి నీళ్ళలో వేస్తే కోడిగుడ్డు మునుగుతుంది. ఉప్పునీళ్ళలో వేస్తే తేలుతుంది.

ఒకగ్లాసులో వేస్తే కోడిగుడ్డు మునగడమూ, అదేగుడ్డునుతీసి, మరోగ్లాసులో వేస్తే తేలడమూ చిత్రంగా ఉంటుంది. కాని కారణం తెలిసిన మనకి ఇందులో విచిత్రం ఏమీలేదు.

ఉప్పునీటి 'సాంద్రత' (చిక్కదనం) మామూలు నీటికన్న ఎక్కువ అవడమే ఇందుకు కారణం.

జోర్డానుకీ, ఇజ్రాయెలుకీ మధ్య 48 మైళ్ళ పొడవు, 3–11 మైళ్ళ వెడల్పు గల ఒక విచిత్రమైన చిన్న సముద్రం (లేదా పెద్ద సరస్సు) ఉంది. దీనిని గ్రీకులు "మృతసముద్రం" అన్నారు. యూదులు "ఉప్పుసముద్రం" అన్నారు. అరబ్బులు

సైన్సులో సరదాలు

సౌ॥ మహీధర్ నళినీమోహన్

"కంపు సముద్రం" అన్నారు. మామూలు సముద్రాలలో 4 – 6 శాతం మాత్రమే ఉప్పు ఉంటే, ఈ మృత సముద్రంలో 23 - 25 శాతం ఉప్పుఉంది. అందుచేత ఉప్పువల్ల చాలా చిక్కగా ఉండడం చేత ఈతరాని వాడుకూడా ఈ సముద్రంలో మునిగిపోడు! పైకి తేలుతూనే ఉంటాడు. మరి కోడి గుడ్డు అవాసిలో చిక్కుకున్న కాలుగానే ఇక్కడ కూడా వర్తిస్తుంది. దీనికి మృత సముద్రం అని పేరు పెట్టడానికి కారణం ఉంది. ఉప్పు అంతాధికంగా ఉండడంవల్ల ఈ సముద్రంలో ఏ జీవులూ బతకలేవు. జోర్డాన్ నదిలో ప్రవాహంతో పాటు కొట్టుకుని వచ్చిన చేపలు మృతసముద్రంలో పడగానే చచ్చిపోయి, పక్షులకి ఆహారం అవుతున్నాయి.

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika Press, MallikarjunaRao Street, Gandhinagar. Vijayawada-3- Editor: S. Radhakrishna.

పరిశోధనలు శుక్రగ్రహ రహస్యాలు


భూమికి అతి సమీపంలో వున్న గ్రహం శుక్రుడు. అది పరిమాణంలోనూ, పదార్థం మొత్తంలోనూ, సగటు సాంద్రతలోనూ భూమికి సమానంగా వుంది. శుక్రగ్రహాన్ని అనేక శతాబ్దాలుగా పరిశోధన చేస్తూ వచ్చారు. కాని రోదసీ శకానికి ముందు యీ గ్రహాన్ని గురించి తెలిసిన వివరాలు బహు స్వల్పం. ఎందుకంటే దాని చుట్టూ దట్టమైన మేఘాలున్నాయి. శుక్రగ్రహం మీద పరిస్థితులు భూమి మీద పరిస్థితులలాగానే ఉన్నాయని కొందరూ, అక్కడ నీరు వున్నదనీ, చమురు వున్నదనీ కొందరూ, అక్కడ నిరంతరం చీకటేననీ, పెద్ద తుఫానులు చెలరేగుతాయనీ కొందరూ వూహించారు.

పద్దెనిమిదేళ్ల క్రితం 1961 ఫిబ్రవరిలో సోవియట్ యూనియన్ వెనీరా—1 అనే మొట్టమొదటి శుక్రగ్రహ పరిశోధనాసాధనాన్ని పంపించింది. ఒకటిన్నర సంవత్సరాల తర్వాత అమెరికా మారినర్—2 అనే రోదసీ నౌకను శుక్రగ్రహానికి పంపించింది. కాని యీ రెండు సాధనాలు గ్రహోపరితలం మీద దిగడానికి ఉద్దేశించబడలేదు. అవి శుక్ర గ్రహం చుట్టూ తిరిగి యీ గ్రహానికి అయస్కాంత క్షేత్రం లేదనీ, భూమి మీద కంటే అక్కడి ఉష్ణోగ్రత, వాతావరణ ఒత్తిడి ఎక్కువనీ తెలియజేశాయి.

1966 ఫిబ్రవరిలో సోవియట్ యూనియన్ పంపిన వెనీరా—2 అనే సాధనం శుక్రగ్రహానికి 24,000 కిలో మీటర్ల దూరం వరకు వెళ్లింది. మూడవ వెనీరా సాధనం తొలిసారిగా గ్రహోపరితలం వరకూ వెళ్లింది. నాల్గవ వెనీరా సాధనం విజ్ఞాన శాస్త్ర చరిత్రలో తొలిసారిగా అక్కడి రసాయనిక సమ్మేళనాన్ని, ఉష్ణోగ్రతను, వాతావరణం ఒత్తిడినీ పరిశీలించి కొలతలు తీసుకున్నది. వెనీరా సాధనం దిగుతున్నప్పుడు ఉష్ణోగ్రత సున్నాకి పైన 25 నుండి 270 డిగ్రీల సెంటిగ్రేడు వరకూ వున్నదనీ, శుక్రగ్రహం చుట్టూ వున్న వాతావరణంలో పూర్తిగా బొగ్గుపులుసు వాయువే తప్ప మరేమీ లేదనీ, కొద్దిగా నీరు, ఆమ్లజని వున్నాయనీ తెలిసింది.

ఇది వెళ్లిన మూడవ నాడే అమెరికన్ సాధనం మేరినర్—5 గ్రహానికి సమీపంగా వెళ్లి శుక్రగ్రహ వాతావరణంలోనికి రేడియో సిగ్నల్ పంపించింది. ఈ రెంటింటి మూలంగా గ్రహం మీద ఉష్ణోగ్రత ఒత్తిడి ఎంత వున్నదో స్పష్టమైంది.

ఏడవ, ఎనిమిదవ వెనీరా సాధనాలు శుక్రగ్రహం మీద జీరోకు పైగా 470 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత 90 "ఎట్మాస్ఫియర్ల" ఒత్తిడి వున్నాయని నిర్ణయించాయి. ఎనిమిదవ వెనీరా తొలిసారిగా శుక్రగ్రహం మీద సూర్య కాంతి పడే భాగంలో దిగింది. 1975లో తొమ్మిదవ, పదవ వెనీరా సాధనాలు తొలిసారిగా గ్రహోపరితలం ఛాయా చిత్రాలు తీసి



పంపించాయి. అక్కడ గుట్టలు, రాళ్లు వున్నట్లు ఛాయా చిత్రాలవల్ల తెలిసింది.

1978 డిసెంబరు మొదట్లో పయొనీర్ వీనస్—1 పయొనీర్ వీనస్—2 అనే రెండు అమెరికన్ నౌకలు గ్రహ పరిశోధన ప్రారంభించాయి. గ్రహోపరితలం మీద గాలి వేగం ఎక్కువ కాదనీ, గ్రహం చుట్టూ సల్ఫ్యూరిక్ ఏసిడ్ మేఘాలున్నాయనీ వీటివల్ల తెలిసింది.

పన్నెండవ వెనీరా తన పరిశోధనా విభాగాన్ని 1978 డిసెంబరు 21న, పదకొండవ వెనీరా తన పరిశోధనా విభాగాన్ని 1978 డిసెంబరు 26వ తేదీన శుక్రగ్రహం మీద దించాయి.

అంటే రోదసీ పరిశోధనా చరిత్రలో తొలిసారిగా 1978 వ, ఆగస్టు, సెప్టెంబరు నెలలో శుక్రగ్రహానికి పంపబడిన రెండు సోవియట్ నౌకలు, రెండు అమెరికన్ నౌకలు యిప్పుడు పరిశోధనలు సాగిస్తున్నాయి. ఇవి శుక్రగ్రహానికి సంబంధించిన మరిన్ని రహస్యాలను విజ్ఞాన శాస్త్రానికి వెల్లడించగలవన్నది నిస్సందేహం.

[—సో. సా. సో. వా. సం.]

కథలు

19.1.79 "సంక్రాంతి శోభ" ముఖచిత్రంతో వెలువడిన వారపత్రిక అంతగా శోభించలేకపోయింది. శ్రీనివాస్‌గారి సినిమా కబుర్లు వ్రాసే పద్ధతి వెరైటీగా వ్రాస్తున్నారు. "మహా—అల్లుడు" కథ కమ్మతెమ్మెరంతో అదిరించింది.

ఆర్. త్రివేణి, [సికింద్రాబాద్]

* * *

19.1.79 నాటి ఆంధ్రపత్రికలో ఉన్న "సంక్రాంతి శోభ" చాల బాగుంది. ఈ వారం నాటి "మామా—అల్లుడు" కథ చాలా బాగుంది. ఓ ... రచయిత వద్దెనాన్నాటి లక్ష్మీప్రసన్న గారికి మా ధన్యవాదములు. సీరియల్ కథ "అక్క —

ఉత్తరాలు

(5వ పేజి తరువాయి)

వ్యాసం ఫాం" బాగానే ఉన్నది. మండపాక సీతారామాంజనేయులు గారి "బొమ్మల మహాభారతం" లోని సంధి సంయంతుల కథ చాలాబాగుంది. వ్యాసాలు ఓర్పికలు బ్రహ్మాండంగా ఉన్నవి.

పి. వి. శ్రీనివాసరావు, [చీరాల]

* * *

"వెలుగునీడ" కథ, రియల్లీ సూపర్బ ... లో సందేహం లేదు. 'సస్యశ్రీ' కవిత, 'సంక్రాంతి సాక్షాత్కారం' చాలాబాగుంది. 'మామా అల్లుడు' కథ ఆశ్చర్యాన్ని కలిగించింది! అం దుకని పైగా వర్మగారి "టిఫిన్‌లు" మెక్కేసి, బట్టగారిని "ఈ ప్లేట్లను ఎవరైనా చూస్తే బాగోదు! కొన్నింటిని మీవైపుకు లాక్కోండి!" అన్న జోక్ మమ్మల్ని గుర్తుకొచ్చినట్లుగా నవ్విస్తోంది.

(పెన్మెత్స సూరిబాబు, బాసు, కృష్ణ, శ్రీ ...)

[హైదరాబాద్]

* * *

19.1.79 సంక్రాంతివనిత ముఖచిత్రంతో వెలువడిన మీ పత్రిక చాలా మచ్చటగా ఉంది. పత్రికలోని "మామా— అల్లుడు" కథ పాఠకులందరి విస్మయం మాటా కాని నన్ను మాత్రం సస్పెన్సులో యుంచి చివరలో గమ్మత్తుగా ముగిసింది.

ఎ. వి. ప్రార్థసారధి, [ఆత్మకూరు]

హార్లిక్స్



ఆ రోజుకు ఆ రోజు రోగనివారణ శక్తిని పెంచి ఆరోగ్యాన్ని కాపాడే పౌష్టికాహారం.

హార్లిక్స్ నిత్యం సేవించినట్టయితే, మీ కుటుంబానికి రోగాలు రాకుండాతట్టుకునే శక్తి పెరుగుతుంది. వారికి సంపూర్ణ-మయిన ఆరోగ్యం చేకురుతుంది. ఆరోగ్యం మహాభాగ్యం.

హార్లిక్స్, ప్రపంచం అంతటా డాక్టర్‌లు సిఫార్సు చేసేది ఇది ఒక్కటే, మీకు అత్యధికంగా పుష్టి ఇచ్చేది ఇది ఒక్కటే ఎందుచేతనంటే ఇందులోను సంపన్నమయిన స్వచ్ఛమయిన పదార్థలు, అపూర్వమయిన హార్లిక్స్ పద్ధతి ప్రకారం సమ్మిళితమితాయి. దీనివల్ల వీటి సహజ సద్గుణాలు నష్టంకావు. అవి సులువుగా జీర్ణం అవుతాయి.

అందువల్లనే సుచిత్ర హార్లిక్స్‌ని తన కుటుంబ జీవితంలో భాగంగా చేసుకుంది

సుచిత్ర మోస్తరుగానే మీరుకూడా మీకుటుంబానికి ప్రతిరోజు హార్లిక్స్ ఇవ్వండి వారు ఆరోగ్యంగా, బలంగా పెరగడం మీకు కనబడుతుంది.

"హార్లిక్స్ ప్రధానమయిన పుష్టి సాధనం. మీకుటుంబంలోనివారికి వ్యాధులు రాకుండా తట్టుకునే శక్తి పెరిగేందుకూ వారు ఆరోజుకారోజు ఆరోగ్యంగా, చురుగ్గా ఉండేందుకూ నేను హార్లిక్స్‌ను సిఫారుస చేస్తున్నాను"



Hx4548.TAL-1

హార్లిక్స్ మంచి పుష్టికరమైనది

హార్లిక్స్ రిజిష్టర్డ్ ట్రేడ్ మార్క్.



కళ్ళకు కాటుక రేఖ, ముఖాన మెరిసే కుంకుమ బొట్టు,
సిగలో ముద్దబంతి పూలు, వళ్ళంతా వయ్యారి విమల్
పరికిణి, ఓణి.
విమల్ వారి ప్రత్యేక కానుక
పరికిణి
కో ఆర్డినేట్స్
ప్రతి పరికిణీ కో-ఆర్డినేట్
తోనూ పరికిణీ, జాకెట్, ఓణీ
ఈ మూడూ ఒకే పేకెట్‌లో లభిస్తాయి-
మీకు నచ్చే తీరులో. అవి 20
VIMAL®
పరికిణి
కో ఆర్డినేట్స్